శ్రీరస్తు

శ్రీమద్ధన్వంతరయే నమః

# రసేంద్రమంగళము

## ప్రథమాధికారము

మంగళాచరణము చేయుచున్నాడు

మూ. నత్వా సురేంద్రం శివసౌఖ్యదాయకం
అపార సంసార సముద్రతారకమ్
సర్వార్థసిద్ధి ప్రదముఖ్యమంగళం
గ్రంథం ప్రవక్ష్యామి రసేంద్రమంగళమ్.

టీకావతారిక:-

శ్లో॥ యత్పాద పంకజ ధ్యాన తృణీకృత మిదంజగత్ ।
తాం వందేమాతరం చంద్రమౌళి దేహార్థహారిణీమ్ ॥
రసేంద్ర మంగళ వ్యాఖ్యాం కుర్వేటీకాం శశిప్రభామ్ ।
వేంకటాచల పత్యాఖ్యో హారితో వైద్యవల్లభః ॥

టీ. శివసౌఖ్యమును అనగా త్రివర్గజమగు ప్రాపంచిక సౌఖ్యము నిచ్చునట్టిన్ని అంతియెకాక "జారణా ముక్తిలక్షణా" అనెడి వచనముచే సంసారసముద్రమునుండి జీవుని తరింపచేయునట్టి అనగా మోక్షపురుషార్థమును సమకూర్చునట్టిన్ని కనుక సర్వార్థసిద్ధులను అనగా చతుర్విధ పురుషార్థముల నిచ్చునట్టిన్ని కేవలమంగళ స్వ[illegible] పుడైనట్టి సురేంద్రుని అనగా "రసో వైసః" యను శ్రుతి ప్రమాణముచే శ[illegible] రూపుడగు శివుడను దేవునినమస్కరించి రసేంద్ర మంగళమను గ్రంథమును చెప్పుచున్నాను.

### గ్రంథఫలము

మూ. రసేంద్రమంగళం శ్రుత్వా యశ్చికిత్సేచ్చికిత్సకః ।
తస్యసిద్ధిర్న సందేహో స్వయం నాగార్జునోబ్రవీత్ ॥

టీ. రసేంద్రమంగళమును పఠించి యేవైద్యుడు చికిత్స చేయునో అట్టివాడు జయము నొందునని నాగార్జునుడు చెప్పుచున్నాడు.

గ్రంధ సంగ్రహాంశమును చెప్పుచున్నాడు.

౧. రసోప రసలోహానాం రసాదౌ సాధనంతతః।
వజ్రాది మారణం వక్ష్యేద్రావణం సర్వధాతుషు॥ 3

తృతీయే, రసబంధంచ చతుర్థే గుటికావిధిః।
వాతాది సర్వరోగేషు చికిత్సాపంచ మేమతా॥ 4

...త్రించగంధయుక్త్యాది అంజనంషష్ఠే స్మృతమ్।
...మేవిషతంత్రించ అష్టమే గణసంజ్ఞకమ్॥ 5

...త్యాయాశ్చ సంప్రోక్తాశ్శాస్త్రేస్మిన్ రసమంగళే।
...దామంగళం కృత్వా సుమంగళం మంగళాయుతే.॥ 6

...యందుగల ప్రథమాధ్యాయమునందు రసములు, ఉపరసములు ...మున్నూ, ద్వితీయాధ్యాయమునందు వజ్రమారణ సర్వధా...లున్నూ, తృతీయాధ్యాయమున రసబంధవిధానమున్నూ నాల్గవయ...న గుటికావిధానమున్నూ, పంచమాధ్యాయమున వాతాది సర్వరోగచికిత్స...షష్ఠాధ్యాయమున చిత్రమగు గంధకయుక్తి విధానమున్నూ, అంజన...ధానమున్నూ సప్తమాధ్యాయమున విషతంత్రమున్నూ, అష్టమాధ్యాయమున గణములనున్నూ, చెప్పుచున్నాడు. ఇట్టి రసమంగళము ఎనిమిది యధ్యాయములు గల తంత్రము. ఇందు ముందుగా మంగళాచరణము చేయుచో ఆమంగళముకూడ మంగళప్రదమగును (గాన మంగళాచరణము చేయుచున్నానని తాత్పర్యము.)

...సా. అణిమాది గుణైర్విభూషితో ఘనసంసార సముద్రపారదః
...అపహాయ రసేశ్వరంప్రతో... ...జరాపహః పరః 7

...గతింపరతే స్వబంధనాత్ హరతే వ్యాధిగణాన్ హిమూర్ఛితః
జరితస్స్వయమేవ ముక్తిదః క్రమశో రంజిత ఏవభుక్తిదః 8

యదిమృత్యుగళగ్రహే స్థితో అశితస్స్యాదమరత్వకారకః
జలుకాకృతి సాతురోక్త్యజోగ్రస్థితో మన్మథరూపదాయకః 9



భసితాకృతిగం గిరీశజం ...ం భూచరభూతిసిద్ధిదం
ప్రకృతేః పరపారదాద్రసాదపరఃకః కరుణాకర స్తతః 10

బ్రహ్మమూర్తిరబద్ధశ్చబద్ధశ్చాథ జనార్దనః
రంజితః క్రామితస్సూతో భవేత్సాక్షాన్మహేశ్వరః 11

తస్మాత్సేవస్వభూపాల రసరాజం మహీతలే
నీరుజత్వం మహాశత్వం యదీచ్ఛేత్సిద్ధిమాత్మనః 12

శతాశ్వమేధేనకృతేనపుణ్యం గోకోటిదానేన గజేంద్రకోటిభిః
సువర్ణభూదాన సమానధర్మం నృణాంభవేత్సూతకదర్శనేన 13

యత్సర్వతీర్థేషు కృతాభిషేకైః పుణ్యైరవాప్తిర్భవ శేంద్రనాథః
తదష్టనిఘ్నం లభతే మనుష్యస్సాక్షాద్రసస్పర్శన సేవనేన 14

కారుణ్యపుంజం హరినీరజాత సాక్షాద్రసేంద్రంప్రథితం పృథివ్యాం
యోనైవజానాతి రసేంద్ర కర్మాణ్యహోపృథివ్యాం సకథం హి వైద్యః 15

కింఖల్లపల్లైర్వరవైద్యరాజస్సరాజతే భూపతిసమ్ముఖస్థః
నవేత్తియోనైరసరాజ సేవాంసత్కీర్తిరాశింసకథంలభేత 16

సర్వౌషధీనాం కృతయోగపకస్సఖల్ల పల్లైర్వర యోగరత్నైః
నాయాతితౌల్యంనరనాథభూత లేరసేంద్రయోగేశతకోటిభాగతః

టీ. రసమనునది అణిమాద్యష్టైశ్వర్యములతో కూడినదిగాను, (ఈవిశేషణము) వలన సకలమగు ప్రాపంచిక సుఖము నిచ్చునదియని భావము సూచింపబడుచున్నది.) గంభీరమగు సంసార సముద్రమును దాటించునదిగాను, (ఈవిశేషణమువలన ముక్తి నిచ్చునదియని సూచించబడుచున్నది) యున్నది. అట్టిరసము వినాగా భూమియందు జరను అనగా ముదిమి తనమును బోగొట్టు యుత్కృష్ట పదార్థము వేరొకటెద్దికలదు? ఎద్దియూ లేదని భావము-ఇచ్చట జరాపదము మృత్యువునకు కూడ నుపలక్షకము. 7

ఈ రసము తాను బద్ధమై సాధకున కాకాశగమనము నిచ్చును. తానుమూర్ఛితమై రోగగణములను హరించును. తాను జారణ సంస్కారమునంది సాధకునకు ముక్తి నిచ్చును. క్రామణరంజన సంస్కారముల నంది భుక్తినిచ్చును.

తాను మృతినొంది సాధకుని మృత్యువు లేనివానిగాజేయును. తాను జలూకాకారము నొంది సాధకుని మన్మథతుల్యునిగా జేయును. అనగా రతికాలమునందు ప్రమదాప్రియునిగా చేయునని భావము.

భస్మముచేయబడిన పాదరసమును సేవించినచో భూచర సిద్ధినిచ్చును. వేయేల 9
సకలమగు ప్రకృతికి రెండవ పాదమగు నిష్కల బ్రహ్మతత్త్వమును బోధించునట్టి పాదరసముకంటె వేరొకకరుణామయమూర్తి యెద్దికలదు? ఎద్దియూ లేదని భావము. 10

అబద్ధ రసము బ్రహ్మయనియు బద్ధరసము జనార్దనుడు అనియు, రంజన క్రామణసంస్కార సంస్కృత రసము మహేశ్వరుడనియు వెలుంగును. 11

గనుక ఓరాజశేఖరుడా ఆరోగ్యమున్న, ప్రభుత్వమున్నా, సర్వసిద్ధులున్నా, నీకీ భూమియందు కావలయునన్నచో రసరాజును సేవించుము. 12

నూరశ్వమేధములు చేయుట చేతనున్నా, కోటిగోదానములచేతనున్నా, అనేకకోట్ల గజదానములచేతనున్నా వచ్చెడి పుణ్యమున్నా సువర్ణ భూదానమువల్ల కలిగెడు ధర్మమున్న, మనుజులకు రసదర్శనమువల్ల కల్గును. 13

ఇంద్రుడు పుణ్యతమ, ములగు సర్వతీర్థాభిషేకములచే నేపుణ్యము నొందెనో దానికెనిమిదిరెట్లు పుణ్యమును మనుజుడు రససేవవల్లనూ, రసస్పర్శనము చేతనున్నా [illegible]ందుచున్నాడు.

దయామూర్తి అయినట్టిన్నీ, సర్వపాపములను హరించునట్టిన్నీ, ఈశ్వరరూపమైనట్టిన్నీ, భూమియందు ప్రసిద్ధమైనట్టి పాదరసమునున్నా, దాని సంస్కారములమున్నా ప్రత్యక్షముగా నెవడెరుగడో అట్టివాడు వైద్యుడెట్లగును? అనగా వైద్యుడుకానేరడని భావము. 14

అల్లిబిల్లి యోగములచే వైద్యరాజనుకొనువాడు మహారాజులయెదుట ప్రకాశించునా? ప్రకాశింపడు. ఎవడు రససేవా విధానము నెరుంగడో వాడు సత్కీర్తినెట్లు బొందగలడు? బొందజాలడు. 15

ఓరాజా ! సర్వౌషధులయొక్క అల్లిబిల్లియోగములచేతగాని శ్రేష్ఠమైన యోగములచేతగానీ రాశిగా చేయబడిన యోగము అనగా వైద్యయోగము భూమియందలి పారదయోగమందు శతకోటి భాగమునకైనను సమత్వమునొందజాలదు. అనగా ఓషధివైద్యమంతయూ రసవైద్యముయొక్క కోట్యంశమునకైనను తులతూగదని భావము. 16

17

## రసదోషములు

మూ. మలంవిషం వహ్నిగురుత్వచాపలం నైసర్గికందోషముశం
తితద్జ్ఞాః
జౌపాధికౌద్వాత్రిపునాగసంభవౌ రసేంద్రరాజేకథయంతి వైద్యాః



మలేనమూర్ఛాంశిఖినాచదాహం విషేణమృత్యుంప్రవదంతిసంతః
గురుత్వదోషేణకరోతిశూలం సతిష్ఠతేతచ్చపలత్వదోషాత్ 19

ద్వానాగవంగౌప్రబలౌచదోషాస్యుస్తత్ప్రభావాత్ గలగండగుల్మాః
అబద్ధసూతం లిహతాం ప్రమాదాత్కరోతికుష్ఠం ప్రబలంరసేంద్రః

మలము, విషము, వహ్ని, గురుత్వము, చాపల్యము, అనునవి రసమునకైదు నైసర్గిక దోషములున్నా, నాగవంగ అనెడి ఔపాధిక దోషములు రెండున్నూకలవు. 18

రసము, మలదోషముచే మూర్ఛనున్నా, వహ్నిదోషముచే తాపమునున్నా, విషదోషముచే మృత్యువునున్నా, గురుత్వదోషముచే శూలమున్నా కలుగజేయును. చాపల్యదోషముచే అనవస్థితికలదిగా నుండును. 19

నాగవంగదోషములచే గలగండము, గండమాల, గుల్మరోగము వీటిని కలుగజేయును. ప్రమాదముచే బద్ధముకాని రసమును తినువారికి ప్రబలమగు కుష్ఠురోగము సంభవించును. 20

## రసమునకు అష్టాదశ సంస్కారములు

మూ. తదాదౌకథితాన్యష్టా దశకర్మాణి సిద్ధయే
పూర్వాచార్యైరసేంద్రస్య జ్ఞాతవ్యాని ప్రయత్నతః 21

సంస్వేదనం మర్దనమూర్ఛనంచ ఉత్థాపనం పాతనదీపనంచ
నియామనం రోధనచారణంచ [illegible]తీనాం ద్రవగర్భ
జారణం 22

గ్రాసప్రమాణంవిధిరంజనంచ సంసారణంక్రామణవేధయోగం
నవే త్రియ స్తేన తనౌ ప్రయుక్తో రసేంద్రరాజస్సరోగనాశం 23

తస్మాత్తూనత విదాసార్థం సహాయైర్నిపుణైర్యుతః
సర్వోపస్కరమాదాయ రసకర్మ సమారభేత 24

ద్వే సహస్రేపలానాంతు సహస్రంశతమేవవా
అష్టావింశత్పలాన్యేవ దశపంచైకమేవవా 25

పలార్ధేనన సంస్కారాః కర్తవ్యాస్సూతకస్యతు
సుదినే శుభనక్షత్రే రసకర్మ సమారభేత్. 26

టీ. అందుచే రససిద్ధికోరకు ముందుగా పూర్వాచార్యులచే అష్టాదశ సంస్కారములు చెప్పబడినవి. వాటిని యత్నపూర్వకముగా తెలిసికొనవలెను. 21

అవియెవ్వియనగ? స్వేదన-మర్దన-మూర్ఛన-ఉత్థాపన-పాతన-దీపన-నియామన-రోధన-చారణ-బాహ్యద్రుతి-గర్భద్రుతి-జారణ. 22

గగనగ్రాసప్రమాణ-రంజన-సారణ-క్రామణ-వేధ-యోగము అనగా భక్షణ అనెడి సంస్కారములు పదునెనిమిది - వీటినెరుగని వైద్యుడుపయోగించిన రసము శరీరమును పాడుచేయును. 23

కావున రసకర్మ నెరిగిన గురువుతోను, నేర్పరులగు సహాయులతోను, సమస్త ఉపకరణములతోను కూడినవాడు రసకర్మనారంభింపవలెను. 24.

2000 పలములు, లేక 1000 పలములు, లేక 100 పలములు, లేక 28 పలములు లేక 10 పలములు, లేక 5 పలములు, లేక 1 పలము ప్రమాణముగల రసమునకు సంస్కారములను చేయవలయునని అధ్యాహారము. 25

పలములో యర్ధముసగా భాగము. అనగా పలమునకు తక్కువభాగముతో అనగా పలముకంటె తక్కువ ప్రమాణముగల రసమునకు సంస్కారములను చేయకూడదు. మంచిదినమందు మంచి నక్షత్రమునందు రసశోధన కారంభింపదగును. 26.

మర్దనము

మూ. ఫలత్రయంచిత్రక రక్తసర్షపాన్ కుమారికన్యాంబృహతీకషాయైః
విమర్ద్యసూతంత్రిదినాని యావత్ విముచ్యతే పంచమలాదిదోషైః 27.

టీ. త్రిఫలములు. చిత్రమూలము-వెర్రావాలు-కలబంద-వీనికి 16 రెట్లు పాదరసము, వీటిని వాకుడు కషాయములో మూడుదినములు మర్దించిన మలాది పంచదోషములు హరించును. 27.

పాతనము

మూ. సప్తధోర్ధ్వపతనైశ్చసంస్క్రియాన్నేచ్ఛమిశ్రితరసేంద్రపిష్టికాం
ముంచతీ హాగతిభేదతోరసో నాగవంగగురుతాశ్చచాపలం. 28.

టీ. నాల్గవవంతు రాగితోకలిపి పిష్టిగా చేయబడిన రసమును 7 సార్లు ఊర్ధ్వపాతనమును గూడ చేయవలయును. ఇచట చకారమువలన తిర్యగధః పాతనములను కూడ ఏడేసిపర్యాయములు చేయవలెనని భావము. అట్లుచేసినచో నాగవంగ, గురుత్వ చాపల్యములనెడి దోషములను విడచును. 28



స్వేదనము

మూ. నాగబలాతి బలాఽజవిషాణీ వర్షభవాంఘ్రియుతం ఘననాదం।
ఏభిరిదం మథితం నవవారం స్వేదమిదంత్రిదినం రసరాజే 29
రసస్య షోడశాంశేన తూష్ణపణం పటురాజికాః।
ఉడు సంఖ్యాత్రయంచైవ ఆరనాళం సమానయేత్॥ 30॥
సర్వధాన్యామ్ల సంధానం తు షవర్గంతు కారయేత్।
తతస్తైస్త్రిన సంధానే నిక్షిపేదౌషధీరిమాః ॥31॥
గిరికర్ణీ చ మీనాక్షీ సహదేవీపునర్నవా।
ఉరగా త్రిఫలాక్రాంతా లఘు పర్ణీశతావరీ ॥32॥
తేనయుక్తం రసం స్విన్నం త్రిదినం మృదువహ్నినా।
డోలాయంత్రేణ తీవ్రేణ మర్దయిత్వాపునః పునః ॥33॥

టీ. జిబిలికబీర-పెద్దముత్తవపులగము-ఒక్కి-గలిజేరు-చిర్రి వీటితో సక్రింద చెప్పబోవు తూష్ణపణాదిద్రవ్యజాతమును 9 సార్లు మర్దించవలెను. అట్లు మర్దించిన కల్కములో రసమునుంచి 3 రోజులు స్వేదముచేయవలెను. 29

తూష్ణపణము-అనగా శొంఠి పిప్పిల మిరియములు, సైంధవ లవణము ఆవాలు ఇవి రసమునకు 16 వ వంతుండవలెను. రసమునకు ఆరనాళము ఎనిమిది రెట్లుండవలయును. 30

ఆరనాళము చేయు విధానమెట్లనగ? సమస్తధాన్యముల పులికడుగులను పోట్టు లేనట్లుగా వడబోసి పెద్దబానలో ఏకముచేసి బాగాపులియబెట్టి అందు ఈ క్రింది యౌషధులను నలియగొట్టి వేయవలెను. 31

అవి యెవ్వియనగ దింటెన గండదూర్వ సహదేవి, గలిజేరు నాగవల్లి త్రిఫలములు విష్ణుక్రాంతము లఘుపర్ణి పిల్లితేగలు. 32

ఇట్టి ఆరనాళముతో డోలాయంత్రమున తీవ్రమగు ఉష్ణతకల్గునట్లుగా అనగా అవిరి పైకిపోకుండా మూతమూసి మూడురోజులు మృదువహ్నితో స్వేదనము చేయవలెను. ఎప్పుడు స్వేదముచేసినను పలుమారు మర్దనచేయుచునే ఉండవలెను. 33

-: స్వేదాంగభూత మర్దనము :-

మూ. ఊర్ణాహరిద్రాపటు రిష్టికాష్ఠై ష్ణుభారనాళైర్గ్రహధూమమిశ్రైః।
సిద్ధార్ధరాజీత్రిదినానిఖల్వే మర్ద్యా ఇమే సూతముశంతిసన్తః।34

టీ. ఉన్ని ఘసుపు సైంధవలవణము ఇటుకపొడి కరిధూపము ఎర్రావాలు ఈ పదార్థములు రసమునుగూర్చి ఆమ్లములతోను పై చెప్పిన అరనాళముతోను 3 దినములు మర్దించదగినవని పెద్దలు చెప్పుచున్నారు. అనగా వీటితో రసము మర్దించదగినదని భావము.

## మూర్ఛనము

మూ. రాజికార్క- రసకాకమాచికా మేషశృంగిరస కృష్ణహేమజం।
ఆరనాళసహితం సుతాపితం సప్తధాతు రసరాజమూర్ఛనం 35
కంచుకీచగరుడీ వరాహికా నందినీశ్వరలతాచ శూలినీ।
సర్పవల్లిరితితైః విమర్దితం మూర్ఛతీశజ మియాచ్చపంచ
తామ్ ॥36॥

టీ. ఎర్రావాలు జిల్లేడుపాలు కాసరాకు ఒద్దిరసము నల్ల ఉమ్మెత్తవిత్తులు. వీటిని పాదరసముతో కలిపి తప్తఖల్వములో పైచెప్పిన అరనాళముతో 7 పార్లు భావన మర్దనలు చేసినచో రసము మూర్ఛను జెందును. 35

ప్రకారాంతరముగా మూర్ఛనమును చెప్పుచున్నాడు. కంచుకికందము పాతాళగరుడి నల్లనేలతాడిగడ్డ నంజిని తెల్లఈశ్వరి శూలిని నాగల్లి వీటిరసముతో పారదమును తప్తఖల్వములో 7 పార్లు భావనమర్దనలు చేసినచో పారదరసము మూర్ఛనమును పొందుటయేకాక పిదప మృతనిగూఢా జెందును. ఇది ఉత్తమప్రక్రియ.

## ఉత్థాపనము

మూ. అథోర్ధ్వపాతనాయంత్రే పాతయిత్వా నియోజయేత్ ॥36½॥

టీ. మూర్ఛనానంతరమున ఊర్ధ్వపాతనయంత్రములో రసమును పాతనముచేసినచో ఉత్థాపనమగును. 36 1/2

## రోధనము

మూ. క్షారామ్లలవణక్షార మారనాళేన సంయుతం। ॥37
స్థాపయేత్త్రీణివారాణి అహోరాత్రంతు సూతకం।
సృష్ట్యంబు జైర్యుతీరోధోహ్యగ్ని స్నాసూతకస్యచ ॥38॥

టీ. తేనె-అమ్లవర్గము-క్షారవర్గము-పాదరసము-వీనిని అరనాళముతో కలిపి 3 అహోరాత్రములు భూస్థాపితముచేసి అగ్నిని ప్రజ్వలింపజేయవలెను, ప్రకారాంతర రోధనము -సృష్టిత్రయమును అనగా స్త్రీ శుక్రశోణితములు పురుషశుక్రము సైంధవ లవణము. వీనితో సూతమును కలిపి భూస్థాపితముచేసి పైని అగ్నిని ప్రజ్వలింపచేయవలయును. 38



## నియమనము

మూ. కర్కోటీ కంచుకీ యోగో యోజయేత్తు నియామనే।
తేజస్వీ నిర్మల స్సూతో జాయతేనాత్రసంశయః॥ 39

టీ. గొడ్డు ఆకాకర - కంచుకి కందము - వీటితో రసమును కలిపినచో రసము నిర్మలముగను, తేజోవంతముగను అగును. 39

## దీపనము

మూ. కీరతుండి గరుడీబుషిచ్ఛదా కన్యకా చకులుధీచ వాయసీ।
ఆసురీచ విజయాతథా జయా వహ్ని దీపన కరాచసూతకే॥ 40
అపరాణి రస కర్మాణ్యగ్రే వక్ష్యామః

టీ. కీరతుండి - పాతాళగరుడి-సప్తపర్ణి -కలబంద-అడవి ఉలవ-కాకజంఘ-ఆవాలు - గంజాయి - నెల్లికూర - ఈ ద్రవ్యములు రసమునకు అగ్నిదీప్తిని కలుగజేయును. మిగిలిన రసకర్మలను ముందు చెప్పెదము.

మూ. అథాతో మహారసశుద్ధిం వ్యాఖ్యాస్యామః అథ రాజావర్తశుద్ధిః

మూ. కిమత్రచిత్రం యదిరాజవర్తకం శిరీషపుష్పార్ద్రరసేనభావితం।
ఆరణ్యకై రుత్పలకై ర్వ్యపాచితం కరోతితారం త్రిపుటేన
కాంచనం ॥ 41

టీ. మహారసశుద్ధులను చెప్పబూని యందు రాజావర్తశుద్ధిని చెప్పుచున్నాడు. దిరిసెన పుష్పస్వరసముతో రాజావర్తమును మర్థించి 7 భావనలు చేసి అడవి పిడకలతో పుటంబిడి ఆభస్మముతో వెండిని మూడుపుటములు పెట్టిన కాంచనమగును. ఇచట ఆశ్చర్యమేమున్నది? 41

## రసకశుద్ధి

మూ. కిమత్ర చిత్రం రసకంరసేనచ రజస్వలాయాః కుసుమేనభావితం
క్రమేణకృత్వాఉరగేణ రంజితం కరోతి శుల్బం త్రిపుటేన
కాంచనం॥ 42

టీ. రసకమును పారదముతో కలిపి రజస్వలా కుసుమముతో క్రమభావనలను చేసి నాగముతో రంజన చేసినచో రాగిని 3 పుటములలో కాంచనముగా జేయును. ఇచట ఎంతమాత్రమాశ్చర్యములేదు. (ఈ యోగమును సంబంధించియే చింతామణిలో నాగ సిందూరము చెప్పబడినది). 42

## దరదశుద్ధి

మూ. కిమత్రిచిత్రం దరదం సుభావితం జలేన మేషాబహుశోమ్ల
వర్గకైః।

సితంసువర్ణం బహు ఘర్మతాపితం కరోతి సాతాద్వర
కుంకుమప్రిభం॥ 43

టీ. ఇంగిలీకమును మేషీస్వరసముచేతను-ఆమ్లవర్గముతోను-లెస్సగా భావన చేసి ఆ యింగిలీకముతో వన్నె తక్కువ బంగారు రేకులకు లేపనముచేసి యెండించి పుట మిడిన బంగారము కుంకుమ ఛాయ కలదగును. 43

## మాక్షికశుద్ధి

మూ. కుళుత్థ కోద్రవకాథైర్నర మూత్రేణ పాచయేత్।
వేత సామ్లామ్ల వర్గేణ దత్వాక్షారం పటుత్రయం॥ 44

కిమత్రిచిత్రం కదళీరసేన సుపాచితం సూరణకందసంస్థం।
వాతారి తైలేనఘృతేన తాప్యం పుటేన దగ్ధంవరశుద్ధిమేతి॥ 45

టీ. యవక్షారము - సైంధవ - సౌవర్చల - బిడలవణములు - వీటితోకూడిన మాక్షికమును ఉలవలు - అరికెలు - వీటి కషాయముతోను, నరమూత్రముతోను, వేతసామ్లముతోను, ఆమ్లవర్గముతోను, అరటిదుంపరసముతోను, లెస్సగా పచనముచేసి ఆ ముద్దను కందగడ్డను దొలచి అందుంచిదానిని ఆముదము - నెయ్యి - వీటితో పాకముచేసి పుటంబిడిన అత్యుత్తమ శుద్ధినొందును. 45

## మనశ్శిలాతాళకశుద్ధి

మూ. మునికుసుమ రస సుభావిత మనశ్శిలా సప్తవారతశ్శుద్ధ్యేత్।
కూష్మాండ రసైస్విన్నం తాలంశుద్ధ్యేద్దినైకేన॥ 46

టీ.అవిసిపూల రసముతో 7 సార్లు భావన చేసినచో మణిశిల శుద్ధియగును. బూడిదగుమ్మడికాయల రసముతో డోలాయంత్రమున 1 రోజు వండిన తాళకము శుద్ధి యగును. 46

## రసోపరసధాతుశుద్ధి

మూ. క్షారైస్స్నేహైరాదౌ పశ్చాదమ్లేనభావితా బహుశః।
శుద్ధ్యంతి రసోపరసా అపరేఽప్యుపధాతవస్సర్వే॥ 47
ద్వివిధా విమలాపాచ్యా రంభా తోయేన భావితాబహుశః 47½



టీ. రసములు-ఉపరసములు-ఉపధాతువులు-వీటిని క్షారములతోను, స్నేహములతోను ప్రథమమున భావనచేసి పిదప అమ్లముతో బహు పర్యాయములు భావన చేసినచో శుద్ధియగును. 47

కాంస్య విమలము తార విమలము అను రెండున్నూ అరటిగడ్డ రసముతో అనేకసార్లు భావనచేయబడినచో శుద్ధినొందునని పూర్వ శ్లోకముతో అన్వయము. 47½

## అభ్రకశుద్ధి

మూ. కండూలికాఘనరవః కరవీరకీర జంబీరనీర కపివేతసమారనాళైః॥
రక్తోత్పలైశ్శశవసాశశిశార్ఙ్గతైలైః సంపాచితంహి గగనం
రససన్నిభంస్యాత్॥ 48½

శ్యామాశమీమదనకోద్రవమాషపర్ణీ శృంగీఘటోద్భవ
ఘనధ్వని వేతసైశ్చ।
జంబీరసూరణ ఘనీరకుళుత్థనీరైస్సంపాచితం త్రిదినతో
గగనంశుచిస్యాత్॥

టీ. అభ్రకమునకు దురదగొండి- చిర్రి - గన్నేరు - కీర - నిమ్మకాయలరసం- కపి వేతసము అను వాటిని కలిపి ఎర్ర కలవలతోను, చెవులపిల్లి క్రొవ్వుతోను, శశి-భరతపక్షి-వీటి తైలములతోను - ఆరనాళముతోను మూడురోజులుపాచనముచేసిన అభ్రకము రసమువలె ద్రవించును. 48

నల్ల తెగడ - జమ్మి - మంగకాయ - అరికెలు - కారు మినుములు - ఒడ్డి - అవిశి - చిర్రి - వేతసము - నిమ్మకాయలరసము - కందగడ్డ - గలిజేరు వీటితో అభ్రకమును కలిపి ఉలవ కషాయముతో మూడు రోజులు పాచనము చేసిన శుద్ధియగును. 49½

## వైక్రాంతశుద్ధి

మూ. వైక్రాన్తకాస్తు పరిపాచన తోమ్ల మూత్రైః క్షారైస్తథా
పటువసావృష మేఘమిశ్రైః॥

క్వాథేనకోద్రవ కుళుత్థ సముద్భవేన సంస్వేదితా స్త్రిదినమాశు
భవంతిశుద్ధాః॥ 50½

టీ. సప్తవిధ వైక్రాంతములున్నూ అమ్లములు - మూత్రములు - క్షారములు ఉప్పులు - క్రొవ్వులు - అడ్డసరము - తుంగగడ్డలు - వీటినికలిపి అరిక కషాయము తోను ఉలవకషాయముతోను 3 రోజులు స్వేదనముచేసిన శుద్ధి నొందును. 50½

## తామ్రశుద్ధి

మూ. లవణైర్వజ్రి దుగ్ధేన తామ్రపత్రాణి లేపయేత్
అగ్నౌసంతాప్య నిర్గుండీరసే సిక్తంచ సప్తధా॥ 51½
మేషికాస్వరసేనైవ శుల్బశుద్ధిర్భవిష్యతి।
అమ్లవేత సధాన్యాంబు మేషీతోయేన శుధ్యతి॥ 52½

టీ. జెముడు పాలలో లవణత్రయమును కలిపి రాగిరేకులకు పట్టించి. నిప్పులలో కాల్చి వావిలాకు రసమునముంచవలెను. ఇట్లు ఎడుసార్లుచేసిన శుద్ధియగును. 51½

కేవల మేషికా స్వరసముతోనే రాగి శుద్ధినొందును. అమ్లవేతసము ఆరనాళము - మేషీస్వరసము - వీటితో రాగి శుద్ధినొందును. 52½

## చపలాది సర్వధాతుశుద్ధి

మూ. ధాతవశ్చ పలాద్యాస్తు జంబీరరసభావితాః।
కర్కోటీ శృంగికాతోయైః శుద్ధిమాయాంత్య సంశయం॥ 53½

టీ. చపలాది సర్వధాతువులనున్నూ నిమ్మరసములో భావనచేసి గొడ్డు ఆగాకర - శృంగికా- వీటి కషాయముతో స్వేదనము చేసిన శుద్ధినొందును. 53½

## సువర్ణశుద్ధి

మూ. బీజపూరక ఫలామ్ల భావితా శ్శోషితాస్సపది పంచమృత్తికాః।
భూతభస్మలవణేన సంయుతాఃశోధయంతిపుటపాకకాంచనం॥54½

టీ. మాదీఫల రసముతో పంచమృత్తికలను ఏకముగా భావనచేసి ఎండబెట్టి దానిలో పొయి బూడిదె ఉప్పు - వీటిని కలిపి బంగారు రేకులకు పట్టించి పుటం బిడిన శుద్ధియగును. 54½

## తారశుద్ధి

మూ. నాగేనక్షారరాజేన ద్రావితం శుద్ధి మృచ్ఛతి।
తారంత్రివారనిక్షిప్తం పిశాచీ తైల మధ్యతః॥ 55½

టీ. వెండియందలి దోషానుసారముగా వెండికి పాదాంశముగాగాని అర్ధాంశముగాగాని సీసమునుకలిపి క్షారరాజము అనగా సున్నముతోకరిగి అనగా సున్నము-పేడ-వీటితో చేయబడిన మూసయందు కరిగి బాగుగాఅనగా నిస్తరంగముగాఊదినచో శుద్ధియగును. ఇట్లు శుద్ధమైన వెండిని మూడుసార్లు కరిగి ఆవనూనెలో పోయవలెను. శుద్ధియగును. 55½



## తామ్రశుద్ధి (కాళికానాశన ప్రక్రియ)

మూ. అహోనచిత్రం పృథివీభవేన క్షారేణ మేషీ పయసాఘృతేన।
తాలేనవిద్ధందుతషోడశాంశంభవేచ్ఛశుల్బంశశిశంఖతుల్యం॥
అథ కాంస్యోద్ధృతం శుల్బమారోటమథవాబుధః।
షడ్గుణేనచనాగేన శోధయిత్వాతతో బుధః॥ 57½
శతార్ధధా సింధువార రసమధ్యేతు ఢాలయేత్।
కూష్మాండ కరసే పశ్చాన్నిషేకాన్ సప్తదా పయేత్॥ 58½
తతస్తక్రేని శాయుక్తే పునస్సప్తైవదాపయేత్।
శుల్బస్యకాళికాహ్యేవం ప్రణశ్యతి నశంసయః॥ 59½
పాలాశశుకతుండాభం ఛేదే రక్తంత ధామృదు।
స్నిగ్ధంతాపేనభవతి కాళికారహితంచతత్॥ 60½

టీ. చవిటిఉప్పు - మేషీరసము - నెయ్యి - వీటి నేకముచేసి దానియందు కాల్చిన రాగిరేకులను అనేకపర్యాయములు ముంచి పిదప ఆరేకులను కరిగించి 16 వ వంతు తాళకముతో వేధచేసినయెడల రాగి - చంద్రుడు - శంఖము- వీటితో తుల్యమగు కాంతి కలదగును. ఇచట తాళకమనగా బద్ధతాళక సత్త్వమును గ్రహించవలెను. కంచునుండి తీసిన రాగినిగాని ఆరోట శుల్బమునుగాని 6 రెట్లు సీసముకలిపి వెండికి వలెనే శుద్ధిచేసి. 57½

50 సార్లు కరిగించి వావిలి రసములో పోయవలెను. పిదప బూడిదగుమ్మడికాయరసములో ఏడుసార్లున్నూ. 58½

పిమ్మట పసుపుచూర్ణముతో గూడిన మజ్జిగలో 7 సార్లున్నూ పోయవలెను ఇట్లు చేసినచో రాగియందలి కాళిక నశించును. 59½

అట్టి రాగిని తెగగొట్టినయెడల మోదుగు పువ్వు - చిలుకముక్కు - వీటితో సమానమగు యెరుపువర్ణము కలిగి అతిమృదుత్వము కలదై కరుగుటలో స్నిగ్ధత్వము (డెన్సిటీని)ను కలిగి కాళిక లేనిదిగా నుండును. కాళికయనగా కాల్చి గాలిలో నుంచిన నల్లబడుట. 60½

## ఇత్తడిశుద్ధి

మూ. క్షారంగుడం హంసపదంచలాక్షారసేనఘృష్ట్వాఽఽరదళాని పశ్చాత్।
సంలెప్యకం కుష్ఠనిశాన్వితాని ధ్మాతాని శుద్ధ్యంతిచ సప్తవారాత్॥ 61½

టీ. యవక్షారము - బెల్లము - హంసపాది - లత్తుక - వీటిని నూరి ఇత్తడి రేకులకు పట్టించి వాటిపైని కంకుష్ఠము - పసుపు - వీటి చూర్ణమును జల్లి అగ్ని తప్తము చేయవలెను. ఇట్లు యేడుసార్లు చేసిన శుద్ధియగును. 61½

## కంచుశుద్ధి

మూ. క్షారంచటంకణయుతం లవణాని పంచ జంబీర నీర
పరిభావితమద్రివారం।
కల్కేన తేన పరిలిప్యపుటేన దగ్ధంతారారశుల్బ ఘనఘోష
ముపైతిశుద్ధిం॥ 62

టీ. యవక్షారము - వెలిగారము - పంచ లవణములు - వీటిని నిమ్మరసంతో 7 భావనలు జేసి ఆకల్కముతో లేపముచేసి పుటంబిడినచో వెండి - ఇత్తడి - రాగి - కంచు ఇవి శుద్ధిని బొందును. 62

## తీక్ష్ణశుద్ధి

మూ. హంసాహ్వావల్ల్యామృత రత్నమాలికా ఫలత్రియం
తుంబురులోహనిఘ్నకః।
గోపాలికా గోరసనాగుడూచికాహరంతి సర్వేగిరి దోష
మాయసం॥ 63

టీ. హంసపాది - ఉశిరిగ - రత్నపురుష-త్రిఫలములు-తుంబుర్లు- లోహఘ్ని అనగా శాలింజ శాకము - సుగంధిపాల - యెద్దునాలుకచెట్టు - తిప్పతీగె- ఇయ్యవి అయస్సంబంధమగు గిరిదోషమును హరించును. అనగా వీటి స్వరసములలోను కషాయములలోను అయః పత్రములను కాల్చి ముంచినచో ఇనుము - తీక్ష్ణము మొదలగు అయోధాతువు శుద్ధియగునని భావము. 63

## నాగశుద్ధి

మూ. గౌరీ ఫలాని రజనీక్షురకః కుబేర బీజానితుంబురుయుతానిచ
మల్లికాయాః।
క్షారాణిమోక్ష కపలాశమయూ రజాని సంభావితాని పయ
సాకులిశద్రుమస్య॥ 64
వారాణి సప్తపరితాపిత నాగరాజం కల్కేన తేనఖలుశుద్ధిము
పైతి సద్యః।
యుక్త్యాక్రమేణయది శక్రజతైన ఢుల్లీస్తంభంకరోతి కుటి
లస్య వదంతి సంతః॥ 65



టీ. క్షీరింఖణ ఫలములు- పసుపు-గొబ్బివిత్తులు-గచ్చకాయలు-తుంబుర్లు-మల్లి వేరు - మొక్కపు క్షారము - మోదుగక్షారము - ఉత్తరేణిక్షారము - వీటినన్నిటిని జెముడు పాలతో. 64

యేడుసార్లుభావనజేసి ఆకల్కమును కరిగించినసీసమందు వాపనచేసినచో సీసము శుద్ధియగును. అట్టి నాగము దేవదారురసముతో క్రమయోగమును బొందుటచే వంగము యొక్క ఢుల్లిని అనగా అగ్నియందుత్వరగాకరిగెడిగతి విశేషమును స్తంభనముచేయును. అనగా వంగమందలి నీరును హరించి వంగమును కట్టును. అనగా వంగమును వెండిగా జేయునని భావము. 65

## వంగశుద్ధి

మూ. అర్కోన్మత్తస్నుహిచ హాలినీకంగుణీరక్తమాలా గుంజా
వహ్నిః సురపతి సురాచేంగుదీచాశ్వగంధా।
తక్రేక్షిప్తం మలహరమిదం సర్వమేత త్ప్రసిద్ధం వంగస్తంభం
క్షణపరిచయాత్ జ్యోతిషోనామయోగః॥ 66½

ఇతిశ్రీ నాగార్జున విరచితే రసేంద్రమంగళే రసోపరసలోహ
శోధనాధికారోనామ ప్రథమోధ్యాయః

టీ. జిల్లేడు - ఉమ్మెత్త - జెముడు - పొత్తిగడ్డ - మాలకంగిణి - రత్నపురుష - గురివెంద - చిత్రమూలము - దేవదారు - పెద్దవెక్కుడు - గారపండు - పెన్నేరు గడ్డ - వీటిని మజ్జిగతో నూరినచో ఆ ముద్ద వంగమందలి మలమును హరించుటయే గాక వంగస్తంభన గూడ జేయును. ఈ యోగమునకు జ్యోతిషమని పేరు.

ఇట్లు "వైద్యవల్లభ"
రాణీ (రాజ్ఞీ) వెంకటాచలపతి ప్రసాద
మహాశ్రీ విద్యజ్ఞకృతమగు "శశిప్రభ" యనెడి రసేంద్ర మంగళాంధ్రటీక
యందు ప్రథమాధ్యాయము ముగిసెను.

## అథాతో వజ్రాది లోహమారణ ద్రావణాధి కారో నావః

# ద్వితీయోఽధ్యాయః॥

వజ్రవైక్రాంతములకు ద్రావణ - మారణములు.

మూ. మేషశృంగం భుజంగాస్థి కూర్మపృష్ఠం శిలాజతు।
సున్హితాల రజ స్తన్యం కాంత పాషాణభస్మచ॥ 1

వజ్రకంవాపివై క్రాంతం తన్మధ్యే ప్రక్షి పేద్బుధః।
తీవ్రానలైః పుటందత్వా పుటాంతం యావదాగతం॥ 2

కుళుత్థకోద్రవాణాంతు హయమూత్రేణ పేషితైః।
తప్తాని షేచయేత్క లైకః యావత్తౌ భస్మతాంగతౌ॥ 3

ఏషకా పాలికో యోగోవజ్రద్రావణ మారణే।
తాప్యతామ్రమహి స్తీక్ష్ణం క్రాంతాశ్మ ద్రావణే పరం॥ 4

వజ్రార్క క్షీర సౌభాగ్యం మర్దయేచ్చపునః పునః।
తన్మధ్యేనిక్షిపే ద్వజ్రంధ్మాపయేత్ఖాది రాగ్నినా॥ 5

శతవారం తతోధ్మాతం వజ్రమారణ రంజనం॥ 5½

టీ. గోరోచనము - పాముయెముకలు - తాబేటి వీపుచిప్ప - శిలాజతు - జెముడుపాలు - తాళకము - స్త్రీరజస్సు - స్త్రీస్తన్యము - ద్రావకకాంతభస్మ. 1

వీటిని ముద్దగాజేసి దాని మధ్యను వజ్ర[illegible]గాని వైక్రాంతమును గాని యుంచి గాఢముగపుటమునువేసి బాగుగా పక్వ[illegible]ప అగ్నిచల్లారకమునుపే 2

అశ్వమూత్రముతో నూరిన ఉలవలు-ఆరి[illegible] ముద్దతో ఆ కాలిన వజ్[illegible] మును గాని వైక్రాంతమునుగాని భస్మమగువరకు [illegible]రలెను. 3

ఇయ్యది కాపాలిక మతస్థులచే వజ్రద్రావణ [illegible]రణల విషయమై చేయబడు చుండెడి యోగము వైక్రాంత ద్రావణవిషయములో మాక్షికము - తామ్రము - నాగము తీక్ష్ణము - ఈ ద్రవ్యములు ముఖ్యముగా జేర్చతగినవి. 4

ప్రకారాంతరముగ వజ్రమారణ జెప్పుచున్నాడు:-జెముడుపాలు-జిల్లేడుపాలు వెలిగారము-వీటిని బహుపర్యాయములు మర్ధించి ఆ ముద్దలో వజ్రమునునిచి చండ్ర నిప్పులలో బెట్టి బాగుగా యూదవలెను. 5



ఇట్లు 100 సార్లు చేసినచో వజ్రము భస్మమగుటయేగాక సిందూర దశనుగూడ నొందును. 5½

రెండవ ప్రకారముగా వజ్రవైక్రాంతద్రావణ మారణములు.

మూ. పీతమహోదధి కుసుమా ప్లావిత బాలా విశృంగని ర్యాసం।
గోరసనాకృత గుటికా వజ్రం పుటపాకతో హంతి॥ 6½

కాంతాశ్మ మేషశృంగంచ గంధకంచ శిలాజతు।
క్షారత్రయం హరీతాలం స్నుహ్యార్క క్షీర మర్దితం॥ 7½

వజ్రకం వాపి వైక్రాంతం తత్కల్కే ప్రక్షిపేద్బుధః।
తీవ్రానలైః పుటం దత్వా పుటాంతం యావదాగతమ్॥ 8½

కుళుత్థ కోద్రవణాంతు హయ మూత్రేణపేషితైః।
తప్తాని షేచ యేత్కలైకః యావత్తౌ భస్మతాంగతౌ॥ 9½

యోగోయం వజ్రకోనామ వజ్రద్రావణమారణే। 10

వారుణీ మేషశృంగీచ వజ్రవల్లీమహోదధిః।
పారావతపురీషంచ మల మాక్షోస్సమన్వితం॥ 11

క్షారత్రయ సమాయుక్త ముపక్షారైశ్చ పంచభిః।
వజ్రార్క క్షీర సంమిశ్రం కల్కం సంపేషయేద్బుధః॥ 12

తీవ్రానలైః పుటం దత్వా పుటాంతం యావదాగతం।
కుళుత్థకో ద్రవాణాంతు హయమూత్రేణపేషితైః। 13

తప్తాని షేచయేత్కలైకః యావత్తౌ భస్మతాంగతౌ।
వారుణ్యాది రసాయోగో వజ్రద్రావణ ఉత్తమః। 14

టీ. అవిశ పూలరసముతో యరుగదీసిన లేత గోరోచనము గంధమునున్న [illegible] చెట్టుపట్టనున్న నూరి గుటికలుచేసి వాటి మధ్యను వజ్రమునుంచి పుటంబులిడిన భస్మమగును. 6½

కాంతపురాయి - గోరోచనము - గంధకము - శిలాజతు - యవక్షారము [illegible]కారము - సర్జక్షారము - తాళకము - వీటిని జెముడుపాలు - జిల్లేడుపాలు - [illegible]తో మర్దించి॥ 7½

ఆముద్దలో వజ్రమునుగాని వైక్రాంతమునుగాని యుంచి గాఢముగా పుటం [illegible] అగ్నియుండగనే॥ 8½

గుర్రపు మూత్రముతో నూరిన ఉలవలు - ఆరికెలు - వీటికల్కములచే ఆవజ్ర వైక్రాంతములను భస్మమగువరకు తడుపవలెను॥ 9½

వజ్రకమనే పేరుగల యీ యోగము వజ్రద్రావణమందును వజ్రమారణమందును శ్రేష్ఠమైనది॥ 10

పెద్దదంతి - ఒద్ది - నల్లేరు - మహాోదధి (నల్లవావిలి) - పావురాయిరెట్ట - యెలుకగొద్దెలు - క్షారత్రయము - పంచోపక్షారములు - వీటిని జెముడుపాలు - జిల్లేడుపాలు వీనితో మర్దించి ముద్దజేసి దానియందు వజ్రమునుగాని వైక్రాంతమునుగాని బెట్టి గాఢముగా పుటంబిడి పుటము సమాప్తియగుతరిని అగ్నియుండగనే గుర్రపు మూత్రముతో నూరిన యులవలు - ఆరికెలు - వీటి పలుచని కల్కములతో ఆవజ్ర-వైక్రాంతములను భస్మమగువరకు తడుపవలెను. ఇది వారుణ్యాదియోగమనబడును. ఇది వజ్రద్రావణమందు శ్రేష్ఠమైనది. అనగా ఇట్లు చేయబడిన వజ్రభస్మము ద్రావణమందు ఉత్తమముగా ఉపయోగించునని భావము॥ 14

* మూడవ ప్రకారముగా వజ్రవైక్రాంత ద్రావణ మారణములు.

మూ. కీలాలపా ఖువిడ్గంధా మేషశృంగీ ఘటోద్భవః ।
కుళుత్థకోద్రవాణాంచ హయమూత్రైః పేషితైః॥ 15
(కల్కైరిత్యధ్యాహారః)వజ్రకంవాపి వైక్రాంతం పుటపాకేన
మారయేత్ । యోగరాజమిదం ప్రోక్తం మారణం
వజ్రకస్యచ ॥ 16

ద్రావణం సర్వధాతూనాం గగనస్యాపి మారణం ।
అస్థిశృంఖలమధ్యస్థం కృత్వా వజ్రం నిరుంధితం॥ 17
జలభాండేచ తత్స్విన్నం సప్తాహో ద్రవతాం వ్రజేత్ ॥

టీ. నల్లులు - ఎలుక గొద్దెలు - గంధకము - ఒద్ది - అవిశ (వీటి కల్కమందు వజ్రమునుగాని వైక్రాంతమునుగాని ఉంచి అనెడి వచనము పూర్వశ్లోకమునుండి అధ్యాహారము చేయవలెను) తీవ్రమగు పుటంబిడి గుర్రపుమూత్రముతో నూరిన ఉలవలు - ఆరికెలు వీటి కల్కముతో వజ్రమునుగాని వైక్రాంతమునుగాని పూర్వము వలెనే భస్మము చేయవలెను. ఇయ్యది వజ్రమారణ కొరకు చెప్పబడిన యోగరాజము॥ 15 - 16

సర్వధాతువులను ద్రవింపజేయును. అభ్రకమునకుగూడ మారకమైనది. యెముకల సంపుటములో అనగా మనుజ కపాల మధ్యను పైరీతిని జేయబడిన వజ్రభస్మమునించి సంధిరోధము జేసి॥ 17

జలభాండమందు రోజులు స్వేదముచేసిన నో ఆభస్మము ద్రవించును.



అభ్రకసత్వ విధానము.

మూ. చూర్ణీకృతం గగనపత్ర మథారనాళేధృత్వా దినైకమవ
శోష్యచ సూరణస్థం । భావ్యం రసైః కదళి శృంగి కరీర
కీర జంబీర నీరపటుభిః శఫరైస్సమేతం॥ 18
పిండీ కృతంతు బహుశో మహిషీమలేన సంశోష్య కోష్ఠగత
మాశుధమేద్దృఢాగ్నౌ । సత్వంపతేచ్ఛ గగనస్య చతుర్విధస్య
తాపిరుహస్య బహుశోఽశ్మజ ధాతుతశ్చ॥ 19

టీ॥ అభ్రకపు రేకులను చూర్ణించి కందగడ్డలో బెట్టి 1 రోజు ఆరనాళమం గుంచి పిదప యెండించి లవణత్రయము - రెయ్యలు అనెడి క్షుద్రమత్స్యములు అనువానితో గలిపి; ఆరటిదుంప - ఒద్ది - వెణుతురు - జీలుగచెట్టు (దీనినుండి కల్లు దీయుదురు)- నిమ్మపండ్లు - వీని రసములతో అనేక భావనలనుజేసి॥ 18

పిదప గేదపేడనుగలిపి ఉండలుగాజేసి యెండించి కోష్ఠీయంత్రమున గాఢతరాగ్నియందు బాగుగానూదినచో సత్వము దిగును. ఇట్లు నాలుగుజాతుల అభ్రకముల నుండి సత్వమును దీయవచ్చును. ఇట్లే మాక్షికముననుండియు ఇనుముగల ఇతర పదార్థములనుండియు సత్వము వచ్చును ॥ 19

అభ్రకాది సర్వధాతువులకు సత్వపాతన విధానము.

మూ. రాజన్ వరావహ్నిబలా బలాభిధా భూవల్లిగోపేంద్రక మాతృ
వాహకః । షడ్బిందుకం మండలికారజార్హకం కోషాశ్వగంధా
ద్విముఖీ పునర్నవా॥ 20

దీనావికా సూరణ కంచుకీచ కీటారిణీ గోక్షురకశ్చ పాఠా ।
ఉన్మత్త కోలాంగలికాచ వీరా క్షారత్రయం స్యాల్లవణాని
పంచ ॥ 21

ఏతైః కషాయైస్సకులుత్థ వేతసా సౌవీరకస్విన్న సమస్త
ధాతవః। గంధాశ్మ సౌభాగ్య నిబద్ధ పిండికా ముంచంతి సత్వం
ఖరవహ్ని సంగమాత్ ॥ 22

టీ॥ ఓరాజా! త్రిఫలములు - చిత్రమూలము - జిబిలికబీర - ముత్తవపులగము నాగపాములు - ఇంద్రగోప పురుగులు - బంగాళీభాషలో పెదోపాకా అనెడి కీటములు (కుమ్మరిపురుగులు) - షడ్బిందు కీటములు (వీపున ఆరేసి చుక్కలుగల పురుగులు) మండలి సర్పము (పొడపాము) అగరు - చేదుబీర - పెన్నేరు - రెండు తలలపాము - గలిజేరు॥ 20

దీనారమనగా అగ్ని జ్వాల (అనగా నీటిపిప్పలి)-కందగడ్డ-కంచుకికందము - గాడిదగడపర - పల్లేరు - విషబొద్ది-ఉమ్మెత్త - పొత్తిదుంప - కూతురుబుడమ - క్షారత్రియము - పంచలవణములు॥ 21

ఉలవలు - వేతసము (సేముపండ్లు) వీటిని; కాంజికముతో స్వేదము చేయ బడిన అనగా ఉడికించబడిన సర్వధాతువులకు కలిపి, గంధకమును వెలియారమును గూడజేర్చి ఉలవలు మొదలగువాని కషాయములతో నూరి ఉండలుజేసి యెండించి తీవ్రాగ్నిలో నూదిన యెడల సర్వధాతువులు సత్వమును విడచును. 22

## వైక్రాంత సత్వపాతనము.

మూ. మోక్ష మోరట పాలాశ క్షారంగోమూత్ర భావితం।
వజ్రికందం శిఖికల్కం ఫలచూర్ణ సమన్వితం॥ 23
తత్కల్కం టంకణం లాక్షాచూర్ణం వైక్రాంత సంభవం।
సారఘేణ సమాయుక్తం మేష శృంగీద్రవాసత్వం॥ 24
పిండితం మూక మూషాస్థం ధ్మాపితంచ హఠాగ్నినా।
తత్రైవపతతే సత్వం వైక్రాంతస్య నసంశయః॥ 25

టీ. మొక్కపుచెట్టు - హస్తికర్ణియనెడి మోదుగభేదము - మోదుగచెట్టు - వీటిక్షారములను గోమూత్రముతో భావనజేసి అందు అడవికంద - పొత్తిదుంప కల్కము (ముద్ద) - మంగకాయలు - సున్నము - వీటినికేర్చ॥ 23

ముద్దజేసి అందు వెలియారము - లక్క - వైక్రాంతపు రాతిచూర్ణము - తేనె మైనము - వీటిని గలిపి ఒద్దిరసముతో మర్దించి॥ 24

ఉండలుజేసి యెండించి అంధమూషలోబెట్టి తీవ్రాగ్నియందు యూదినచో వైక్రాంత సత్వము దిగును॥ 25

## మాక్షిక సత్వపాతనము.

మూ. క్షౌద్రం గంధర్వ తైలం సఘృత మభినవం గోరసం మూత్ర కంచ; భూయోవాతారి తైలం కదళి రసయుతం భావనాః కీర్తితాస్తాః। మూషాంకృత్వాగ్ని వర్ణా మరుణకరనిభాం ప్రక్షి పేన్మాక్షి కేంద్రం సత్వం నాగేంద్రతుల్యం పతతిమృదు తయా సూర్య వైశ్వానరాభం॥ 26
మహావృక్షార్క పయసా స్త్రీస్తన్యే నచ భావితం।
మూషాయామగ్ని వర్ణాయాం ద్రవేత్తాప్యం నసంశయః॥ 27



కంకుష్ఠ టంకణాభ్యాం చ తాప్యంస్త్రీస్తన్య మర్దితం।
సత్వం ముంచేత్తతః పశ్చాత్ మూషాయామగ్ని సంగతః॥ 28
కాంజికే బహుశః స్విన్నం తాప్యచూర్ణం కటు త్రికం।
మధ్వాజ్యాభ్యాం సుసం పక్వం వజ్రీపయసి భావితం॥ 29
గృహధూమ ఘృత క్షౌద్ర సంయుక్తం పునరేవచ।
ధ్మాతం ముంచతి శుల్బాభం సత్వం తన్మూకమూషగం॥ 30
కదళీరస పరిభావిత ఘృత మధ్వైరండ తైలపరిపక్వం।
తాప్యం ముంచతిసత్వం రసకం చాపి త్రిసంఘాతైః॥ 31

టీ. తేనె - ఆముదము - ఆవునెయ్యి - నూతనమైన గోరసము (అనగా గోశకృద్రసము అనగా అప్పుడేవేసిన ఆవుపేడరసము) - గోమూత్రము (తాజాగా నుండవలెను) - తిరుగా ఆముదము - అరటిదుంప రసము - వీనితో ప్రత్యేకముగా మాక్షికమును భావనజేసి మూసయందుంచి బాలాదిత్యునిభంగి యెర్ర నగువరకు యగ్నియందూది ధ్మాలనము జేసినచో సీసమువలె మార్దవముగల; అగ్ని - బాలాదిత్యుడు వీనితో తుల్యమగు రంగుపురంగుగల సత్వము వచ్చును॥ 26

జెముడుపాలు - జిల్లేడుపాలు - చనుబాలు - వీనితో మాక్షికమును భావన జేసి మూసయందుంచి అగ్నియందుబెట్టి యూదిన కరగును॥ 27

కంకుష్ఠము - వెలియారము - చనుబాలు - వీనితో మాక్షికమునునూరి మూస యందుంచి కొలిమిలోబెట్టి యూదినచో సత్వము దిగును॥ 28

మాక్షిక చూర్ణమును కాంజికమునందు అనేకసార్లు స్వేదనముజేసి దానికి త్రికటుకములుగలిపి, తేనె - నెయ్యి - వీటితోయుడికించి, జెముడుపాలతో భావన జేసి॥ 29

దానికి కరిధూపము - నెయ్యి - తేనె వీటిని గలిపి, అంధమూషలోబెట్టి కొలిమిలో యుంచి బాగుగా యూదినచో తామ్రమువంటి యెర్రని సత్వము వచ్చును॥ 30

అరటిదుంపరసముతో 100 సార్లు మాక్షికమును భావనజేసి, నేయి - తేనె- ఆముదము - వీనితో యుడికించి కొలిమిలోబెట్టి యూదినచో సత్వమువచ్చును. ఇట్లే రసకమును 3 సార్లు ధ్మాలనజేసినచో సత్వమువచ్చును॥ 31

## రసకసత్వ పాతనము.

మూ॥ క్షీరైః స్నేహైః తథాచామ్లైః రసకం భావితం ముహుః।
ఊర్ణాలాక్షాతథాపథ్యా భూలతాధూప సంయుతం॥ 32

మూకమూషా గతంధ్మాతం టంకణేన సమన్వితం।
సత్వం కుటిలసంకాశం ముంచేత్తన్నాత్ర సంశయః॥ 33

టీ. జెముడు - జిల్లేడు - మొదలగువాని పాలతోను, తైలములతోను ఆమ్లములతోను రసకమును (కఫరిని) అనేకసార్లు భావనజేసి గొర్రిబొచ్చు - లక్క - కరక్కాయ - వానపాములు - కరిధూపము - వెలియారము - వీటితో కలిపి అంధమూషయందుంచి కొలిమిలో యూదినచో సత్తు (జింక్)వంటి సత్వము వచ్చును॥ 33

## తాళక సత్వము.

మూ. తిలసర్షప శిగ్రూర్ణా లాక్షాచ లవణంగుడం।
తైలం కణసమాయుక్తం తాలకం భూధరే ద్రవేత్॥ 34

టీ. నువ్వులు - ఆవాలు - మునగవిత్తులు - గొర్రిబొచ్చు - లక్క - ఉప్పు - బెల్లము - వెలియారము - వీటితో తాళకమును గలిపి భూధర పుటం బిడిన ద్రవించి సత్వము విడచును॥ 34

## మణిశిల సత్వము.

మూ. శిగ్రు కుంభభవాంబుభ్యాం భావితాచ మనశ్శిలా।
తాలకస్య ప్రయోగేణ హేమాభం సత్వముత్సృజేత్॥ 35

టీ. మునగచక్క - అవిసిపువ్వులు - వీటిరసములతో మణిశిలను వేరువేరుగా భావన సి తాళకమునకు వలెనే సత్వపాతన క్రియను జేసినచో బంగారువంటి రంగుగల సత్వమును విడుచును॥ 35

## విమల సత్వము.

మూ. విమలం శిగ్రుతోయేన కాంక్షీకాసీసటంకణైః।
వజ్రకంద సమాయుక్తం భావితం కదళీరసైః॥ 36

మోక్షకక్షారసంయుక్తం ధ్మాపితం మూకమూషగం।
సత్వంచంద్రార్క సంకాశ ముత్సృజేన్నాత్ర సంశయః॥ 37

టీ. విమలమును; పటిక - అన్నభేది - వెలియారము - అడవికందగడ్డ - మొక్కపుష్కారము - వీటితోకలిపి మునగచక్క రసముతో బాగుగా మర్దించి అరటి దుంప రసముతో అనేకసార్లు భావనజేసి అంధమూషయందుంచి కొలిమిలోబెట్టి యూదినచో చంద్రునివలె సూర్యునివలె కాంతిగల తెల్లని సత్వము వచ్చును॥ 37



## ఇంగిలీక సత్వము.

మూ. దరదం పాతనాయంత్రే పాతితంచ జలాశయే।
సత్వం సూతక సంకాశ ముత్సృజేన్నాత్ర సంశయః॥ 38

టీ. ఇంగిలీకమును పాతనాయంత్రమున పాతనము చేసినచో జలమున్నయంత్రభాగమందు పాదరసమువంటి సత్వము వచ్చును॥ 38

## గంధకమునకు సత్వపాతనములేదు.

మూ. గంధకంచ స్వభావేన సత్వరూపం స్వరూపతః।
తేన నాఖ్యా తవాన్ సత్వం రసేంద్రస్య సమం యతః॥ 39

ఇతి అభ్రకాదిసత్వపాతన విధిః॥

టీ. గంధకము స్వరూప స్వభావములచే సత్వముగ నేయుండును. అందుచే దానికి పాదరసమునకు వలెనే సత్వపాతన క్రియను జెప్పలేదు॥ 39

ఇట్లు అభ్రకాదుల సత్వపాతన విధానము ముగిసెను.

---

## అభ్రకద్రుతి ప్రథమ ప్రకారము.

మూ. మునికుసుమ సలిల ఘృష్టం సూరణకందోదరేవినిక్షిప్తం।
నీరసమం భవతిఘనం గోగోష్ఠే భూగతం మాసం॥ 40

టీ. అవిశిపూవులరసముతో 100 సార్లు అభ్రకచూర్ణమును భావనజేసి అడవికంద గర్భములోనుంచి గోశాలలో భూమియందు మాసము రోజులవరకు పాతిపెట్టి యుంచినచో జలమువలె ద్రవించును॥ 40

## అభ్రకద్రుతిద్వితీయ ప్రకారము.

మూ. పశుసలిల బహుసుభావిత; కపిత్థంటుక (పా॥ కంపిల్లక) చూర్ణ
(పా॥ కంచుకిచూర్ణేన) వాపితం గగనం।
భవతి హార వీర్యసదృశం మిళతి రసే శుభవిధానేన॥ 41

టీ. పశుసలిలము (గోమూత్రమనికొందరు తమ్మనీరని కొందరు) తో నూరు భావనలు జేయబడిన విషముష్టి విత్తుల చూర్ణమును (పా॥ కంపిల్లక చూర్ణమును) పా॥ కంచుకి కందచూర్ణమును కొలిమిలో కాల్పబడుచున్న అభ్రకమందు వాపనము

జేసినచో అభ్రకము పాదరసముతో తుల్యరూపముగలదిగా ద్రవించును. అయ్యది పారదమందు బాహ్యద్రుతి యోగముచే మేళనము నొందును॥ 41

### అభ్రకద్రుతి తృతీయ ప్రకారము

మూ. కాకినిగుంజఫలానాం సమాంశ కృత చూర్ణమంబరంబహుశః।
కులిశతరు దుగ్ధభావిత మద్రిదినాధ్మాపితం ద్రవతి॥ 42

టీ. గవ్వలు- గురివెందగింజలు - వీనికితుల్యముగా అభ్రకచూర్ణమును గలిపి జెముడుపాలతో 7 రోజులు భావనజేసి కొలిమిలో యూదినచో ద్రవించును. 42

### అభ్రక ద్రుతి చతుర్థప్రకారము

మూ. రక్తోత్పలనాళరసైర్మర్దిత గగనం ద్రవత్వమాయాతి।
సుచిరం తిష్ఠతిరసవత్ కుసుంభికా తైలసంయుక్తం॥ 43

టీ. యెర్రకలువ కాడల రసముతో బాగుగా మర్దింపబడిన అభ్రకము ద్రుతినిబొంది పాదరసమువలె యుండును. అట్టి ద్రుతిని కుసుమ తైలమందుంచినచో చిరకాల మట్లేయుండును. అనగా గట్టిపడక యుండునని భావము. 43

### అభ్రకద్రుతి పంచమ ప్రకారము.

మూ. కంచుకికందజచూర్ణం నిజ రస పరిభావితం సమస్తాని।
లోహాని తోయసదృశం కరోతి గగనం విశేషేణ॥ 44

టీ. కంచుకి కంద చూర్ణమును దాని రసముచేతనే 100 భావనలు జేసినచో అది సమస్త లోహములను; విశేషముగా అభ్రకమును ద్రుతినిగా జేయును. 44

### అభ్రక ద్రుతి షష్ఠప్రకారము.

మూ. స్వరసేన వజ్రవల్ల్యాః భావిత గగనం తథోచ్చటాయుక్తం।
పక్షం హి శరావ పుటే బహువారం భవతి రసరూపం॥ 45

టీ. నల్లేరు స్వరసముతో 100 సార్లున్ను; ఉచ్చటా(గురివింద)రసముతో 100 సార్లున్ను భావన చేయబడిన అభ్రకమును పక్షమురోజుల వరకు శరావ పుటమందుంచినచో ద్రవించును. 45

## ద్వితీయాధికారము

### సువర్ణద్రుతి ప్రథమ ప్రకారము

మూ. శశమండూకాస్థి వసాకర్కట సురగోప తురగలాలాభిః।
కృతపరిపాపంకనకం తిష్ఠతిసుచిరం యథాతోయం॥ 46

టీ. చవులపిల్లి - కప్ప - వీనియెముకలు, క్రొవ్వు - ఎంట్రకాయ - ఆరుద్రపురుగులు - నలుగాళ్ళపాము-వీటి కల్కముతో అగ్నియందు కరిగిన బంగారమందు వాపముజేసినచో జలమువలె చిరకాలమువరకు బంగారముద్రవించియేయుండును. 46

### స్వర్ణద్రుతి ద్వితీయ ప్రకారము

మూ. నిజరస బహుపరిభావిత సురదాలీచూర్ణదత్త పరివాపం।
ద్రవతిన సంస్థానిపుణం కనకం బహునాపి కాలేన॥ 47

టీ. దేవదాళిని సమూలముగా చూర్ణించి దానిని దాని స్వరసముచేతనే 100 భావనలుజేసి ఆ చూర్ణమును కరిగిన బంగారమందు వాపనముజేసినచో అట్టి బంగారము తిరుగా గట్టిపడనేరక నీరువలెనే చిరకాలము ద్రవముగనేయుండును.

### లోహద్రుతి

మూ. శాఖా పరిపక్వామల ఫలరస పరిభావితంహి సప్తాహం।
తేనాలోడి తమసకృత్ నిక్షిప్తం శ్రావయుగళేషు 48
పునరపికంచు(బు)కి భావితమాయసచూర్ణంశరావయుగళస్థం।
సప్తాహం పరిధమితంత తీక్ష్ణం భవతి రసరూపం 49

టీ. చెట్టునబాగుగా పక్వమైన ఉశిరిగపండ్లరసముతో ఉక్కుచూర్ణమునకు బహుభావనలనుజేసి; ఆ రసముతోనే అనేకసార్లు ముద్దగాచేయబడిన ఆ ఉక్కుచూర్ణమును శరావములయందుంచి యెండించి. 48

పిదప తిరుగా కంచుకికందరసముతోగూడ యట్లనేజేసికొలిమిలోబెట్టి యూదినచో ద్రవించును. 49

### సర్వలోహద్రుతి

మూ. పనసఫలరస సుభావితలోహాన్యమ్లైశ్చ మర్దితానిదృఢం।
ద్రుతిమాయాంతివిధానాత్ స్వచ్ఛాని నలేఖనాని యోగ్యాని॥ 50

టీ. పనసపండ్లరసముతో సర్వలోహములను అనేకపర్యాయములు భావన జేసి శనగపులుసు మొదలగు అమ్లములతో బాగుగామర్దించి ద్రావణవిధానముగా ద్రవింపజేసినచో అన్నిలోహములున్నూ ద్రవించి, స్వచ్ఛములైనవిగను, లేఖనములుగను, యోగార్హములుగను యుండును. 50

## సర్వలోహద్రుతి రహస్యము

మూ. ఏకఏవమహాద్రావీ పార్వతీనాథ సంభవః।
సకింపు నస్త్రిభిర్యుక్తోవెతసామ్లామ్ల కాంజికైః॥ 51

టీ. కేవల పాదరసమే అన్నిలోహములను ద్రవింపజేయుటలో అమోఘమైనది. అట్టి పాదరసము, వేతసము (పేము) - శనగపులుసు మొదలగు అమ్లములు - పులికడుగు - అనెడి 3 వస్తువులతో గూడినచో వేరుగాజెప్పనేల? అనగా తప్పక కార్యమును సాధించునని భావము. 51

## ముత్యములు - రత్నములు వీని ద్రుతి

మూ. ముక్తాఫలానిసప్తాహం వెతసామ్లేన భావయేత్ ।
జంబీరోదరగంతచ్ఛధాన్యరాశౌనిధాపయేత్॥ 52
పుటపాకేన తచ్చూర్ణం ద్రవతెసలిలం యథా
కురు తేయోగరాజోయం రత్నానాంద్రావణంపరం॥ 53

టీ. మంచిముత్యములను 7 రోజులు వేతసామ్లముతో భావనజేసి ఆ ముద్దను నిమ్మకాయగర్భములోబెట్టి ధాన్యపుటంబిడవలెను. అట్లు జేసినచో పాకమునొంది జలమువలె ద్రవించును. ఈ యోగరాజమిట్లే సర్వరత్నములను ద్రవింపజేయును. 53

## సర్వలోహ మారణము

మూ. తాలెనవంగందరదేనతీక్ష్ణం నాగేనరుక్మం శిలయాచనాగం।
గంధాశ్మనాచైవనిహంతిశుల్బంతారంచమాక్షీకరసేనహన్యాత్॥54

టీ. తాలకముతో తగరము, ఇంగిలీకముతో ఉక్కు; సీసముతో బంగారము; మణిశిలతో సీసము; గంధకముతో రాగి; మాక్షికముతో వెండి; భస్మమగును. 54



## అనుమారణద్రవ్యకథనము

మూ. వంగంపలాశేనచతాలకేననాగం శిలార్కదుగ్ధమదుగ్ధయోగాత్
రుక్మం సనాగైఃఖలువజ్రిదుగ్ధైః తారంస్నుహీక్షీరసువమాక్షికేణ 55
శుల్బంత్వజాక్షీరసుగంధకేన స్త్వన్యేనతీక్ష్ణందరదాన్వితేన।
షడాయసానాంకులిశీకృతానాం నిరుత్థఘాతంకథితంహితద్జ్ఞైః 56
మృతానిలోహానిరసీభవంతి రసాన్వితాన్యామయనాశనాని ।
అభ్యాసయోగాత్ పలితాదినాశం కుర్వంతి రుగ్జన్మజరావినాశం57½

ఇతి శ్రీ నాగార్జునవిరచితే రసేంద్రమంగళే వజ్రాదిలోహ
మారణద్రావణాద్యధికారో నామద్వితీయోధ్యాయః॥

టీ. మోదుగరసము-తాళకము-వీనితో తగరము; మణిశిల-జిల్లేడుపాలు వీనితో సీసము; సీసము జెముడుపాలు వీనితో బంగారము; జెముడుపాలు-మాక్షికము-వీనితో వెండి; ॥55॥

మేకపాలు-గంధకము-వీనితో రాగి; చనుబాలు-ఇంగిలీకము-వీనితో ఉక్కు; ఈ తీరుగా షడాయసములున్నూ అనగా అయస్సుషట్కముగాగల వంగాది ధాతువులు 5 న్ను కులిశీకృతములై అనగా పుటపాకపాచితములై నిరుత్థభావమును బొందునని శాస్త్రజ్ఞులు జెప్పుచున్నారు ॥56॥

ఇట్లు మృతములైన లోహములు రసభస్మతో గలసి రసతుల్యముగా జేయబడి రోగములను హరించునవిగను, చిరకాలము సేవింపబడి పాలిత్యాదులను (పాలిత్యం=తలనెరియుట) జరామృత్యువులను జయించునవిగనుయగును.

ఇట్లు "వైద్యవల్లభ"
రాజ్ఞీ (రాణీ) వెంకటాచలపతి ప్రసాదమహోన్నచిత్కృతమగు
"శశిప్రభ"యనెడి రసేంద్రమంగళద్వితీయాధ్యాయాంధ్ర టీక ముగిసెను.

——

# తృతీయోఽధ్యాయః

సూ. అథాతో రసబంధాధికారం వ్యాఖ్యాస్యామః ॥

టీ. లోహద్రావణాదులం జెప్పిన పిదప పాదరసబంధనిధిని జెప్పుచుంటిమి అని ప్రతిజ్ఞచేయుచున్నాడు.

## అథ చారణజారణ బిడము

మూ. జంబీరనీరనవసారఘనామ్లవర్గైః క్షారాణిపంచలవణాని
కటుత్రియంచ । శిగ్రూద్రకైః సురభిసూరణ వజ్రకందైః
సంమర్దితో రసనృపోచరతేఽష్టలోహాన్ 1

టీ. నిమ్మపండ్లరసము - నవాసారము - తుంగగడ్డలు - శనగపులుసు - మొదలగు ఆమ్లములు - మునగచక్కరసము - అందు జిగురు - కందగడ్డ - అడవికంద - వీనితో అష్టక్షారములు - పంచలవణములు - త్రికటుకములు వీనినికలిపి పాదరసమునందు జేర్చి బాగుగా మర్దించినచో అట్టి రసము అష్టలోహములను దినును 1

ఇచట పైనచెప్పిన "అథాతోరసబంధాధికారం వ్యాఖ్యాస్యామః" అనెడి ప్రతిజ్ఞాప్రకారం రసబంధనవిధి జెప్పవలసియున్నది. అయ్యది యిచట గానరాకుండుటచేగ్రంథపాతమైనట్లూహించవలసియున్నది.

సూ. అథాతోవాతాదిరోగ నిగ్రహరసయోగాన్ వ్యాఖ్యాస్యామః ॥

టీ. రసబంధననిధిని జెప్పినపిదప వాతాదిదోషజనిత రోగములను హరించెడి రసయోగములను జెప్పుచుంటిమి అని ప్రతిజ్ఞజేయుచున్నాడు.

## స్వచ్ఛంద భైరవ రసము (వాతహరము)

మూ. గంధం తాళకమాక్షికాయసరజః సూతేంద్ర మిశ్రీకృతం।
పథ్యాతూత్రిషణమగ్నిమంథసురసాశృంగీవిషంటంణాం।



దత్వాఖల్వతలేవిధాయమృదితం నిర్గుండి ముండీరసైః
గుంజాయుగ్మమితాశ్చతస్య గుటికానిఘ్నంతివాతంద్రుషం ॥2॥

టీ. గంధకము-తాళకము-మాక్షికభస్మ-ఉక్కుభస్మ-రసభస్మ-కరక్కాయ-త్రికటుకములు-నెల్లిచెట్టువేళ్లు-సర్పాక్షి-అతివస-వత్సనాభి-వెలిగారం-వీటిని ఖల్వమందుంచి, వావిలి-బోడతరము-వీటిరసముతో బాగుగామర్దించి రెండు గుంజలయెత్తు మాత్రలుజేయవలెను. ఇవివాతమును హరించును 2

## తీక్ష్ణముఖరసము (ఇది పిత్తహారము)

మూ. తీక్ష్ణం శుల్బసురాయసంచగగనం తాపీరుహంతాళకం ।
గోదంతంరస రాజమిశ్రితసమంధృత్వాచఖల్వేభిషక్।
ద్రాక్షాగౌరపదాపయోజబిసినీ కందాన్వితాచామృతా
ఘృష్ట్వాయష్టిరసైస్సితామధుయుతాగద్యాణమాత్రావటీ 3
పిత్తంహంతిచపిత్తసంభవగదాన్ సర్వాంశ్చపిత్తజ్వరాన్
కాసశ్వాసగళామయాన్ క్షయతృషాదాహాంశ్చశోషంభృశం ।
భక్ష్యాన్నేత్రమితానిశీథసమయే స్వప్నేప్రసాదీకృతోనామ్నా
తీక్ష్ణముఖోరసోత్తమవరః శ్రీనాగబోధోదితః॥

టీ. ఉక్కుభస్మ-తామ్రభస్మ-కాంతభస్మ - అభ్రకభస్మ - మాక్షికభస్మ, తాకము-గోదంతహరితాలము - రసభస్మ-వీటినన్నిటిని సమంగాచేర్చి ఖల్వమున ద్రాక్ష-గౌరపదము (అనగాబంగారుఅరటిదుంప)-కలువదుంప-తామరదుంపతిప్పసత్తు-పంచదారవీటినిగలిపి యష్టిమధుకకషాయము-తేనె-వీటితోమర్దించి గద్యాణ ప్రమాణమునమాత్రలుచేయవలెను. 3

దోషబలాబలములను గమనించి పూటకు యొకటిరెండు మాత్రల చొప్పున సేవించినచో పిత్తము-పిత్తజనితరోగములు - పిత్తజ్వరములు - కాస-శ్వాస-గళరోగము-క్షయ-దప్పి-తాపము-శోష-వీటినిహరించును. ఇది తీక్ష్ణముఖ రసమను పేరుగలది; అర్ధరాత్రమున స్వప్నమందు నాగబోధునిచే అనుగ్రహింపబడినది. (ఇట్లు చెప్పుటచే నాగార్జునకు యీ నాగబోధుడనువాడు గురువని సూచింపబడుచున్నది) 4

## సంకోచ శుల్బరసము (కఫహారము)

మూ. శుల్బం తాళక తాండవం ధ్వని ఘనే సూతేంద్రగోశంకృతం॥
కాశ్మీరం సురదాళికార్ద్ర కటుకాకో శాతకీ సైంధవం॥
నిర్గుండీదిస్సృష్ట బద్ధగుటికా క్వాథేష్వరిష్టైతథా శ్లేష్మాణాం
వినిహంతి శీర్షజగదాన్ సంకోచ శుల్బోరసః 5

టీ. తామ్రభస్మ - తాళకతాండవము(తాలకపతంగము - తాలక సత్వము ) ధ్వని అనగా ఘోషము అనగాకంచుభస్మ - అభ్రకభస్మ - రసభస్మ - కుంకుమ పువ్వు - దేవదాళి - అల్లము - కటుకరోహిణి - చేతిబీర - సైంధవలవణము - వీటిని వావిలి రసముతో మర్ధించి గుటికలుజేసి కఫహర కషాయములతోగాని, అరిష్టము లతోగాని సేవించినచో కఫమును - శిరో రోగములను హరించును. ఇది సంకోచ శుల్బ రసమన బడును. ।5।

## మంథానభైరవరసము (వాతపిత్తహారము)

మూ. సూతం శుల్బశిలాలకాంబరఘనం సంకుట్యమిశ్రీకృతం
కుష్ఠం నాగబలావిదారిచవరీ గోకంటకైరండకం ।
దత్వాఖల్వతలేవిమర్ధ్య సుదృఢం వర్షాభువః స్వైరసైః
గద్యాణైకమితా నిబద్ధగుటికా వాతంచపిత్తంజయేత్ 6

టీ. రసభస్మ - తామ్రభస్మ - మణిశిల - తాలకము - రెండుభాగములు అభ్రకభస్మ - చంగల్వకోష్టు - జిబిలికబీర - నేలగుమ్ముడుగడ్డ - పిల్లితేగలు - పల్లెరు - ఆముదపువేళ్ళు వీటిని ఖల్వమందుంచి గలిజేరు స్వరసముతో బాగుగా మర్ధించి గద్యాణ ప్రమాణమునమాత్రలు జేసి సేవించినచో వాతపిత్తవ్యాధులు హరించును. 6

## గగన గర్భరసము. (కఫవాతహారము)

మూ. అభ్రంతాళక తామ్రతీక్ష్ణ సురభం సూతం సమానాం
శకంభార్జీ కట్ఫలధాన్య కాంబునివచా శృంగీచ శుంఠీశివా ।
ఏషాం పర్పటక ద్రవేణరచితా గద్యాణ మాత్రావటీ
లీఢాసామధునాని హంతిసహసా శ్లేష్మాన్వితం మారుతం 7



టీ. అభ్రకభస్మ - తాళకము - తామ్రభస్మ - తీక్ష్ణభస్మ - సువర్ణభస్మ - రసభస్మ - సమాన భాగములుగా గ్రహించి గంటుబారంగి కట్ఫలము - ధనియాలు వసవేరు - వస - కర్కాటకశృంగి - శొంఠి - కరక్కాయ - వీటినిగూడ కలిపి పర్పాటక కషాయముతో బాగుగా మర్దించి గద్యాణప్రమాణమున మాత్రలుజేసి తేనెతో సేవించినచో కఫవాతమును హరించును ॥7॥

## కాంతవల్లభరసము (కఫపిత్తహారము)

మూ. కాంతం సూతకశుల్బగంధకరజః క్షారానలం పద్మకంత్రా
యంతీకుటజస్య బీజమ మృతాభూనింబయుక్తా వటీ ।
కార్యాపర్పటక ద్రవేణ సుధి మాలీఢా బలాసాన్వితం
పిత్తం వృక్షమివా శనిర్బలవతీ నాశ౯న మెదంజసా 8

టీ॥ కాంతభస్మ - పాదరసము - తామ్రభస్మ - గంధకము - యవక్షారము- చిత్రమూలము - ఏనుగసహదేవి - కలుగానుగ - కొడిశపాల - తిప్పతీగ - నేల వేము - వీటిని పర్పాటక కషాయముతో బాగుగామర్దించి మాత్రలుజేసి సేవించినచో పిడుగు వృక్షమును నశింపజేయుచందంబున కఫపిత్తవ్యాధిని త్వరలో నశింప జేయును. 8

## జయమంగళరసము (సన్నిపాతహారము)

మూ॥ తాలంతాప్యజ గంధకంచ విమలం కాంతారతీక్ష్ణాభ్రకం
మండూరం కులిశం సురాయసఘనం స్త్రైభిస్సమం సూతకం।
వంధ్యాకంద ససింధువారమధుకం శృంగీవిషం టంకణం బోలం
చిత్రకలాంగలీ సమరిచా విశ్వోషకుల్యావిషా 9
ఏభిస్సర్వ।సమాంశకైస్సు విధినాబద్ధా ద్విగుంజావటీ
మాధూకైస్సలిలైస్త్రిదోష జగదెనస్యేచ పానేహితా ।
కృత్వానేత్రయుగేం జనం చవిధినా తత్సన్నిపాతం జయేత్
వైద్యేస్త్వక్త మచేతనంచ విక్రమం తాపంహిసర్వోత్థితం॥ 10

టీ. తాళకము - మాక్షికభస్మ - గంధకము - విమలభస్మ - కాంతభస్మ రెండుభాగములు - ఇత్తడి భస్మ - ఉక్కుభస్మ - అభ్రకభస్మ రెండుభాగములు - మండూరము - వజ్రభస్మ - పైవస్తువులన్నిటికి సమంరసభస్మ - గొడ్డుఆగాకరదుంప వావిలి - యష్టిమధుకము శృంగియనెడి విషము - వెలియారము - బోళము - చిత్రమూలము - పాతిదుంప - మిరియాలు - శొంఠి - తిప్పతీగ - అతివస - వీటిని అనగా గొడ్డుఆగాకరదుంప మొదలుగాగల యీవస్తువులను తాళకము మొదలు రసభస్మ వరకు యున్న వస్తు సమూహముకు తుల్యముగా జేర్చి ఇప్పచెక్క కషాయముతో మర్థించి రెండుగుంజల ప్రమాణమున మాత్రలుజేసి సన్నిపాతమందు నస్య - పాన - అంజనము మొదలగు క్రియల కుపయోగించినచో, చైతన్యశూన్యుడై వైద్యులచే యసాధ్యమని విడువబడిన సన్నిపాత జ్వరముగలవాడైనను జీవించును - విషమ జ్వరము తాపజ్వరముగూడ హరించును. 10

## బడబాముఖరసము సూతికావాతహరము

మూ॥ శుద్ధసూత స్యభాగైక తామ్రచూర్ణంచ తత్సమం
ద్వాభాగా గంధకస్యైవత్రిభాగంకటు కత్రయం॥ 11
వహ్నిందత్వాతు భాగైకం కుష్ఠభాగసమన్వితం
జ్వాలాముఖరసైః ప్రాజ్ఞః సర్వమేకత్రమర్దయేత్॥ 12
గుటీమధుఘృతైర్బద్ధా బదరాస్థి ప్రమాణతః
బడబాముఖసంజ్ఞేయం సూతికావాత నాశనీ॥ 13

టీ. శుద్ధరసము 1 భాగము - తామ్రభస్మ 1 భాగము - గంధకము 2 భాగములు - 3 భాగములు త్రికటుకలు 11

చిత్రమూలం 1 భాగము - చంగల్వకోష్టు 1 భాగము - అగ్నివెంద్రపురసము తో లెస్సగా మర్దించి. 12

తేనె - నెయ్యిగలిపి రేగుగింజలవలె మాత్రలుజేసి సేవించినచో సూతికావాతము హరించును. ఇయ్యది బడబాముఖరసమనబడును. 13



## సూతవటీ-సర్వాభిఘాతహరము

మూ. కృత్వాగంధక పిష్టికాంచ గగనం తాపీభవోదుంబరం
కాంతంభ్రామకచూర్ణ సూతకసమం వైక్రాంతతాలాన్వితం।
పత్థ్యాత్ర్యూషణ రాజవృక్షమమరీ కూష్మాండతోయైఃకృతా
సిద్ధా సూతవటీ నిహంతి సహసా సర్వాభిఘాతంమహత్. 14

టీ॥ రసగంధక పిష్టినిజేసి అదియు - అభ్రకభస్మ - మాక్షికభస్మ - తామ్రభస్మ - కాంతభస్మ 2 భాగములు - భ్రామకమనుకాంతభస్మ - రసభస్మ - వైక్రాంతభస్మ - తాళకము - కరక్కాయ - త్రికటుకములు - రేలకాయగుంజు - చాగ - వీటిని బూడిదగుమ్మడికాయ రసముతో మర్దించి మాత్రలుజేసి సేవించినచో సర్వాభిఘాతజ్వరములున్ను హరించును. ఇయ్యది సూతవటి యనబడును. 14

## అజీర్ణహరరసము (లేక) అగ్నికారిణీగుటిక

మూ॥ గంధాశ్మపిష్టిర్గగనం ససైంధవం సౌవర్చలం గ్రంథిక
చవ్యచిత్రకం। కృష్ణాప్యజాజీ జరణం శివాతథా శుంఠీ
సమాంశైర్గుటికాగ్ని కారిణీ. 15

టీ. రసగంధకపిష్టి - అభ్రకభస్మ - సైంధవలవణం - పిప్పలికట్టె - చవ్యము చిత్రమూలము - పిప్పళ్లు - జీలకర్ర - నల్లజీలకర్ర - కరక్కాయ - శొంఠి వీటిని సమభాగములుగా గ్రహించి నీటితో మర్దించి మాత్రలుజేసి సేవించినచో అజీర్ణమును హరించును. ఇయ్యది అగ్నికారిణీ గుటికయనియు; అజీర్ణహరరసమనియు చెప్పబడును. 15

## అగ్నిదీపనరసము (లేక) గంధాద్యరసము.

మూ. గంధాశ్మాగగనం సుతీక్ష్ణహరజం సర్వైఃసమాంశైఃకృతం।
మాక్షీకంజరణం కణా కృమిరిపుః సౌవర్చలంసైంధవం।
చవ్యంచిత్రకనాగరం సమరిచంపథ్యాన్వితం గ్రంథికం
ద్వేఽజాజీమజమోద వేతససమం కుష్ఠంత్వజీర్ణాపహం. 16

టీ. గంధకము - అభ్రకభస్మ - ఉక్కుభస్మ - రసము - మాక్షికభస్మ - నల్లజీలకర్ర - పిప్పళ్ళు - వాయువిడంగాలు - సౌవర్చలలవణము - సైంధవ లవణము - చవ్యము - చిత్రమూలము - శొంఠి - మిరియాలు - కరక్కాయ - పిప్పలి

కటె - జీలకర్ర 2 భాగములు - అజామోదము - తేతపాల్లము - చంగల్వకోష్టు - వీటిని మర్దించి గుటికలుజేసి సేవించినచో అజీర్ణము హరించును. దీనిని అగ్నిదీపన రసమనియు, గంధాద్యరసమనియు అనెదరు. 16

## మేఘనాదరసము - సర్వవాతజ్వరహరము.

మూ. గంధాశ్మచూర్ణేనఘనం సుమారితం రసేంద్రరాజస్య
శతేనచారితం । కషాయవర్గేణ దృఢం సుమూర్ఛితం
నిహంతి వాతజ్వరవాతజాన్‌గదాన్. 17

టీ. అభ్రకమును గంధకముతో లెస్సగా భస్మముజేసి రసమునందు 100 రెట్లు చారణజేసి మూర్ఛన ద్రవ్యకషాయములతో దృఢముగా మూర్ఛనజేసి సేవించినచో వాతజ్వరమును - అశీతివాతరోగములను హరించును. ఇయ్యది మేఘనాదరసమనబడును. 17

## సింహనాదరసము, సర్వపిత్తజ్వరహరము.

మూ. గంధకేనహతం బ్రహ్మ సమసూతేనచారితం ।
గుటికాస్యాత్ కషాయేణ పిత్తజ్వరహరీమతా. 18

టీ. బ్రహ్మను అనగా బంగారమును గంధకముతో భస్మజేసి (బ్రహ్మయనగా రాగియని కొందరి యభిమతముగాని యట్లుగాదు; అట్లయినచో హంసనాదరసమునకును దీనికిని భేదములేకయుండును.) దానిని సమభాగరసమునందు చారణజేసి మూర్ఛన ద్రవ్యకషాయముతో మర్దించి గుటికలుజేసి సేవించినచో సర్వపిత్తజ్వరములు హరించును. ఇచట బ్రహ్మశబ్దమునకు బంగారము అనెడిఅర్థము "హిరణ్యగర్భ గర్భస్థంహేమ" యనెడి స్మృతినిబట్టి సాధింపబడినది. 18

## ద్వితీయసింహనాదరసము, లేక గజేంద్రరసము, సర్వాంగ జ్వరహగము: సర్వాగంతుజ్వరహరము.

మూ. స్వర్ణస్య షోడశాంశేనచారితోఽపి యదారసః ।
స్యాన్మూర్ఛితః కషాయేణ సర్వాంగజ్వరనాశనః. 19

టీ. రసమునకు 16వ వంతు బంగారమును చారణజేసినప్పటికి "మూర్ఛిత్వా హరతిరుజం" అనెడిసూత్రమునుబట్టి, యట్టిరసమున కషాయవర్గముచే మూర్ఛనొంది



సర్వాంగజ్వరమును, సర్వాగంతు జ్వరములను నశింపజేయును. దీనికే గజేంద్ర రసమని నామాంతరముగలదు. 19

## హంసనాదరసము, కఫజ్వరహరము,

మూ. రసఃస్యాద్ధంసనాదాఖ్యో మ్లేచ్ఛ చూర్ణేనచారితః ।
మర్దితఃస్యాత్కషాయేణ శ్లేష్మ జ్వరహారోమతః. 20

టీ. తామ్రముతో సమచారణము చేయబడిన రసము కషాయవర్గముతో మూర్ఛనొందింపబడి కఫజ్వరములను హరించును. ఇయ్యది హంసనాదరసమనబడును. 20

## నాగేంద్రరసము, సన్నిపాతహరము.

మూ. సువర్ణచారితం సూత మష్టమాంశే యదాభవేత్ ।
మర్ధితం జ్వరహృత్కాథైః సన్నిపాతం వ్యపోహతి. 21

టీ. ఎనిమిదవవంతు బంగారముచే చారణచేయబడిన రసమును జ్వరహర కషాయములతో మర్దించినచో నాగేంద్రరసమనబడును. ఇయ్యది సన్నిపాతములను హరించును. 21

## ఖగేంద్రరసము సర్వాతీసారహరము

మూ. సుశ్లక్ష్ణంతీక్ష్ణచూర్ణంతు రసేంద్రసమచారితం ।
కాంచనార రసైర్ఘృష్టం సర్వాతీసారనాశనం. 23

టీ. మృదువైన ఉక్కుచూర్ణమును సమభాగరసమందు చారణజేసి దేవకాంచన రసముచే మర్దించి సేవించినచో సర్వాతిసారములు నశించును. దీనిని ఖగేంద్రరస మందురు. 22

## దర్దురరసము - ప్రవాహికా - గ్రహణీ - కృమిహరము.

మూ. మండూకాయసజం చూర్ణం సమం సూతస్యచారితం।
దంతీ ద్రవేణసంఘృష్టం గ్రహణీ దోషనాశనం. 23

టీ. సత్తుతోకలిపిన ఉక్కును ఉక్కుమిగులునట్లు కొలిమిలో యూదినచో మండూకాయసమనబడును. దానిని సమభాగసూతమునకు చారణజేసి దంతీకషాయముతో మర్దించి సేవించినచో గ్రహణి మొదలగు రోగములు హరించును. మండూకమనగా నల్లమందని కొందరియభిప్రాయము. 23

## భస్మసూతకరసము - యక్ష్మరోగహరము.

మూ. కాంతంగంధకసహితం సూతేజీర్ణంచ తత్కృతంభస్మ।
మూషాయాంత్రేనిహితం సాక్షాద్యక్ష్మ చ నిహంత్యాశు. 24

టీ. కాంతము - గంధకము - వీటినిరసమందు చారణజారణలనుజేసి దానిని మూసలో బెట్టి భస్మజేసి సేవించినచో యక్ష్మరోగము హరించును. 24

## మృగాంకరసము - రక్తపిత్తహరము.

మూ. కడారమాయసం చూర్ణం సూతేంద్రసమచారితం।
లోహారివర్గ సంఘృష్టం రక్తపిత్తహరంపరం. 25

టీ. కడారమనెడి ఉక్కును చూర్ణించి సమభాగరసమునకు చారణజేసి లోహమునకు శత్రువర్గమగు ద్రవ్యములతో అనగా కలబంద మొదలగువాటితో మర్దించి సేవించినచో రక్తపిత్తము హరించును. 25

## ద్వితీయ భస్మసూతకరసము - సర్వరోగహరము

మూ. శ్వేతంరక్తం తథాపీతం శ్యామం కృష్ణం చ కర్బురం।
జాయతే చపలం శ్రేష్ఠమేకవర్ణం క్రమేణవై. 26
సర్వేషాం చోత్తమం కృష్ణం విజ్ఞాతవ్యం ప్రయత్నతః।
పీతగంధకసంయుక్తం కుమారీరస సంయుతం. 27
కృష్ణవర్ణంభవేద్భస్మ దేవా నామపి దుర్లభం।
సర్వరోగేషుదాతవ్యం యోగవాహి రసాయనం. 28

టీ. చపలము, తెలుపు - యెరుపు - పసుపు - శ్యామవర్ణము - నలుపు - కర్బురవర్ణము - అనెడివర్ణములు గలదిగా నున్నది. అందు శుద్ధవర్ణములగు, తెలుపు - యెరుపు - పసుపు - నలుపు - అనెడివర్ణములుగల చపలములు ఉత్తరోత్తరముగా శ్రేష్ఠములైనవి. 26

గాన నలుపురంగుగల చపలము సర్వశ్రేష్ఠమైనది. (అట్టి కృష్ణచపలమును అనుమాట అధ్యాహారము) పచ్చగంధకముతోకలిపి కలబందరసముతోనూరి (లఘుపుటంబిడి అనుమాట అధ్యాహారము) నచో కృష్ణవర్ణముగలభస్మంబగును. ఇది యోగవాహి; సర్వరోగములను హరించును. రసాయనమైనది. దేవతలకుగూడ దుర్లభమైనది. 27 - 28



## తృతీయ భస్మసూతకరసము, సర్వరోగహరము.

మూ. నిర్గుండీరససంయుక్తం చపలేన సమన్వితం।
రక్తవర్ణం భవేద్భస్మదాడిమీ కుసుమోపమం. 29

టీ. చపలము పాదరసము (పాదరసముఅనుమాట అధ్యాహారము)వీటిని వావిలి రసంతో మర్దించి(లఘుపుటంబిడి అనుమాట అధ్యాహారము నచో దానిమ్మపువ్వుతో తుల్యమగు యెరుపురంగుగల భస్మయగును. ఇది సర్వరోగములను హరించును. 29

## చతుర్థ భస్మసూతకరసము, వలీపలితహరము.

మూ. వారాహీరససంయుక్తం రసకేనసమన్వితం।
శ్యామవర్ణం భవేత్సూతం వలీ పలితనాశనం. 30

టీ. కఫరితోగూడిన రసమును నేలతాడిగడ్డ రసముతోనూరి (లఘుపుటంబిడి అనుమాట అధ్యాహారము) నచో శ్యామవర్ణముగల భస్మమగును. ఇది శరీరము ముడుతలుపడుట - తలనెరయుట - వీటినిబోగొట్టును. 30

## చెప్పినయోగములన్నియు రసాయనములగుటకు నియమము.

మూ. అభ్రకంహేమబీజం తు సర్వత్రైవ ప్రయోజయేత్।
రసంకృష్ణం మృతందేవం సర్వామయవినాశనం. 31
జ్వరాధికారే యే ప్రోక్తాః లోహజీర్ణాశ్చయేరసాః।
అనేన క్రమ యోగేన సర్వే తే స్యూ రసాయనాః 32

టీ. జ్వరాధికారములో జెప్పిన స్వచ్ఛందభైరవరసము మొదలుగాగల రసములయందున్ను; ఇనుము మొదలగు లోహములు జీర్ణమునొందిన రస సామాన్యములయందున్న, అభ్రకసత్వము - బీజముగాచేయబడిన బంగారము - మృతమై కృష్ణవర్ణముగలిగి మహాదేవతుల్యమై సర్వరోగములను హరించెడి పాదరసము వీటిని జేర్చినచో నయ్యవి రసాయనములగును. అనగా "యజ్జరావ్యాధివిధ్వంసి భేషజం తద్రసాయనం" అనెడి వచనములకు పాత్రములై జ్వరాదివ్యాధులను బోగొట్టును. లేనిచో రసాయనములు కాజాలవని "నజలదకలధౌత పాకహీనః స్పృశతిరసాయనతామితిప్రతిజ్ఞా" అనెడి ఈశ్వరోక్తిచే రూఢిగా జెప్పబడినది. 31, 32

## హేమసూతరసము, జరావ్యాధిహరము.

మూ. సూతం హేమసమం మర్ద్యం పిష్టికార్ధేనగంధకం ।
ద్విపదీం రజనీం రంభాం మర్ధయేట్టంకణాన్వితం, 33
నష్టపిష్టంచశుష్కంచ అంధమూషాయాంనిధాపయేత్
తుషాగ్నినా లఘుపుటం దత్వాభస్మత్వ మానయేత్ ॥ 34
భక్షణాత్ సాధకేంద్రశ్చదివ్య దేహమవాప్నుయాత్ ।
సర్వవ్యాధీన్ జరాం హంతి పలమాత్రాచ్చసూతకం. 35

టి. రసమునకు సమముబంగారమునుగలిపి పిష్టియగునట్లు మర్దించి దానికి యర్ధభాగము గంధకమునుజేర్చి కొద్దిగా వెలిగారమును గలిపి, భూమండలి - పసుపు - అరటిదుంప - వీటి రసములతో. నష్టపిష్టియగునట్లు బాగుగామర్ధించి యెండించి అంధమూషయందుంచి ఉమకనిప్పులో లఘుపుటంబిడినచో భస్మయగును. 33 - 34

అట్టిభస్మను పలప్రమాణమును మాత్రాప్రమాణముతో సేవించినయెడల సర్వరోగములు ముదిమితనము ఇవి నశించుటయే గాక దివ్యశరీరముగూడ గల్గును. 35

## వైక్రాంతభస్మసూతకరసము - లేక - వైక్రాంతరసము రాజయక్ష్మాది సర్వరోగహరము - ధాతువేధకరము.

మూ. పునరన్యత్ప్రవక్ష్యామి వైక్రాంత విధిలక్షణం ।
వైక్రాంతే కరసంప్రాప్తే కస్యాలోకేదరిద్రతా. 36
తేచసప్తవిధాః ప్రోక్తాః కర్మ తేషామనేకధా ।
శ్వేతారక్తాస్తథా పీ తానీలాః పారావతప్రభాః. 37
మయూరగళసంకాశా స్తథామరకతప్రభాః ॥
తేషాంకర్మప్రవక్ష్యామి యాదృశం యస్యజాయతే. 38
శ్వేతంతు చూర్ణయేత్సూక్ష్మం వ్యాఘ్రీకందోదరేక్షిపేత్ ।
స్వేదయేత్త్రిదినం యావదవిచ్ఛిన్నందృఢాగ్నినా. 39



సుస్వేదితంతతోజ్ఞాత్వా ప్రక్షిపేత్పారదంసుధీః ।
తత్క్షణాజ్జాయతే భస్మహయమూత్రేణ మర్దయేత్. 40
సునిర్వాణం తతోజ్ఞాత్వాపలంపలశతేక్షిపేత్ ।
తారే తు జాయతేభస్మ విశుద్ధస్ఫటికాకృతి. 41
తత్సూతే మేలయేద్భస్మ సమభాగే విచక్షణః ।
చారయేదద్రిజతం సూతే హయమూత్రేణ మర్దయేత్. 42
అంధమూషాయాం దదేదగ్నిం కారీషం వా తుషోద్భవం ।
అహోరాత్రం త్రి రాత్రం వా భవేదగ్ని సహోరసః 43
స్పర్శేనసర్వలోహాని రజితం చకరిష్యతి ।
రక్తేప్యర్ధకృతే కర్మజరాదారిద్ర్య నాశనం. 44
తస్మిన్ వ్యాఘ్రపదీకందే స్వేదయేదర్ధయామతః ।
భావయేత్సప్తవారాంశ్చ రసశ్చైవ పలస్తథా. 45
తచ్చైవ పలమేకంతు క్షిపేద్ధేమపలేబుధః ।
ప్రాప్నోతి భస్మతాం సర్వం పునర్హేమ శతేక్షిపేత్. 46
భస్మతాం యాతి తత్సర్వం శుద్ధహేమ సమప్రభం ।
తద్భస్మతు రసేంద్రేణ పునరర్ధేన మేలయేత్. 47
భవేదగ్ని సహోహ్యేష స్తతస్సిద్ధ రసోభవేత్ ।
విధ్యతేసర్వలోహాని కనకం శోభనంభవేత్. 48
దారిద్ర్యనాశనం సూతం సర్వలోకానుకంపనం ।
పీతస్తు హేమ కారీ స్యాత్ స్వేదితోవ్యాఘ్రకందకే. 49
భావితో వాజిమూత్రేణ పారదీయోమహారసః ।
పలంపలశతే క్షిప్య పునర్హేమ శతేక్షిపేత్. 50
హేమసూతేన తత్సూతే కోటివేధీభవేద్రసః. 50½

టీ. వైక్రాంత విధానమును చెప్పుచున్నాను:- వైక్రాంతము చేజిక్కినచో లోకములో దరిద్రమెక్కడిది? దరిద్రములేదని భావము.

ఆవైక్రాంతములు, శ్వేత - రక్త - పీత - నీల - పారావతప్రభ - మయూర గళప్రభ (నెమలికంఠపురంగుగలది) - మరకతప్రభ - అని 7 విధములుగానున్నవి. 36
వీటిపనులుగూడ నానావిధములుగానున్నవి. వాటిని వివరించుచుంటిని. 37, 38

తెల్లవైక్రాంతమును మెత్తగాపొడిచేసి వ్యాఘ్రీకందము (రససారములో వర్ణింపబడిన రసౌషధి విశేషము) యొక్కగర్భములో నునిచి 3 అహోరాత్రములు దృఢాగ్నితో స్వేదముచేయవలెను.

39

బాగుగా స్విన్నమైన యా వైక్రాంతచూర్ణములో సమభాగము పాదరసమును జేర్చినతోడనే భస్మమగును అనగా దానిని అశ్వమూత్రముతో మర్దించి (లఘు పుటంబిడిన అనుమాట అధ్యాహారము)న బాగుగా భస్మమగును. 40

ఆరీతిని లెస్సగా మృతమైనట్లు తెలుసుకొని అట్టిభస్మ నొకపలమునుగ్రహించి 100 పలముల వెండిలో గలుపవలెను. అదిస్ఫటికమువలె నిర్మలమగుభస్మయగును. 41

దానికి సమముగా పాదరసమును గలిపి అశ్వమూత్రముతో మర్దించినచో రస మందది బాగుగా కలసిపోవును.

42

దానిని అంధమూషలోబెట్టి యేరుపిడకలపొడితోగాని ఊకతోగానీ ఔషధ ప్రమాణమునుపట్టి యొక అహోరాత్రముగాని 3 అహోరాత్రములు గాని పుటంబిడి నచో పాదరసము అగ్నిసహమగును; అనగా నిప్పులయందు యెగిరిబోవక నిలచి యుండును.

అట్టి రసముయొక్క స్పర్శమాత్రమున నే సర్వలోహములు వెండియగును. 43
ఇట్లే ధనముకొరకై రక్త వైక్రాంతముతోగూడ చేయతగిన, జరాదారిద్ర్యములను నశింపజేసెడి క్రియా విశేషములుగలవు.

44

యెట్లనిన:- పూర్వోక్తమైన వ్యాఘ్రీకందమందు (రక్తవైక్రాంతచూర్ణమును వైప్రకారముగ అనుమాట అధ్యాహారము) అర్ధయామమువరకు స్వేదనముజేసి పల ప్రమాణము పాదరసముగలిపి (అవ్యాఘ్రీకందరసముతో అనుమాట అధ్యాహారము) 7 సార్లు భావనజేసి. దానినొక పలమును గ్రహించి యొక పలప్రమాణ స్వర్ణముతో గలిపినచో యది భస్మమగును. దానిని 100 పలముల బంగారముతో గలిపినచో. అదంతయు బంగారు వన్నెగల భస్మమగును.

45 - 46



దానికి రెట్టింపు రసముగలిపినచో అరసమగ్నిసహమైసిద్ధ రసమనబడును. ఈ సిద్ధరసము సర్వలోహములను వేధించి బంగారు జేయును. దారిద్ర్యమును. బోగొట్టి సర్వలోకమునను గ్రహించును. మహారసమగు పీతవర్ణవైక్రాంతముగూడ వ్యాఘ్రీకంద మందు స్వేదము జేయబడి అశ్వమూత్రముతో భావన జేయబడినచో పారదీయమై అనగా రసబంధనాదుల నుపయోగించి స్వర్ణకరణ సమర్థమగును. 47,48

ఎట్లన:- వ్యాఘ్రీకందమందు స్వేదితమైన పీత వైక్రాంత చూర్ణమునకు సమం రసము కలిపి అశ్వమూత్రముతో మర్దించి (లఘు పుటంబిడి అనుమాట అధ్యాహారము.)నచో భస్మమగును. దానికి 100 రెట్లురసమును గలిపి(పుటంబిడిన యదంతయు భస్మమగును.)దానికి 100 రెట్లు బంగారు గలిపి (లఘుపుటంబిడిన యాదంతయు భస్మమగును.) 49,50

ఆస్వర్ణభస్మము సమము రసము గలిపిన (లఘు పుటంబిడిన నయ్యది రసమును బద్ధము జేయును అనుమాట అధ్యాహారము) అట్టిరసము కోటి వేధియగును. 50

## కృష్ణ వైక్రాంతయోగము-ధాతువేధకరము

మూ. కృష్ణ వైక్రాంతకం వక్ష్యే వ్యాఘ్రీకందగతంబుధః 51
అశ్వమూత్రేణ సంస్వేద్య దినమేకం విచక్షణః।
తతః స్విన్నంచ వైక్రాంతం భాగమేకం సమాహరేత్ 52
శుద్ధ సూతస్య భాగైకం మర్దయేత్ ఖల్వమధ్యగం।
తారం దత్వా షడంశేన పునస్తత్రైవ మర్దయేత్ 35
తతసూతసమాయుక్తం పిష్టికాం కారయేద్బుధః।
విధ్యతే సర్వలోహాని స్పర్శ మాత్రేణతారతాం 54

టి. కృష్ణవైక్రాంతమును గూర్చి చెప్పెదను. కృష్ణ వైక్రాంత చూర్ణమును వ్యాఘ్రీకంద గర్భమందుంచి అశ్వమూత్రముతో యొక అహోరత్రము స్వేదము జేసి అట్టిదాని నొక భాగము గ్రహించి శుద్ధ పాదరసము నొక భాగమునందు గలిపి బాగుగా మర్దించి అందు 6 రెట్లు వెండిని గలిపి బాగుగా మర్దించి పిదప రసమును గలిపి పిష్టికనుజేసి (లఘుపుటంబిడి అనుమాట అధ్యాహారము)నచో సర్వలోహములను స్పర్శమాత్రము చేతనే వెండిని జేయును. 51,54

## శ్వేత వైక్రాంతయోగ సిద్ధ రసము - జరా వ్యాధిహరము

మూ. శ్వేత వర్ణంతు వైక్రాంత మమ్లవేతసభావితం।
మర్దితం సప్తవారేణ తేనైవ ద్రవతాం వ్రజేత్ 55
తంద్రవం శుద్ధ సూతంచ మధునా సహ మర్దయేత్।
తేన భక్షిత మాత్రేణ మాసేనైకేన జాయతే
పురుషోనాత్ర సందేహోద్వ్యష్ట వర్షవయాః శుభః 56
56½

టి. శ్వేత వైక్రాంతమును అమ్లవేతసామ్లముతో 7 సార్లు భావనజేసి మర్దించినచో ద్రవించును. అట్టి ద్రవమును-శుద్ధరసమును-గలిపి తేనెతో మర్దించి యొక మాసము రోజులు సేవించినచో పురుషుడు 16 సంవత్సరముల వయస్సు గలవాడగును; యెంతమాత్రము సందియము లేదు. 55, 56½

## తామ్రవర్ణ వైక్రాంతయోగ సిద్ధరసము, జరా వ్యాధిహరము

మూ. తామ్ర వర్ణంచ వైక్రాంతం హింగులేన సమన్వితం।
మర్దితం చామ్ల వర్గేణ హేమాదీనాం మృతిప్రదం
తద్భస్మనా సమం సూతం బంధమాయాతి నాన్యథా। 57
తత్సూతం స్పర్శ మాత్రేణ సర్వలోహాని విధ్యతి 58
వైక్రాంతస్య పలంహ్యేకం హేమ్నః స్యాచ్చ పలంతథా
పారదస్య పలే ద్వేతు ఖల్వే సంస్థాప యేద్బుధః 59
బాల రండారజో మూత్రైః మర్దయెచ్చ విచక్షణః
అథవా ద్వౌ మహౌషధ్యౌ కటుతుంబీంద్రవారుణీ 60
భూధాత్రీ మధుజీ వంత్యౌ వ్యాఘ్రీ చోత్పల శారిబా
అంజనీ చేక్షురా సిద్ధే సర్పాక్షీశర పుంఖకా 61
నాయి తాయినికా వాపి ద్విశృంగ్యుత్తరవారుణీ
యుగళంతుయథాలాభం స్త్రీ మూత్రైః పేషయేద్బుధః 62
నష్టపిష్టంచ శుష్కంచ అంధమూషాయాం నిధాపయేత్ 63



తుషకర్షాగ్నినా భూమౌ నిధాయ స్వేద యేన్మృదు
అహోరాత్రం త్రిరాత్రంవాశోభనం భస్మజాయతే 64
ద్విరక్తికా ప్రమాణేన భక్షయేన్మధు సర్పిషా 65
త్రికటు త్రిఫలా యుక్తం జ్ఞాత్వా చాగ్ని బలాబలం
సర్వం తద్భక్షయెద్యావదజరామరతాం వ్రజేత్ 65

టి. రాగివలె యెర్రగానుండు వైక్రాంతమును ఇంగిలీకముతో గలిపి ఆమ్లవర్గముతో మర్దించినచో నయ్యది హేమాది సర్వధాతువులను జంపును. అట్టి హేమాది భస్మతో సమముగా గలిసిన రసము బద్ధమగును. 57 58

అట్టి రసముయొక్క స్పర్శచే సర్వలోహములున్ను వేధింపబడి రజతముగను స్వర్ణముగను మారును. (యోగ విశేషమును దృష్టాంతము కొరకు జెప్పుచున్నాడు) తామ్రవర్ణవైక్రాంతము వకపలము, బంగారము వకపలము, పాదరసము 2 పలములు, వీటిని ఖల్వములో నునిచిబాలరండయొక్క రజోమూత్రములతోమర్దించవలెను. 59,60

లేక రెండు మహౌషధులుగా ప్రసిద్ధములైన, చేదు ఆనప-చేదుపుచ్చ-నేల ఉశిరిగ-తియ్యమనబాల-వ్యాఘ్రికందము-సుగంధిపాల, నల్లప్రత్తిచెట్టు గొబ్బియ నెడి సిద్ధౌషధులురెండు-సర్పాక్షి, ములువెంపలి-నాయి-తాయినిక-శృంగీద్వయము (ఋషభకము-జీవకము) ఉత్తరవారుణి అనగా ఎటిపుచ్చ వీటిలో రెంటినిగాని యధాలాభముగా ఆంతకధికమైన వాటినిగాని గ్రహించి (పైయౌషధయోగమునకు గలిపి) స్త్రీమూత్రముతో నష్టపిష్టమగువరకు మర్దించి యెండించి అంధమూషలో బెట్టి, భూమిలో పాతిపెట్టి ఉమక-యేరుపిడకల చూర్ణము- వీటియగ్నితో మృదువుగా వకరోజుగాని మూడురోజులుగాని స్వేదము చేసినచో ప్రశస్తమగు భస్మయగును 61, 64

అట్టి భస్మను రెండు గుంజలయెత్తుచొప్పున తేనె - నెయ్యితోగాని, త్రికటుకములతోగాని, త్రిఫలములతోగాని, అగ్నిబలమును గమనించి జరామృత్యువులు నశించువరకు సేవించవలెను. 65 65

## పిష్టికా భస్మసూతకరసము, అజరామకరము, రాజయక్ష్మాది రోగహరము

మూ. పునరస్య ప్రవక్ష్యామి పిష్టికా భస్మసూతకం 66

దేహలోహం భవేద్యేన సర్వామయ వినాశనం
రసోపరసలోహానాం సర్వేషాంచ పృథక్ పృథక్
సత్త్వైర్బీజీ కృతైరన్యైః పిష్టిం కృత్వాసమైస్సమాం
మారయేత్పూర్వ విధినా గర్భయంత్రే తుషాగ్నినా 67

టీ. రసమునకు పిష్టికా భస్మ విధానమును జెప్పెద వినుము. ఇయ్యది దేహ లోహ వేధలను జేయును. సర్వరోగములను హరించును. సమస్తములైన రసములు-ఉపరసములు - లోహములు - వీటికి వేరువేరుగా సత్వములను దీసి వాటిని శాస్త్రోక్త విధానముగా బీజములను జేసి మేలాపకములగు ఇతరవస్తువులతోగూడ రసమునకు సమముగా గలిపి పిష్టినిజేసి పూర్వోక్త విధానముగా గర్భయంత్రమందు తుషాగ్నితో మారణ జేయవలెను. 68

## గర్భయంత్ర విధానము

66, 68

మూ. గర్భయంత్రం ప్రవక్ష్యామి పిష్టికా భస్మకారకం
త్ర్యంగుళా మథ విస్తారే దైర్ఘ్యేణ చతురంగుళాం
మూషాంతు మృణ్మయీం దీర్ఘాంవర్తులం కారయేన్ముఖం 69
వింశభాగా ని లోణస్య. భాగమేకంతు గుగ్గులోః
సుశ్లక్ష్ణం పేషయిత్వాతు తోయందత్వా పునః పునః 70
మూషాలేపం దృఢం బధ్వాలోణార్ధాం మృత్తికాం బుధః
తుషకర్షాగ్నినా భూమౌ నిధాయ స్వేదయేన్మృదు 71
అహోరాత్రం త్రిరాత్రం వా రసేంద్రో భస్మతాం వ్రజేత్
వలీ పలిత నాశంచ కుర్యాద్వా ధాతురంజనం 72
పలమాత్రేణ భుక్తేన జీవేద్వర్ష శతం నరః
అత్యమ్లమతితీక్ష్ణంచ శాకాని పరివర్జయేత్ 73
భోజనం చాపి కుర్వీత పయసా షష్టికౌదనం
త్రిగుణం పరిహారః స్యాత్ వాతాతపవివర్జనం 74
న క్రోధో నచ వైచింతా నకర్తవ్యాః ఋగాదయః 75



సర్వతాద్రికమేణైవ గుంజా మాత్రంతు భక్షయేత్।
యావత్స్యాత్ పలమాత్రంతు అతఊర్ధ్వం నభక్షయేత్ 76
క్రముకం శశినా యుక్తం తాంబూలేన సమన్వితం।
ప్రాతరుద్ధాయ భుంజీత సిద్ధంతు సితకర్మణా 77
ఏవంభస్మ మయాఖ్యాతం అపరంచ ఫలం శృణు।
యస్నాతం భక్ష యెన్నిత్యం క్రియా యోగసమన్వితం 78
సర్వవ్యాధివినిర్ముక్తోహ్యజరామరతాం వ్రజేత్।
కేశాదంతానఖాశ్చైవజాయంతే చపునర్నవాః 79
దివ్యాదృష్టిః ప్రవర్తేత సూతకస్య ప్రభావతః।
రాజయక్ష్మా ప్రణశ్యేత భస్మసూత ప్రభావతః 80

టీ. పిష్టికాభస్మము చేయుటకు ముఖ్యోపకరణమగు గర్భయంత్రమును జెప్పెదను. 3 అంగుళముల వెడల్పు 4 అంగుళములు పొడవుగల మట్టిమూసను పొడవుగను గుండ్రని ముఖముగలదిగను జేయవలెను(మూసనుజేయుటకు) 20 భాగములు లోణము అనగా సున్నము ఒకభాగము గుగ్గిలము. మెత్తనిమన్ను పదిభాగములు వీనిని బాగుగా నీటితో మర్ధించి ఆముద్దతో మూసను కట్టవలెను. 69 71

అట్టిమూసయందు ఔషధమునుంచి భూమిలో పాతిబెట్టి, ఉమక - ఏరు పిడకల చూర్ణము వీటినిప్పుతో ఔషధప్రమాణాన సారముగా వకరోజుగాని 3 రోజులుగాని మృదువుగా స్వేదనముచేయవలెను. మూసయందౌషధము భస్మమగును. (ఇదియె గర్భయంత్రము, యీ యంత్రములో ఔషధము, మాతృగర్భమందు పిండము పాకమునందురీతిని భూగర్భమందు మందాగ్నితో పాకమునందును గాన దీనికీనామము సార్థకమైనది). 72

అట్టి భస్మము ముదితనమును పోగొట్టును. ధాతురంజనజేయును అనగా వేధజేయును వక పలం ప్రమాణము సేవించినచో మనుజుడు 100 సంవత్సరములు జీవించును. 73

దీనిని సేవించు కాలములో మిక్కుటమగు పులుపు - తీక్ష్ణ(ఘాటు)ము గల వస్తువులను శాకము (ఆకుకూర)లను వర్జించవలెను. షష్టికధాన్యపు అన్నమును పాలతో భుజించవలెను. 74

వాతాతపవివర్జనము అనగా గాలి - యెండ వీటిని పరిహరించుట 3 రెట్లు (అపత్యమును అనుమాట అధ్యాహారము) పరిహరించినట్లగును అనగా గాలిని - యెండను ముఖ్యముగా విడువవలెనని భావము. కోపము - విచారము - దుఃఖించుట- మొదలగు మనస్తాపకర క్రియలను విడువవలెను. 75

పైజెప్పిన ఔషధయోగములయందంతటను గుంజాప్రమాణములో సేవించుట కారంభించి క్రమవృద్ధిచేయుచూ సేవించిన ఔషధమొత్తము వక పలప్రమాణమైన తోడనే ఔషధసేవను మానవలెను. 76

శ్వేతక్రియ నుపయోగించు రీతిని చేసిన రసౌషధమును సేవించు కాలములో ప్రతిరోజునను ఉదయకాలమందు పోకచెక్క - పచ్చకర్పూరం - తమలపాకులు వీటిని తినుచుండవలెను. 77

ఇట్లు భస్మవిధానము జెప్పితిని. దీనిఫలము లింకను గలవు. చెప్పెదవినుము. సంస్కారములు - యోగములు - వీటిని లెస్సగాగూడిన రసమును ఎవడు నిత్యము సేవించునో. వాడు సర్వవ్యాధులచే విడువబడి జరామృత్యువులు లేనివాడగును. వానికి వెంట్రుకలు దంతములు - గోళ్ళు ఇవి యూడిపోయి క్రొత్తవి మొలచును. రసప్రభావముచే దివ్యదృష్టికలుగును. రాజయక్ష్మగూడ నశించును. 78 80

## గుల్మహరరసము.

మూ. కాంస్యం చూర్ణీకృతం సూతం పూర్వయోగవిధానతః।
భక్షితంక్రమయోగేన సర్వగుల్మం వ్యపోహతి॥ 81

టీ. కంచు చూర్ణము - రసము - వీటిని పూర్వయోగ ప్రకారముగా గర్భయంత్రములో భస్మముజేసి క్రమయోగముగా సేవించినచో సర్వగుల్మలు హరించును. 81

## హేమరసము, సర్వకుష్ఠహరము.

మూ. చాండాలీ రాక్షసీ వ్యాఘ్రీకుండగోళోద్భ వైరసైః।
బీజం సూతంచవైక్రాంతం మర్దయేత్ ప్రహరద్వయం 82



శుష్కంతు గోళకం కృత్వా అంధమూషాం నిధాపయేత్।
శుష్కాం మూషాం తతః కృత్వా తుషకర్షాగ్నినాపుటేత్ 83
ఏకరాత్రింత్రి రాత్రింవా భస్మస్యాత్ శోభనం పరం।
భస్మరూపోరసశ్చాసౌ సర్వకుష్ఠవినాశనః॥ 84

టీ. చాండాలియను దివ్యౌషధి - రాక్షసి (అనగా తులసి) - వ్యాఘ్రీకందము - నామైకదేశేనామ గ్రహణం అనెడి న్యాయమునుబట్టి కుండ అనగా కుండలయని గ్రహించవలెను; కుండలయనగా ఎర్రదేవకాంచనము - గోళ అనగా దొండతీగె - వీటి రసములతో బీజముగా జేయబడిన బంగారము - పాదరసము - వైక్రాంతము వీటిని రెండు యామములు బాగుగా మర్దించి॥ యుండలుజేసి యెండబెట్టి అంధమూషయందుంచి మూషనుగూడ బాగుగా యెండించి, ఊమక - ఏరుపిడగల చూర్ణము-వీటినిప్పుతో వకరోజుగాని 3 రోజులుగాని ఔషధ ప్రమాణానుసారముగా పుటంబిడినచో ప్రశస్తమగు భస్మయగును. ఈ భస్మరూపమగు రసమే సర్వకుష్ఠులను హరించును. 82 84

## సంకోచగోళకరసము, ప్రథమప్రకారము, ఉదుంబరకుష్ఠహరము.

మూ. పక్త్వా గంధకమధ్యే ఘనపిష్టిం శుల్బపిష్టిమథచైవ।
సంకోచితస్ససూతః ఉపయుక్తో హంతి కుష్ఠాదీన్. 85

టీ. అభ్రకరసములు గలసినపిష్టి, రాగి - రసముకలపినపిష్టి యీరెంటినిగంధకమధ్యను పచనము చేసినచో అందలిరసము సంకోచమునందును, అయ్యది ఉదుంబర కుష్ఠు మొదలగు వ్యాధులను హరించును. 85

## సంకోచగోళకరసము, ద్వితీయప్రకారము.

మూ. అమృతవిషపటోలం నింబపంచాంగయుక్తం త్రిఫలఖదిరసారం
వ్యాధిఘాతం చ తుత్థం । రసపలఘనమేకం గుగ్గులోర్భాగ
యుక్తం జయతి విషవిసర్పం కుష్టరోగాన్ దశాష్ట. 86

టీ. శృంగియనే విషవిశేషము - చేతిపాట్ల - వేపపంచాంగము - త్రిఫలములు - కవిరి - శేల - కఫరి - పాదరసము - అభ్రికము - గుగ్గిలము - వీటిని పలప్రమాణముచొప్పున గ్రహించి చూర్ణించి సేవించినచో విషము విసర్పము - అష్టాదశ కుష్ఠులు ఇవి హరించును. 86

సంకోచగోళకరసము - తృతీయప్రకారము, రక్తవికారహరము.

మూ. పలత్రియం సూతకగంధకస్య పలాన్యథ త్రీణికటుత్రయస్య।
నిక్షిప్యఖల్వే త్రిదినాని ఘృష్టం ఖరాసితా (పా॥ ఖరాశికా)
ర్ద్రార్ద్రక వహ్నితోయైః 87
తం మూకమూషాస్థితగోళకంచ పచేద్దినైకం తుషవహ్ని
యోగాత్ । గుంజాద్వయంరక్త వికారజాలేసంకోచగోళా
ఖ్యరసోఽయముక్తః 88

టీ. పాదరసము - గంధకము - ఇవి 3 పలములు, త్రికటుకములు 3 పలములు) - వీటిని ఖల్వములోనునిచి, ముదుగుదర్భ - నల్లగరికె - (తుంగ ఖరాశిక - గడ్డలు,) అల్లము - పచ్చిధనియాలు - చిత్రమూలము - కురువేరువీటితో అనగా వీటికషాయముతో 3 రోజులు మర్దించి. అంధమూషయందుంచి ఉమకనిప్పుతో వకరోజు పచనముజేసి రెండుగుంజల ప్రమాణము చొప్పున సేవించినచో రక్త వికారము హరించును. ఇయ్యది సంకోచ గోళరసమనబడును. 87 88

సంకోచగోళరసము, చతుర్థప్రకారము, శ్విత్రకుష్టహరము.

మూ. శుద్ధం రసం లోణిక యారనాళె సంమర్ద్యఖల్వే కృతనష్టపిష్టం।
సమానగంధేన చపాత్రిమధ్యే భస్మీభవేత్పాతన యంత్ర
యోగాత్ 89
స్వచ్ఛంపునస్తద్రసమర్దితం తం సగంధకం శుల్బక సంయుతంచ।
సంయోజ్యమూషాంచ తుషాగ్నిపక్వం యావద్భవేద్భ
స్మ తతో గృహీత్వా॥ 90



పిష్ట్వాచతత్ప్రాకణ శుల్బ యుక్తం సనాగరం మాగధికాసనాథం।
గోళీకృతం సూతవరస్తదేవ సంకోచనామేతిజనే ప్రసిద్ధః॥ 91

టీ శుద్ధరసమునకు సమంగా గంధకమును గలిపి లోణికను అనగా సున్నమును గలిపి ఆరనాళముతో మర్దించి నష్టపిష్టియైన పిదప పాతన యంత్రములో పచనముచేసినచో భస్మము యగును. 89

అట్టి భస్మ - గంధకము - పాలతుత్థము - వీటిని ఆరనాళముతో మర్దించి అంధమూషములోపెట్టి ఉమకనిప్పుతో భస్మ మగువరకు పక్వముజేసి దానినిదీసి 90

దానియందు నెలియారము - తామ్రభస్మ - శొంఠి - పిప్పళ్లు - వీటినిజేర్చి మర్దించి కుప్పెగట్టి సేవించిన చోశ్విత్రి కుష్టు (బొల్లి) హరించును" ఇయ్యది సంకోచగోళరసమనబడును. 91

చంద్రప్రభరసము, కాకణకుష్ఠహరము.

మూ. పలత్రియం గంధః సూతకస్య పలాన్యథ త్రీణికటుత్రియస్య।
నిధాయఖల్వె త్రిదినాన్వి ఘృష్టం ఖరాశి కార్ద్రార్ద్రక
వహ్నితోయైః॥ 92
తత్తామ్రచూర్ణం సమసూతయుక్తం పిష్టింపచేద శ్మజ
వహ్నిమధ్యే । చంద్రప్రభోనామరసః ప్రసిద్ధోసంసెవితః
కాకణ కుష్ఠహంతా॥ 93

టీ. రసము - గంధకము - ఇవి 3 పలములు, త్రికటుకములు 3 పలములు, వీటిని ఖల్వమందుంచి తుంగగడ్డలు - అల్లము - పచ్చిధనియాలు - చిత్రమూలము - కురువేరు - వీటికషాయముతో 3 రోజులు మర్దించి 92

దానికి సమర తామ్రపిష్టిని గలిపి పిష్టినిజేసి కాల్చిన సున్నపురాళ్ళమధ్యనుంచి నీళ్లుబోసినచో పచనమగును, అట్లు బాగుగా పచనము చేయబడిన యౌషధను చంద్రప్రభరస మనబడును. దీనిని సేవించినచో కాకణకుష్ఠు హరించును. 93

పర్పటీరసము, బధిర - గజ చర్మకుష్ఠహరము.

మూ. సూతకస్యపలం గ్రాహ్యంతుర్యాం శంసక్తకం విషం।
తత్సమం గంధకం శుల్బచూర్ణం కృత్వావి నిక్షిపేత్॥ 94

కృత్వాకజ్జలికా మాదౌపలం దత్వాచ గంధకం।
ఘృతాభ్యక్తం చతచ్చూర్ణం పచేదాయ సభాజనే॥ 95
యావద్ద్రవత్వమాయాతి తత్ క్షణాత్తం వినిక్షిపేత్ ।
పట్టైవా కదళీపత్రే సిద్ధః పర్పటి కారసః॥ 96

టీ. పాదరసము వకపలము - సక్తుకవిషము పావుపలము - గంధకము వకటింపావు పలము - తామ్రభస్మ వకంటింపావు పలము. 94

వీటిలో ముందుగా రసగంధకములను గలిపి బాగుగానూరి కజ్జలిజేసి పిదప యింకొకపలముగంధకమునున్ను పైజెప్పిన తామ్రభస్మ - సక్తుకవిషము నున్ను జేర్చి బాగుగాచూర్ణించి దానిని నేతితోదడిపి ఇనుపపాత్రయందుంచి, 95

మందాగ్ని చే కరిగించి దానిని వస్త్రమందు గాని అరటియాకు యందుగాని బోసి అప్పడమువలె యగునట్లు వత్తినచో పర్పటిరసము సిద్ధమగును, దీనిని సేవించినచో చెముడు - కుష్టు హరించును. 96

పర్పటీరసము, ద్వితీయ ప్రకారము గజచర్మహరము.

మూ. సూతకస్యపలం గ్రాహ్యంతుర్యాంశం పీతగంధకం । తత్స
మం శుల్బచూర్ణంచ కజ్జలీంకార యేద్బుధః॥ 97
విషస్య పలమేకంచ చతుష్పల మితంబలిం । ఘృతా
భ్యక్తంతుతం కృత్వాపచేదాయ సభాజనే॥ 98
నిక్షిపేత్ కదళీపత్రే పర్పటీ సంజ్ఞకోరసః ।
నశ్యంతి సర్వకుష్ఠాని గజచర్మ విశేషతః॥ 99

టీ. రసము వకపలము - పావుపలము గంధకము - పావుపలము తామ్రభస్మ - వీటిని బాగుగా మర్దించి కజ్జలిజేసి, 97

వత్సనాభి వక పలము గంధకము నాలు పలములు - వీటినిజేర్చి చూర్ణించి నేతితోదడిపి ఇనుపపాత్రలో పచనముజేసి 98

అరటియాకులో బోసి అప్పడమగునట్లు వత్తినచో పర్పటీరసము సిద్ధమగును, ఇయ్యది సర్వకుష్ఠులను హరించును. అందువిశేషముగా గజచర్మ కుష్ఠను హరించును. 99



సూర్యప్రభరసము - పుండరీక కుష్ఠహరము.

మూ. విష్ణుక్రాంతార్క మూలాజల జనితపయాక్షీర జాశంఖ పుష్పీ
గోకర్ణీ దేవదాళీ సదళదళయుతా క్షౌద్ర సంజీవనీచ ।
సర్పాక్షీ మేఘనాదామదముదిత మహానీలికాపెత సంచ
బ్రాహ్మీవీరారుదంతీముని వరమ పరంబ్రహ్మ వృక్ష
స్యసారః॥ 100
ఏతైరవౌష ధైస్సర్వైర్యథాలాభంభిషగ్వరః । రసం
ప్రమర్దయేద్గాఢం ఎతన్నిర్యాస సంయుతం॥ 101
పశ్చాత్సర్వ విశుద్ధం రసప్రమాణాశ్వ గంధకం ద్విగుణం।
కృత్వాంత స్థానిసుతే వహ్నిస్థలోహపాత్రేచ॥ 102
విగళితగాత్రే దద్యాత్ సురసంచర సాచ్చతుర్ధభాగేన ।
కర్పూరాయ సశుల్బం క్షిప్త్వాచూర్ణం సముత్తార్య॥ 103

టీ. విష్ణుక్రాంతము - ఈశ్వరమూల యనెడి వృక్షవిశేషము - జలజనిత పయా అనగా జలజాంబుకా అనగా నేలనేరేడు - క్షీరజ అనగా దధి అనగా శ్రీ వేష్టకము - శంఖపుష్పి - తెల్లదింటెన - డావరడంగి - సదళ = మోదుగతో గూడిన, దళయుతా = అర్ధభాగధికమైన, క్షౌద్రసంజీవనీ= తిత్యమనుబాల (అనగా వకభాగము మోదుగ వకటిన్నర భాగము తియ్యమనుగాల) - సర్పాక్షి - చిరికూర - మదయంతి = బొండుమల్లి - పెద్దనీలి - వేతసము - బ్రహ్మి - పిల్లితెగలు - రుదంతి = అడవిశనగ - ఆవిశి - రావిజిగురు. 100

ఈ ఔషధము లన్నిటితోగాని దొరికినన్ని వాటితోగాని వైద్యుడురసమును గాఢముగా మర్దించి, 101

పిదప పాదరసమునకు 14 రెట్లు శుద్ధగంధకమునుజేర్చి ఇనుపపాత్రలోపోసి పొయిమీద బెట్టి. 102

బాగుగానీరువలె కరిగించి పిదప అందురసమునకు నాల్గవవంతు బోలము -రసకర్పూరము - లోహభస్మ - తామ్రభస్మ - వీటిచూర్ణములను గలిపి బాగుగాకలియబెట్టి దింపి (సేవించినచో పుండరీక కుష్ఠము హరించును అనుమాట అధ్యాహారము) 103

### పంచామృతరసము - మత్స్యజిహ్వాకుష్ఠహరము.

మూ. పూర్వం యానివిశోధితాని చపుటెకాంతాభ్రశుల్బానివై
పక్వాన్యేవహరేచ్చ గంధక సమాన్యేతాని కృత్వాతతః ।
తచ్చూర్ణం సఘృతంచ సాధితరసం శాస్త్రక్రమాద్వై
భిషక్ తస్మింశ్చ స్థిరమానసేన సహసా క్వాథేసుతప్తె
క్షిపేత్ ॥ 104

పూర్వమందు చెప్పినరీతిన శుద్ధి - మారణము - చేయబడిన, కాంతము - అభ్రకము తామ్రము - ఇవి సమభాగములు, వీటికన్నిటికి సమంగా శుద్ధగంధకము గ్రహించి వీటినన్నిటిని బాగుగాచూర్ణించి అందు శాస్త్రవిధానముగా సాధించిన రసభస్మ వకపాలుగలిపి నేతితోదడిపి ముందుచెప్పబోవు రీతిని బాగుగాసిద్ధమైన తచ్ఛబ్దనిర్దిష్టమగు కషాయములో కలిపి గుడపాకాది విధానముల నొందించి (సేవించినచో మత్స్యజ (ఋష్య) (జిహ్వాకుష్ఠము హరించును.) 104

### పూర్వ శ్లోకమందలి తచ్ఛబ్ద నిర్దిష్టక్వాథము.

మూ. పంచామృత మూలైనచ దశమూలై నాష్టవర్గమూలైన ।
మధుసంజీవని మార్కవ విదారిమూలైన చక్వాథః ॥ 105

టీ. పంచామృత క్వాథమున కుపయుక్తములగు మూలములు - దశమూలములు - అష్టవర్గమూలములు - తియ్యమనుబాల - గుంటగలగర - నేలగుమ్ముడు - వీటికషాయము, దీనిపైశ్లోకములో తచ్ఛబ్దముచే నిర్దిష్టమగుటచే తచ్ఛబ్దనిర్దిష్ట క్వాథమనబడును. 105

### పంచామృత క్వాథము.

మూ. గుడూచీ హస్తికర్ణీచము శలీముండికాతథా । శతావరీతి
పంచా ఽఽ సాంక్వాథః పంచామృతోమతః ॥ 106

టీ. తిప్పతీగ - హస్తికర్ణియనెడి మోదుగభేదము - నేలతాటిగడ్డ - బోడసరము - పిల్లితెగలు - వీటికషాయము పంచామృత క్వాథమన బడును. 106



### అష్టవర్గ క్వాథము.

మూ. ఋషభక జీవకయుక్తం మెదాయుగ్మంచ ఋద్ధివృద్ధీచ ।
కాకోలీద్వయ సహితం క్వాథః కథితోఽష్ట వర్గస్య ॥ 107

టీ. ఋషభకము-జీవకము - మెద - మహామెద-ఋద్ధి - వృద్ధి- కాకోలి-క్షీరకాకోలి - వీటికషాయము అష్టవర్గక్వాథ మనబడును. 107

### దశమూల క్వాథము.

మూ. శ్రీపర్ణినీచ బృహతీచ వసంతదూతీ వ్యాఘ్రీచ టెంటు
కరణీ వంశాలపర్ణీ । బిల్వంచ గోక్షుర సమేత సుపృశ్ని
పర్ణీత్యా సాంశృతాంబు కథితో దశమూల సంజ్ఞః ॥ 108

టీ. పెగ్గుమ్ముడు - పెద్దములక కలిగొట్టు - వాకుడు - దుందిలము - రణీ అనగా అరణి అనగా నెల్లిచెట్టు - మయ్యాకుపొన్న - మారేడు - పల్లేరు - కోలపొన్న - వీటికషాయము దశమూల క్వాథమనబడును 108

### క్వాథరచనా విధానము.

మూ. జ్వాలనస్థం తత్సర్వం శనైశ్శనైరెవ పచనీయం । ప్రభాత
తశ్చారంభిత మస్తంయాతెదివాకరె యావత్ ॥ 109
పాకావసాన సమయం జ్ఞాత్వాతత్రైవ చిత్రకంశృంగీ ।
త్రికటుకచూర్ణంచ తథారసమానం తద్వినిక్షిపేత్ప్రాజ్ఞః ॥ 110
గుడపాక తుల్యపాకె వహ్నిస్తైతా న్యౌషధానివైద్యః ।
ఉత్తారణీయ మగ్నెర్భూమావసం స్థాపనీయంచ ॥ 111

టీ. పైజెప్పిన పంచామృత మూలాది ద్రవ్యములను నీటితోగూడ యొకపెద్ద భాండమునందువైచి ఉదయమునుండి సాయంకాలము వరకు మందాగ్నిచె పక్వము జేయుచూ, 109

పాకావసానమును గుర్తించి అనగా బెల్లపు పాకమువంటి పాకము రావేగమే అందు చిత్రమూలము - కర్కాటక శృంగి - త్రికటుకచూర్ణము - వీటిని రసౌషధ

ప్రమాణములో గ్రహించి చూర్ణించి కలిపి పిదప పొయ్యిమీదనుండి భాండమును దింపి 15 రోజులు వరకు భూమియందు పాతిబెట్టి (పిదప సేవించవలెను.) 110-111

పంచామృత రసము, కుష్ఠాదిసర్వరోగహరము; దీర్ఘాయుష్కరము.

మూ. మృతరస పలమేకం సత్వమేకం గుడూచ్యాః త్రికటుక పల
యుగ్మం రక్తచిత్రస్యచైవ। త్రిఫలపుర కటూకీనేత్ర
సంఖ్యాపలాని ఇతిమిళిత సమస్తం సారసూతంచ షష్ఠ్యా॥ 112
ఘృతమధుసిత మిశ్రింమర్దితం చైకరాత్రం ప్రతిదిన
మిహఖాదేన్మాష కానాందశైవ। హరతి వివిధరోగాన్
రాజరోగంచ పాండుం హృదయ జఠర శూలం శ్వాస
కాసాగ్ని మాంద్యం॥ 113
శిరసిజ గుదరోగార్శాంసి గుల్మోదరాణి హరతి కిలచి
రోత్థాన్యాసు కుష్ఠాదికాని। వలిపలిత వినాశో వజ్రి
కాయో బలిష్ఠః రవిశశి సమకాలం ఆయురాప్నోతి
విద్వాన్॥ 114

టీ. మృతమైన రసభస్మ పకపలము - తిప్పసత్తు పకపలము - త్రికటుకములు - యెర్రచిత్రమూలము - త్రిపలములు - పుర అనగా గుగ్గిలము - కటూకీ అనగా కటుకరోహిణి; ఇవిరెండేశిపలములు - యివన్నియు గలసి ఆరవ వంతు సారసూతము అనగా శ్రేష్ఠమైన రసౌషధము యగును. 112

అనగా ఇందు కలపవలసిన నెయ్యి - తేనె - పంచదార - యనునవి పైజెప్పిన సారసూతము కంటె 5 రెట్లుండవలెనని భావము. అట్లుఘృతాదులతో గలసిన ఔషధమును వకరోజు మర్దించి దినమునకు 10 మాషముల యెత్తుచొప్పున సేవించినచో రాజయక్ష్మ - పాండు హృదయశూల - కడుపునొప్పి - శ్వాస - కాస - అగ్నిమాంద్యము. 113

శిరోరోగము - గుదరోగము - అర్శస్సు - గుల్మ - ఉదరరోగము - కుష్ఠులు - జరారోగము - ఇవియన్నియు నశించును. దీనిని సేవించువాడు వజ్రకాయుడు - బలాఢ్యుడు - చిరాయుష్మంతుడు అగును. 114



## లంకేశ్వరరసము - శతారు కుష్ఠహరము.

మూ. గంధకాభ్రక శుల్బంచ తాళకంశైలజ ద్రవః॥ ఏతైస్స
మాంశమాదాయ అమ్లవర్గేణ మర్దయేత్॥ 115
అమ్లవేత ససంయుక్తం మధ్వాజ్యేన విమిశ్రితం। మర్ది
తంత్రి దినం యావత్ గరందత్వాష్ట మాంశతః॥ 116
గుంజాయుగ్మ ప్రమాణేన తతోబధ్వాదృఢాం వటీం (సేవేతేతి
శేషః) ఏషలం కేశ్వరోనామ శతార్వభిధకుష్ఠహా॥ 117

టీ. గంధకము - అభ్రకము - తామ్రభస్మ - తాళకము - శిలాజతు - ఇవన్నియు సమభాగములు, వీటికన్నిటికి సమం (రసభస్మ-) వీటిని గ్రహించి అమ్లవర్ణముతో మర్దించి, 115

పిదప అమ్లవేతసము - తేనె - నెయ్యి వీటినన్నిటినిన్నీ యెనిమిదవవంతు విషమునున్ను గలిపి 3 రోజులు మర్దించి, 116

రెండుగుంజల ప్రమాణములో మాత్రలుగట్టి సేవించినచో శతారుకుష్ఠము నశించును. ఇది లంకేశ్వర రసమనబడును. 117

## మాణిక్య ఖండరసము - ఏకకుష్ఠహరము.

మూ. తీక్ష్ణకాంతా భ్రమాక్షీకం గంధకంచ సమాంశతః॥
ద్విగుణం సూతకం తత్రదశాంశం సక్తుకం విషం॥ 118
సర్వం సమ్మర్దయేద్గాఢం శతమూలీ రసేనచ। మంజిష్ఠాది
కషాయేణ మహాసంజ్ఞేన తత్పునః॥ 119
పక్వమూషాయాం నిధాయాథ అంధయేత్సుదృఢంబుధః।
నిక్షిపేచ్ఛర్కరాయంత్రే శనైర్మృద్వగ్ని నాపచేత్॥ 120
భస్మీభవతి తత్సూతం కృష్ణమాణిక్య సన్నిభం। స్వాంగ
శీతలతాంయాతే సముత్తార్య ప్రయత్నతః॥ 121
నామ్నా మాణిక్య ఖండోయమేక సంజ్ఞకకుష్ఠహా॥ 121½

టీ, ఉక్కుభస్మ - కాంతభస్మ - అభ్రకభస్మ - మాక్షికభస్మ - ఇవిసమ భాగములు వీనికిరెట్టింపు గంధకము - గంధకతుల్యము గారసము - పదవవంతు సక్తు కవిషము. 118

వీటినన్నిటిని పిల్లితెగల రసముతోను, మహామంజిష్ఠాది కషాయముతోను బాగుగామర్దించి,

దానిని పక్వములోబెట్టి మూతమూసి గట్టిగా చీలజేసి శర్కరాయంత్రము(వాలుకాయంత్రమున ఇసుకకు మారుగా గులకరాళ్ళను బోసిన యంత్రము) నబెట్టి మందాగ్నితో పాకముచేసినచో, 120

నీలమాణిక్యముతో తుల్యమగు కాంతిగలిగిన భస్మమగును, దానిని సాంగశీతమందు దీసి, 121

సేవించినచో ఏకకుష్టరోగము నశించును. ఇయ్యది మాణిక్య ఖండరస మనబడును. 121½

## కుష్టేశ్వర రసము, చర్మకుష్ఠహరము.

మూ. సూతంతాప్యోద్భవం గంధం శైలజం సక్తుకం విషం॥ 122
ఏకీకృత్వాసమాంశేన ఖల్వంతీక్ష్ణ మనోరజః । కాక
మాచ్యాశ్చ కర్కోటీసుర దాళ్యోరసేనచ॥ 123
మర్దయే త్త్రిదినం యావదంధ మూషాగతంపుటెత్ ।
ఎకరాత్రంత్రి రాత్రం వాయావద్భస్మత్వ మాగతం॥ 124
రసఃకుష్ఠేశ్వరోనామ చర్మకుష్ఠహరోమతః॥ 124½

టీ. రసము - మాక్షికభస్మ - గంధకము - శిలాజతు - సక్తువిషము 122

తామ్రభస్మ - ఉక్కుభస్మ - లోహభస్మ - వీటినేకముజేసి, కాచి చెట్టుగొడ్డు ఆగాకర - డావరడంగి - వీటిరసతో 123

మూడురోజులు మర్దించి అంధమూషములో బెట్టి, ఉమక - ఏరుపిడకల చూర్ణము - వీటిని నిప్పుతో వకరోజు గాని మూడురోజులుగాని ఔషధము భస్మయగువరకు పుటంబిడి సేవించినచో 124

చర్మకుష్ఠును హరించును. ఇయ్యది కుష్ఠేశ్వర రసమనబడును. 114½



## ప్రతాప లంకేశ్వర రసము అష్టాదశ కుష్ఠహరము.

మూ. శివశుక్రసుటంకణ గంధఃజః శుల్బాయస కుష్ఠసమాగధికం।
కనకస్వరసెనదినం మృ॰తం అష్టాదశకుష్ఠహరంకథితం॥ 125½

టీ॥ రసము - వెలిగారము - గంధకము - తామ్రభస్మ - లోహభస్మ-చంగల్వకోష్టు - పిప్పళ్లు - వీటిని ఉమ్మెత్తరసముతో మర్దించి సేవించినచో అష్టాదశకుష్టులు హరించును 15½

## సర్వకుష్ఠహరలేపము ప్రథమ ప్రకారము.

మూ. ఊర్ధ్వయోని గతంకుష్ఠం దగ్ధశంఖం నిశాద్వయం ।
అసనస్యకృతం కల్కంయోజయెత్తాలకంరసం ॥
అమృతా కందచూర్ణంతు శిలాజతు సమాక్షికం ॥ 127
కాంతమధ్వాజ్య సహితం సర్వకుష్ఠేషులెపనం॥

టీ. ఊర్ధ్వమనగా బంగారము, దానికి యోనియనగా "హేమ్నో యోని స్తీక్ష్ణ" అని చెప్పుటచే ఉక్కు, దానిని బొందిన అనగా ఉక్కుపాత్రయం దుంచబడిన చంగల్వ కోష్టు - కాల్చిన శంఖము - పసపు - మ్రాని పసపు - పచ్చమద్ది పట్ట యొక్క కల్కము - తాళకము - రసము - తిప్పతీగ దుంప చూర్ణము - శిలాజతు- మాక్షికభస్మ ॥ 27

కాంతభస్మ - తేనె - నెయ్యి కటిసమూహము అనగా ఉక్కుపాత్రలో యీ పై వస్తువులను జేర్చియుంచి లేపము చేసినచో సర్వకుష్ఠులు హరించును.

## సర్వకుష్ఠహర లేపము. ద్వితీయ ప్రకారము.

మూ. సూతకం శంఖచూర్ణంతు రజన్యుత్తరవారుణీ ॥ 1.8
క్షీరిణీప్రపునాడశ్చ మేఘనాదోము నిస్తథా ।
స్త్రీపయః క్షౌద్రసహితం గోమూత్రే కాంజికేథవా ॥ 129
ఏకత్రమర్దయి త్వాతు సర్వంతేన ప్రలేపయేత్ ।
దమూ్రకిటి భకుష్ఠాని మండలాని విచర్చికాః॥ 130
నిత్యం సంమర్దనాత్కండూర్వినశ్యతినసంశయః॥

టీ. పాదరసము - కాల్చిన శంఖచూర్ణము - పసపు - ఏటి పుచ్చ - బలర క్కసి (పిచ్చి కుసుమ) - తంటిపు మొక్క - చిత్రికూర - అవిశి - చనుబాలు - తేనె వీటిని గోమూత్రముతోగాని కాంజికముతోగాని, 129

మర్దించి లేపనము జేసినచో దద్రు-కిటిభకుష్ఠు-మండలకుష్ఠు-విచర్చికం. 130 మొదలగు రోగములు హరించును. నిత్యము మర్దించుచుండవలెను. తీట హరించును.

## సర్వకుష్ఠ హరలేపము, తృతీయప్రకారము.

మూ. మయూర మోక్షకక్షారాద్వేని శకటు కత్రియుం ॥ 131
క్షారంచటం కణక్షారం శుల్బచూర్ణంతు సూతకం ।
ఏకీకృత్వాచసం మర్ద్య మేష శృంగీ రసేనచ॥ 132
దద్రూకిటి భసిధ్మాని నాశమాయాంతి లేపనాత్ ॥

టీ. ఉత్తరేణి - మొక్కపుచెట్టు - వీటిక్షారములు - పసుపు మ్రానిపసుపు- శొంఠి - పిప్పలి - మిరియాలు - 131 యవక్షారము వెలియారము - రాగిచూర్ణము- పాదరసము వీటిని ఒద్దిరసముతో మర్దించి లేపనముచేసినచో దద్రు - కిటిభ - సిధ్మ రోగములు హరించును.
131 132

## సర్వకుష్ఠహరలేపము, చతుర్థప్రకారము.

మూ. తుంబురుస్సర్ష పాఃకుష్ట మశ్వగంధా చచిత్రకం ॥ 133
పటోలంపిచుమందశ్చ దేవదారు కుశేరకః ।
సురసా సైంధవం రాస్నాచోరకం శారిబావచా ॥ 134
హరితాలం శిలాచైవ హరిద్రేద్వే నిదిగ్ధికా ।
ఏతానితత్రిపిష్టాని కుష్ఠేషూద్వర్తనంపరం ॥ 135
పామాకటిభసిధ్మాని శూలారూంషి విచర్చికాః ।
కపాలకుష్ఠం దద్రుంచకుష్ఠం యచ్చ విషోద్భవం । 136
యూగెనానేనశామ్యంతి కుష్ఠానివివిధానిచ ॥



టీ. తుంబుర్లు - ఆవాలు - చంగల్వకోష్టు - పెన్నేరు - చిత్రమూలము చేతిపొట్ల - వేప దేవదారు - గగ్గెర - తులసి - సైంధవలవణము - రాస్న - నల్ల కచోరములు - సుగంధిపాల వస తాళకము - మణిశిల - పసపు - మ్రానిపసపు - వాకుడు - వీటి నన్నిటిని మజ్జిగతో నూరి నలుగుపెట్టినచో పామ - కిటిభము సిధ్మ - శూల - కురుపులు - విచర్చిక - కపాలకుష్ఠు - దద్రుకుష్ఠు - విషజనిత కుష్ఠు ఇంకా ఇతరములైన నానావిధకుష్ఠములు ఇవన్నియు హరించును.
133 134 135 136

## సిధ్మకుష్ఠహరలేపము

మూ॥ గంధాశ్మపిష్టికాక్షారం మూలకార్ద్రకమర్దితం । 137
రసేనసహాలేపేన సిధ్మకుష్ఠహరంపరం ॥

టీ. గంధక - పాదరసములను పిష్టిగానూరి అందు యవక్షారమును జేర్చి ముల్లంగి - అల్లము - వీటిరసముతో మర్దించి లేపనముజేసినచో సిధ్మకుష్ఠు హరించును. 137

## పామా - విచ్చరికా - దద్రుహరలేపము

మూ॥ పామావిచర్చికాందద్రుంరస గంధకపిష్టికా । 138
పాచితాకటుతైలేన లేపనాదేవనాశయేత్ ॥

టీ. రసగంధకముల పిష్టిని ఆవనూనెలో పాచనముజేసి లేపనముజేసినచో పామ - విచర్చిక - దద్రు - ఇవి హరించును.

## సంకోచపిష్టికారసము ప్రసూతివాత - కుష్ఠహరము

మూ॥ శుద్ధసూతపలాన్యష్టౌ శుద్ధతామ్రపలద్వయం । 139
ఖల్వేసంఘర్షయిత్వాతుకార యేత్పిష్టికాంబుధః ।
గంధకస్యపలెద్వేతుకటుతైలెనపాచయేత్ । 140
తన్మధ్యేపిష్టికాపాచ్యాభిషజాయత్రిపూర్వకం ।
తతఉద్ధృత్యయత్నేన యథానవ్రజతేరసః ॥ 141
తతోయోజ్యానిషైద్యేన భైషజ్యానిశుభానివై ।

కటుత్రియంవచా ముస్తావిడంగంచిత్రకం విషం॥
సమభాగానిచైతాని పథ్యాచత్రిగుణావిషాత్ । 142
మధునామర్దయిత్వాతు గుటికాః కారయేద్భిషక్ ॥
గుంజాగుంజార్ధమాత్రావా ఏకైకాంభక్షయేద్బుధః । 143
జ్ఞాత్వాబలాబలం సత్వం ద్వేద్వేవాదాపయేద్బుధః ॥
గుటికాసప్త పర్యంతం యథా యోగేనదీయతే। 144
ప్రసూతివాతరోగఘ్నినామ్నా సంకోచపిష్టికా ॥
అన్యేయేవాతజారోగాత్రాన్ కుష్టాంశ్చవ్యపోహతి ॥ 145

టీ. శుద్ధరసము 8 పలములు - తామ్రము 2 పలములు వీటిని ఖల్వములో బాగుగా మర్దించి పిష్టినిజేసి, రెండుపలముల గంధకమును ఆవనూనెలో జేయుచూ అందుపైపిష్టినిబెట్టి బహుజాగరూకతతో అనగా పిష్టియందలి రసముపైకి పోకుండునట్లు పాచనముజేసి పిదప యందుండి పిష్టిని నేర్పుగా విడదీసి దానికి త్రికటుకములు - వస - తుంగముస్తలు వాయువిండగము చిత్రమూలము - వత్సనాభి ఇవన్నియు సమభాగములు, కరక్కాయ 3భాగములు వీటినన్నిటికిని తేనెతో మర్దించి గుంజా ప్రమాణమునగాని అర్ధగుంజా ప్రమాణమునగాని మాత్రలనుజేసి పూటకు యొక్కొక మాత్ర చొప్పునగాని రోగిబలమును రోగబలమును గమనించి రెండేసిమాత్రల చొప్పునగాని సేవింపచేయవలెను ఇట్లు యేడుమాత్రలగువరకు ఔషధప్రమాణమును పెంపుచేయుచూ రోగోపయుక్తముగ యోగము ననుసరించి సేవింపజేసినచో సూతికావాతమును హరించును. యీమందు సంకోచిపిష్టిక యనబడును ఇయ్యది ఇతరవాతరోగములనున్ను కుష్టు రోగములనున్ను గూడ హరించును.

14) 141 142 143 144 145

ఘనసంకోచరసము పిత్తకుష్ఠహరము

మూ॥ ఘనస్యపిష్టికాకార్యా షుల్బస్యాపృథగావుభౌ ॥
గంధకాంతస్థితాపాచ్యా సర్పిషాసంయుతం యథా । 146
పంచాంగం నింబవృక్షస్య విడంగంచిత్రకంతథా ॥
కటుత్రియంవచా ముస్తావ్యాధిఘాతం తథైవచ । 147
సమభాగానిచైతాని పథ్యాచత్రిగుణాభవేత్ ॥ 148



అజామూత్రేణ సంపిష్య గుటికాః కారయేద్బుధః ।
పంచగుంజా ప్రమాణేనదేయైకా పిత్తకుష్ఠహా ॥ 149
సబలెద్వెప్రదాలిద్వ్యేకేణేచార్ధాప్రదీయతే ।
ఏకవింశద్దినైరేవపిత్తకుష్ఠం వినాశయేత్ ॥ 150

టీ. అభ్రకము - రసముగాని లేక తామ్రము రసముగాని కలిపి పష్టికనుజేసి దానిని, నేతితో కలిపి కరిగించిన గంధకద్రవములో మధ్యనుంచి పచనముజేసి దానికి నింబపంచాంగము - వాయువిడంగములు - చిత్రమూలము త్రికటుకములు - వస - తుంగముస్తలు - కేలగుంజ - వీటిని సమభాగములుగను కరక్కాయను 3 భాగములుగను గలిపి మేక మూత్రముతో నూరి 5 గుంజల ప్రమాణములో మాత్రలనుజేసి మధ్యబలునకు పూటకు వకమాత్ర చొప్పునను అధికబలునకు 2 మాత్రలు చొప్పునను హీనబలునకు అర్ధమాత్రచొప్పునను సేవింపజేసినచో 21 రోజులకు పిత్తకుష్ఠము హరించును.

14; 147 148 149 150

కనకసంకోచరసము, శ్లేష్మకుష్ఠహరము.

మూ. కనక గగన శుల్బైఃపిష్టికాంకారయిత్వా బలిభవరజసా
సాతైల యోగేనపాచ్యా ।
త్రికటుకఘనవహ్నిత్వగ్విడంగం విషంచ
సమఘృత విషమానాత్ త్రైగుణాస్యాచ్ఛివాచ ॥ 151
అజసలిలసు యోగాత్ ఘర్షయిత్వా నిబద్ధా
రుధిర వికృతి రోగే గుంజమానాగుటీయం।
హరతికృమి వివృద్ధాహ్యే కతఃపంచయావత్
కఫవికృతి సముత్థం శ్లేష్మజంహంతికుష్ఠం ॥ 152

టీ. బంగారము - అభ్రకము - రాగి - వీటితో రసమును కలిపి పిష్టికనుజేసి దానిని తైలముతోగూడిన గంధకమునందు పాచనముజేసి దానికి, కటుత్రయము - తుంగముస్తలు - చిత్రమూలము - లవంగపట్ట - వాయువిడంగములు - వత్సనాభి - శొయ్య - వీటిని సమభాగములుగాను కరక్కాయను 3 భాగములుగాను చేర్చి మేక మూత్రముతో బాగుగా మర్దించి గుంజ ప్రమాణము మాత్రలుగట్టి పూటకు వకటి

నుండి 5 వరకు క్రమముగా పెంపుజేయుచూ సేవించినచో రక్తజ - కఫజ - రోగములు, శ్లేష్మజ కుష్ఠరోగము హరించును. 151 152

గగనాద్యరసము, సన్నిపాతకుష్ఠహరము.

మూ. గగన కనకతామ్రం శాణమాత్రంచ ధృత్వారస
వరకృతపిష్టిం పారభాంతే విపక్త్వా।
సమయుతకృతమేభిస్తాలకం బోలతాప్యం విషమ
నలసుపావాశృంగికా సింధువారం ॥ 153
సురభిమధుక సింధుష్టం కణాక్షార నంద్యాకలశి
పిచు విశాలాశృంగ బెరామ్లవేతం।
లఘుబదరఫలాభాఛాయ యాశుష్క గోళీహార
తిసకలజాతం సన్నిపాతంచ కుష్ఠం। 154

టీ. అభ్రకము - బంగారము - తామ్రము - వీటిని శాణ ప్రమాణము చొప్పున గ్రహించి అందు రసమును గలిపి పిష్టిజేసి దానిని గోమూత్రములో పాచనముజేసి దానికి సమభాగములుగా తాళకము - గో, ము- మాక్షికభస్మ - వత్సనాభి - చిత్రమూలము - సుపావము అనగా పావకము అనగా ఎర్రచిత్రమూలము కర్కాటకశృంగి - వావిలి అంగుగుజిగురు - యష్టిమధుకము - సైంధవలవణము - పెల్చిన వెలియారము - గొడ్డు ఆగాకరగుంప - నక్కతోకపొన్న - బూరుగబంక - ఏటిపుచ్చ - అల్లము - పుల్లప్రచ్చలి - వీటిని జేర్చి మర్దించి చిన్న రేగుపండ్లవలె మాత్రలుజేసి నీడ నెండించి సేవించినచో సర్వలక్షణములతోగూడిన సన్నిపాతకుష్ఠు హరించును. 153 154

తీక్ష్ణముఖరసము అర్శోరోగహరము

మూ॥ హింగం పీతవరాటకార్క- మిళితం సూతేంద్రగోళీకృతం
మండూరంగగనం సురాయసరజ స్తాపీరుహంగంధకం।
కౌమారీద్రవమర్దితం సువిధినా పక్వంతుషాగ్నౌ తతో
భస్మేదం ప్రవదంతి సూతనిపుణాదు ర్నామరోగాపహం॥ 155



టీ. ఎర్రయిత్తడిభస్మ - పచ్చగవ్వలభస్మ - తామ్రభస్మ - రసము - మండూరము - అభ్రకభస్మ - కాంతభస్మ - మాక్షికభస్మ గంధకము - వీటిని కలబందరసముతో బాగుగా మర్దించి తుషాగ్నియందు (ఊకనిప్పునందు) 3 దినములు పక్వముజేసినచో భస్మయగును. ఇయ్యది అర్శోరోగమును హరించును. 155

ఘనగర్భరసము - భగందరహరము

మూ. మనశ్శిలాతాలక మంబరం వరం పీతాంబరం తీక్ష్ణరజశ్చ
కుంజరం। తాపీరుహంకాంతర జోరసేన కుమారివంధ్యా
సురవాళిజేన॥ 156
ఘృష్టం ముషాస్థం కరిషానలేన పుటేనదగ్ధం వరభస్మ
భూయాత్। తద్భస్మసూతంచగు దామయేషు భగందరే
చాపిహితం వదంతి॥ 157

టీ. మణిల-తాళకము-కృష్ణాభ్రకభస్మ-పీతాభ్రకభస్మ ఉక్కుభస్మ నాగభస్మ-మాక్షికభస్మ కాంతభస్మ-రసము-వీటిని, కలబంద-గొడ్డుఆగాకర-డావరడంగి వీటిరసములతో మర్దించి మూసలోబెట్టి ఏరుపిడకలతోపుటంబిడినచో శ్రేష్ఠమగుభస్మయగును. ఇయ్యది సమస్తగుదరోగములను విశేషముగా భగందరరోగమును హరించును. 156 157

సంకోచభస్మ సూతకరసము - పాండురోగహరము.

మూ. తారంతామ్రసు హేమ సూతక సమంకృత్వాపృథగ్గోలకంతా
ప్యంతుత్థక కాంతమభ్రకరజః వైక్రాంతమెభిర్యుతం।
దత్వాఖల్వతలెసుమర్దితర సెవ్యాఘ్రీసువర్షాభువోః
నాగిన్యోః ఘననాదజేనమతిమాన్ కృత్వాపునర్గోళకం। 158
తత్పక్వంబదరీరసేన సహసాయత్నేన తచ్చాలయేత్
యావద్భస్మభవేత్ విపచ్య చతతశ్చుల్యాస్సముత్తారయేత్।
తస్మాత్తద్దశమాంశ సక్తుకవిషంగంధాశ్మ

చూర్ణాన్వితంఘృష్టంలుంగరసేనవేత
సయుతంతత్పాండురోగాపహం । 159

టీ. వెండిభస్మ - తామ్రభస్మ స్వర్ణభస్మ రసభస్మ వీటిని బాగుగా మర్దించి అందు మాక్షికభస్మ - మైలతుత్తకభస్మ - కాంతభస్మ - అభ్రకభస్మ - వైక్రాంత భస్మ - వీటిని చేర్చి ఖల్వమునందుంచి వాకుడు - గలిజేరు నాగదంతి - తమలపాకుల చిరి - వీటిరసములతో బాగుగా మర్దించి ఆముద్దను రేగాకుల రసముతో కలిపి కలియబెట్టుచూ యుడికించి చూర్ణముగు సమయమున పొయ్యినుండి దింపి ఆచూర్ణము నకు పదపవంతు సక్తుకవిషమునున్న గంధకమునున్న చేర్చి మాదీఫలరసము - వేప పండ్లరసము వీటితో బాగుగా మర్దించి సేవించినచో పాండురోగముహరించును.
158 159

## శుల్బపిష్టికారసము – హిక్కా-శ్వాసహారము

మూ॥ దేవదాళీరసేఘృష్టాం శుద్ధశుల్బస్యపిష్టికాం ।
గంధాశ్మచూర్ణసంయుక్తా మత్యుగ్రాంకామలాంజయేత్ ॥ 160

టీ. దావరడంగి రసముతో తామ్ర - రసములను బాగుగానూరి గంధకమును చేర్చి సేవించినచో తీవ్రమైన కామలరోగము హరించును.
160

## కాంతపిష్టిరసము – హలీమకహారము

మూ॥ హలీమకే ప్రయోక్తవ్యాశుద్ధకాంతస్యపిష్టికా ।
తీక్ష్ణగంధరజోపేతా యుక్త్యాహంతిహలీమకం ॥ 161

టీ. రసము - కాంతము - తీక్ష్ణము - గంధకము- వీటిని పిష్టి చేసి యుక్తిగా సేవించినచో హలీమకరోగము హరించును.
161

## గంధకపిష్టిరసము – హిక్కారోగహారము

మూ॥ గంధకేన సమాయుక్తాంకృత్వాసూతస్యపిష్టికాం ।
యుక్త్యాచతామ్రపత్రేణ హిక్కాంపంచవిధాంజయేత్ ॥ 162

టీ. శుద్ధిచేసిన తామ్రపత్రములతో గలిపిన రసగంధకపిష్టి పంచవిధహిక్కలను జయించును.
162



## కాసమర్దినీగుటికా పంచవిధకాసహారము

మూ. అభ్రకం హారబీజంచతీక్ష్ణంశుల్బసమన్వితం ।
కాసమర్దరసేఘృష్టం త్రిఫలాఽగస్తి జేరసే ॥ 163
అమ్లవేతస సంయుక్తా బద్ధాసా సుదృఢావటీ ।
కాసమర్దిని సంజ్ఞేయంకాసం పంచవిధం జయేత్ ॥ 164

టీ. అభ్రకభస్మ - పాదరసము ఉక్కు భస్మ - తామ్రభస్మ - వీటినికసివెంద్రాకు రసము - త్రిఫల కషాయము - అవిశాకు రసము.

పేము పండ్ల రసము - వీటితో ప్రత్యేకముగా బాగుగా మర్దించి గుటికలు జేసి సేవించినచో పంచవిధకాసలు హరించును. ఇయ్యది కాసమర్దినిగుటిక యనబడును.
163, 164

## తృష్ణాచ్ఛర్ది హారసము

మూ. గంధపిష్టి సమాయుక్తంతాలం తాప్యంచ గంధకం ।
యుక్త్యా భస్మత్వమానీతం తృష్ణాచ్ఛర్ది నివారకం ॥ 165

టీ. రసగంధక పిష్టితో తాళకము-మాక్షికభస్మ - గంధకము - వీటిని జేర్చి యుక్తిగా అనగా యందలి; రస-తాళకములు యెగిరిపోకుండునట్లుగా భస్మంజేసి సేవించినచో; దప్పి-వాంతి ఇవి హరించును.
165

## శుల్బపిష్టిరసము, మూత్రకృఛ్రహారము

మూ. శతావరీ రసేఘృష్టా తుత్థశుల్బస్య పిష్టికా ।
పాచితాకటుతైలేన మూత్రకృచ్ఛ్రేప్రయోజయేత్ ॥ 166

టీ. మైలతుత్థమునుండి తీసినరాగితో రసమును గలిపి పిష్టినిజేసి దానిని పిల్లి తేగలగరసముతో బాగుగా మర్దించి ఆవనూనెలో యుక్తిగా పచనముజేసి సేవించినచో మూత్రకృచ్ఛ్రము హరించును.
166

## ఉపదంశ - కురండరోగ హరచికిత్స

మూ. జరరామయేషుయః ప్రోక్తో రసోవా భస్మ సూతకం।
తచ్చైవాత్ర ప్రయోక్తవ్య ముపదంశే కురండకే॥ 167

టీ. జరరోగములయందు జెప్పబడిన ఔషధయోగములనుగాని. లేక "శ్వేతం రక్తంతథాపీతం" ఇత్యాది గ్రంథముచే చెప్పబడిన భస్మసూతములనుగాని ఉపదంశ (కొరుకువ్యాధి) కురండ (అండవృద్ధి) అనెడి రోగములయం దుపయోగించినచో నవి హరించును.
167

## త్రివిష్టపరసము. హృద్రోగోదావర్త శూలాదిహరము.

శ్లో॥ దైత్యేంద్ర తారతామ్రాణాంకృత్వా ఏకత్రపిష్టికాం।
తత్సమంచాభ్రకం శ్లక్ష్ణం గంధకం పంచమాంశతః॥ 168
విషంచ షోడశాంశేన ద్వాభాగా సూతకస్యచ।
ఏకీకృత్య ప్రయత్నేన జంబీర రసమర్దితాన్॥ 169
భాజనేమృణ్మయే స్థాప్యసాచయేత్ త్రిఫలారసే।
దశమూల శతావర్యోః క్వాథేపాచ్య క్రమేణహి॥ 170
తతఉత్తార్య యత్నేన వటికాః కారయేద్బుధః।
గుంజాత్రయప్రమాణేన ఖాదేద్ధృద్రోగ శూలనుత్॥ 171

టీ. కాంతము-వెండి-రాగి వీని భస్మలను కలియనూరి దానికి సమం అభ్రకభస్మమును, 5 వ వంతు గంధకమును, 16వ వంతు నాభిని - 2 భాగములు పారదభస్మమును కలిపి నిమ్మరసముతో బాగుగా మర్దించి మట్టిపాత్రలో బెట్టి త్రిఫలారసముతోను - దశమూలములు పిల్లి తెగలు వీటి కషాయముతోను క్రమముగా పాకముజేసి దించి పిదప మూడుగుంజల ప్రమాణమున గుటికలనుచేసి సేవించినచో హృద్రోగము శూల హరించును.
171

## హేమపిష్టికారసము. ఉన్మాదహరము

శ్లో. కృత్వారసమాంపిష్టింహేమ్నః శుల్బస్యవాతథా।
దశాంశేన విషంసూతం స్రోతోంజన సమన్వితం॥



శూలినీరస సంయుక్తం దేవదాళీరసేనచ।
ప్రహరత్రితయం మర్ద్యగోళకం కారయేద్బుధః॥ 173
సుశ్లక్ష్ణం చసుష్కంచ తైలగంధాశ్మమధ్యతః।
పచేత్ క్రమేణమతిమాన్ గుటికాః కారయేద్బుధః॥ 174
గుంజాత్రియ ప్రమాణేన భక్షేదున్మాద శాంతయే॥

టీ. పాదరసమునకు సమం బంగారును గలిపి బాగుగానూరి పిష్టినిజేసి నాభి - పాదరసము-స్రోతోంజము వీటిని పదవ వంతు చొప్పున జేర్చి శూలిని యనెడి తృణ విశేషముయొక్క రసముతోను దేవదాళి (డావరడంగి) రసముచోను మూడు యామములు బాగుగా మర్దించి ఉండజేసి యెండించి గంధకముతో గూడిన ఆవనూనెలో పనిచి మందాగ్నితో పాకముజేసి మూడు గుంజల ప్రమాణమున గుటికలనుజేసి సేవించినచో పిచ్చి కుదురును.
174

ఈ యోగమందలి బంగారమునకు బదులు రాగిని బెట్టికూడా యీ యోగము జేయవచ్చును. అపుడుకూడ దానికి హేమపిష్టికారసమనియే పేరు; మైలతుత్తమునకు హేమసారమని పేరుండుటచే కలిగెడు.

## సర్వాపస్మారహరరసము.

శ్లో. స్రోతోంజనంచ సగరం సూతంసృష్టిత్రయా న్వితం॥ 175
ఏకీకృత్వాతు సంమర్ధ్య దశాంశం సత్తుకం విషం।
దేవదాళీరసే ప్రాజ్ఞో యామద్వాయ త్రయం భవేత్॥ 176
కృత్వాతుగోళకం శుష్కం పాచయేద్గంధ మధ్యతః।
తతస్తు వటికాః కార్యాః గుంజాత్రియ ప్రమాణతః॥ 177
భక్షితా క్రమయోగేన సర్వాపస్మార నాశినీ॥

టీ. స్రోతోంజనమును పాషాణసత్వముతో కలిపి పిదప సృష్టిత్రయముతో సంస్కరింపబడిన పాదరసమును దానికిజేర్చి నూరి అందు పదవవంతు సత్తుక విషయమును గలిపి దేవదాళి (డావరడంగి) రసముతో 3 యామములు బాగుగా మర్దించి

గోళముజేసి యెండించి గంధకముతో గూడిన అవనూనెలోనునిచి పాకముజేసి పిదప దానిని మూడుగుంజల ప్రమాణముతో వటికలనుజేసి సేవించినచో సమస్త అపస్మారములున్న హరించును. 177

## ప్రతాప లంకేశ్వర రసము, సర్వవాతజ్వరహరము.

శ్లో. గంధంతాప్యజతాల కంచ గగనం తీక్ష్ణంసమాంశంకృతం ।
తత్సర్వంచూర్ణిత భాగమిశ్రితగరం సర్వైర్విద్విగుణంరసం ॥
ఏకీకృత్యససింధువారమనలం పావాస కర్కోటికా
శిగ్రూస్సూరణమగ్నిమంథమరణీ కృష్ణారసైర్మర్దయేత్ ॥ 178
కృత్వాతద్వరగోళకంసుశిశిరం గంధాశ్మసిద్ధార్థకైః
స్థాలార్మధ్యవిపాచితంచ మతిమాన్ యుక్త్యాచ బద్ధ్వావటీః ।
భూతోన్మాదసుసన్నిపాత జగదాన్ శూలానుదావర్తకాన్ ।
గుల్మాపస్మృతిజాన్ రుజశ్చ సకలాన్ హన్యాదుబద్ధైర్యోజితా ॥

టీ. గంధకము-మాక్షీకము-తాలకము-అభ్రకము-ఉక్కు-పాషాణసత్వముతో సమంగా కలుపబడిన రాగి వీటిని నన్నింటిని సమభాగములుగా గ్రహించి వీటియన్నిటికి రెట్టింపు పాదరసమును జేర్చి వావిలి-చిత్రమూలము-చిరుపనసగొడ్డుఆగాకదుంప-మునగ-అడవికంద-నెల్లి చెట్టు-పెద్ద నెల్లి-పిప్పళ్లు వీటిరసములతో బాగుగా మర్దించి నీడనెండించి గంధకముతో గూడిన అవనూనెలో నునిచి యుక్తిగా పాకముజేసి (మూడుగుంజల ప్రమాణములో) మాత్రలు జేసి సేవించినచో భూతోన్మాదము - సన్నిపాత రోగములు-శూలలు-ఉదావర్తములు - గుల్మలు - అపస్మారములు ఇవి నశించును. 179

## మదాత్యయహరరసము

శ్లో. రాజావర్తరజః శుల్బం సూతగర్భం నియోజయేత్ ।
యష్టిమధురసే ఘృష్టం ఘృతమధ్యే విపాచితం ॥ 180
మధ్వాజ్యశర్కరాగాఢంజ యేత్సర్వమదాత్యయం ॥



టీ. రాజావర్తభస్మ-తామ్రభస్మ వీటిని పాదరసముతో కలియనూరి యష్టిమధుకరసముతో బాగుగా మర్దించి ఆ ముద్దను నేతితో పాకము జేసి దానిని తేనె నెయ్యి పంచదార అను వానితో సేవించిన సర్వమదాత్యయములు హరించును, 180

## విసర్పనాశనరసము.

శ్లో తీక్ష్ణాభ్రకాంతం సురభిర్గజేంద్రం గంధంచతాప్యంచరితం రసేంద్రం ।
కౌమారికందే క్రిమభస్మనీతం వీసర్పనాశం ప్రవదంతిసంతః 181

టీ. ఉక్కు-అభ్రకము-బంగారము-సీసము-గంధకము - మాక్షీకము వీటిని పాదరసమందు చారణజేసి దానిని నేలతాడిగడ్డల రసముతో మర్దింతుచూ బాగుగా భస్మయగు వరకు పుటములు బెట్టి సేవించినచో విసర్పము హరించును. 181

## శ్వయథునాశన సూతభస్మము.

శ్లో. మండూరతీక్ష్ణం సులభంచ మానతం సూతంబలతోయ నిఘృష్టపక్వం ।
పునర్నవాయా ఘననాదజేనస్యాద్భస్మసూతం శ్వయథూపఘాతి ॥ 182

టీ. మండూరము-ఉక్కు-రసపర్పటి వీణ్ని, ముత్తవపులగము-గలిజేరు-చిరివీటి రసముతో మర్ధించి పుటమిడీనచో భస్మయగును, అయ్యది శ్వయథు (వాపు హరించును. 182

## భస్మసూతకరసము. శ్లీపద-గళగండ-గ్రంధి-అర్బుదహరము.

శ్లో. శుల్బంసూతసమంకృత్వా ఖల్వే దత్వా దినత్రయం ।
నాగపర్ణీ బలా పాఠామేమేఘనాదీ పునర్నవా ॥ 183
అశ్వమూత్రేగవాం మూత్రే మర్దయేచ్ఛతతః పుటేత్ ।
చక్రయంత్రస్థితం ప్రాజ్ఞోజారయేద్భస్మసూతకం ॥ 184

శుల్బచూర్ణం రసేజీర్ణం దమయంతీపునర్నవా।
మేషశృంగీ రసేఘృష్టం రసంస్యాద్ వ్రణరోపణం॥ 185

టీ. రాగి - పాదరసము వీటిని సమంగా గ్రహించి ఖల్వముందించి, తమలపాకులు-ముత్తవపులగము-పొద్ధుతిరుగుడు-చిర్రి-గలిజేరు వీటి రసముతోను: గుర్రపుమూత్రము-గోమూత్రము వీనితోను మూడురోజులుమర్ధించి పుటంబిడిన భస్మమగును. దానిని పాదరసమునకు చారణజేసి పిదప చక్రియంత్రములో జారణ చేయవలెను. ఇట్లు రాగి భస్మను జీర్నము చేసుకొనిన రసభస్మను, బొండుమల్లి-గలిజేరు-ఒద్ది వీని రసముతో మర్ధించవలెను. ఇయ్యది సర్వ వ్రణములను మాన్పును. 185

ఇచట చెప్పిన చక్రియంత్రము అనగా:- మట్టితో యొక మూరవ్యాసంగల గుండ్రని పలకను జేయించి దానిమధ్య రెండుబెత్తెల వ్యాసముగల గుండ్రని రంధ్రమును యేర్పరచి దానిని కుమ్మరి ఆమములో కాల్పించవలెను. అట్టి ఆ మట్టి పలకమధ్యమున్న రంధ్రములో; ఔషధములో పూరింపబడినకొచకూపిని సగము దిగువరకు దింపి దానిని పొయ్యిమీన బెట్టి పాకమును చేయవలెను. మూరయనగా 6 బెత్తెలు॥

అభిష్యంహరీవర్తి

శ్లో॥ పూర్వం యన్నిహతం నాగం సూతేంద్ర సమచారితం।
తుత్థకం ద్విగుణం కృత్వా కర్పూరం శాణమాత్రికం॥ 186
ద్రోణపుష్పీ రసేఘృష్టంతతో జాతీరసేనచ।
కృతంతద్గోలకం సర్వం అభిష్యందవినాశనం॥ 187

టీ. ముందుగా సీసమును మారణజేసి దానిని పారదములో సమభాగముగా చారణజేసి (తినిపించి) దాని మొత్తము నకు రెట్టింపు మైలతుత్థమును జేర్చి శాణ మాత్రము పచ్చకర్పూరమును జేర్చి ప్రథమమున తుమ్మిపూల రసమితోను పిదప జాజిపూలరసముతో మర్ధించి గోళమునుజేయవలెను. ఇయ్యది సర్వాభిష్యందనమును (కండ్లకలకలను) హరించును.





శుల్బజీర్ణరసము, నేత్రవాత రోగము.

శ్లో. గంధకేన హతంశుల్బం సమసూతస్య చారితం।
సౌవీరాంజనసంయుక్తం కార్పాసచ్ఛదపేషితం॥ 188
మధుకర్పూర సంయుక్తం పునశ్శిప్త్వార్క-భాజనే।
తిలపర్ణీ రసే ఘృష్టంనేత్రస్థం వాతరోగనుత్॥ 189

టీ. రాగిని గంధకముతో మారణముజేసి దానిని సమభాగముగా పాదరసముతో కలుపవలెను. ఆ మొత్తమునకు సమంగా సౌవీరాంజనమును జేర్చి యెర్రప్రత్తియాకుల రసముతో మర్ధించి అందు తేనెను పచ్చకర్పూరమును కలిపి రాగిపాత్రయందు (7 రోజులు) ఉంచి పిదప దానిని రక్తచందన రసముతో మర్ధించి గుటికను చేయవలెను. ఇయ్యది నేత్రమందు అంజనము జేసినచో నేత్రవాతవ్యాధులను హరించును. 189

తీక్ష్ణజీర్ణరసము. నేత్రపిత్తహరరోగము

శ్లో. తీక్ష్ణచూర్ణంచ తామ్రంచ రసేంద్ర సమచారితం।
స్విన్నం రసాంజనం దత్వాఘృష్టం వర్షాభుజేరసే॥ 190
త్రిదినం యావత్పూర్వైత శర్కరామధుయోజితం।
తద్రసంనేత్ర మధ్యస్థం పిత్తామయహరం పరం॥ 191

టీ ఉక్కు-రాగి వీటిని సమభాగముగా పాదరసమునకు చారణజేసి దానికి (తినిపించి) స్వేదన సంస్కారమును జేసి దానికి రసాంజనమును సమభాగముగాగలిపి గలిజేరురసముతో మూడు రోజులు మర్ధించి అందు పంచదారను తేనెనుగూడజేర్చి దానిని నేత్రమందు అంజనము జేసినచో నేత్రగత పిత్తరోగములుహరించును. 191

కాంతజీర్ణరసము, నేత్రరోగహరము.

శ్లో. కాంతచూర్ణంచ శుల్బంగ రసేంద్ర సమాచారితం।
ద్విగుణం అంజనం దత్వా మాలతీ తిలపర్ణికాం॥ 192

అపామార్గ రసేఘృష్టం దధి నా తామ్ర భాజనే।
తత్సూతంలోచనే సంస్థం శ్లేష్మ రోగవినాశనం॥ 193

టీ. కాంతము-రాగి-వీటిని సమభాగముగా పాదరసములో చారణజేసి (తిని తించి) దానికి రెట్టింపు సౌవీరాంజనమును గలిపి మాలతీ పుష్పము-రక్తచందనము ఉత్తరేణి వీటిరసములతోను పెరుగుతోను రాగిపాత్రయందు బాగుగా మర్దించి దానిని నేత్రమందు అంజనముజేసినచో నేత్రమందలి కఫరోగములు హరించును. 193

రసరాజారసము, సర్వనేత్రరోగహరము.

శ్లో. రసేంద్రభుజగౌతుల్యౌ తాభ్యాం ద్విగుణ మంజనం।
ఈషత్కర్పూరసంయుక్తం దశాంశం సక్తుకం విషం॥ 194
బలానాగ బలాకృష్ణా మాలత్యాపార్థజై రసైః।
తామ్రపాత్రస్యమధ్యస్థం మర్దయేత్ త్రిదినం భిషక్॥ 195
యుక్త్యానయన మధ్యస్థం సన్నిపాత రుజాపహం।
విఖ్యాతో రసరాజోయం సర్వనేత్ర రుజాపహః॥ 196

టీ. పాదరసము-నాగము వీటిని సమభాగములుగా గలిపి యీ మొత్తమునకు రెట్టింపు సౌవీరాంజనమును జేర్చి కొద్దిగా (16 వ వంతు) కర్పూరమును పదవవంతు సక్తుకవిషయమును గలిపి, ముత్తవపులగము-జిబిలికబీర-పిప్పలి-మాలతీపుష్పములు-పొద్దుతిరుగుడు వీటి రసములతో తామ్రపాత్రయందు మూడురోజులు మర్ధించి యుక్తిగా నేత్రములకు అంజనముచేసినచో సర్వనేత్ర రోగములు సన్నిపాతము గూడ హరించును. దీనికి రసరాజమని ప్రసిద్ధనామము గలదు. 196

తిమిరాంజనము

శ్లో: గంధకాత్ ద్విగుణాం సూతం సౌవీర చాష్టమాంశతః।
కపిత్థరససంఘృష్టం అంజనం తిమిరాపహం॥ 197

టీ. గంధకమునకు రెట్టింపు పారదమును గలిపి మర్ధించి అందు యెనిమిదవ వంతు సౌరాంజనమును జేర్చి వెలగాను రసంతో బాగుగా మర్ధించి నేత్రమున కంజనముచేసినచో తిమిరములు హరించును. 197



అథసర్వనేత్రామయహరం అంజనం

శ్లో. నాగంశుల్బం తథా తీక్ష్ణం గంధకాం జనసూతకం
ద్విత్రిచత్వారిపంచాంశం పంచభాగక్రమేణహి 198
తామ్రపాత్రస్థితం ఘృష్టం బలా నాగబలారసైః
సౌవీరమాజ్యమధ్వక్తం ధాత్రీదార్వ్య భయాత్మజైః
రసైర్వ్వారానలేపక్వం రసం నేత్రామయంజయేత్॥ 199

టీ॥ సీసము-రాగి-ఉక్కు-గంధకము-సౌవీరాంజన జారితమైన పాదరసము వీటిని క్రమముగా 2,3,4,5 5 గముల చొప్పున గ్రహించి రాగిపాత్రయందుంచి ముత్తవపులగము-జిబిలికబీర, వీటిరసములతో బాగుగా మర్దించి నెయ్యి-తేనె కలిపి పిదప ఉశిరిగపండ్లు మానిపసపు కరక్కాయ - తానికాయ వీటి కషాయముతో బాగుగా మర్దించి గొవరపుటమున పాకముచేసిన సిద్ధమగును. దానిని నేత్రమునకు అంజనము చేసినచో సర్వనేత్ర రోగములు హరించును. 199

రసవర్తి సర్వనేత్రరోగహరము

శ్లో. రసాంజనంతుత్థక మాక్షికం నిశాఫలత్రియం
వ్యోషవిడంగ సింధుజం ప్రికాండరీకం
జలసంభవం ఘనం ఆజ్యేనపిష్టం పయసాచవర్తికా… …
… … ఛాయా విశుష్కా-నయనామయాన్ జయేత్. 200

ఇది 6 పాదముల శ్లోకము అందు 5వ పాదము లుప్తమైనది.

టీ॥ రసాంజనము-మైలతుత్తము-మాక్షికము-పసపు - మ్రానిపసపు - త్రిఫలములు-త్రికటుకములు-వాయువిడంగములు-సైంధవలవణము-ప్రిపౌండరీకము-జలవేతసము-తుంగగడ్డలు వీటిని పాలు-నెయ్యి వీనితో బాగుగామ్దంచి కణికలుచేసి నీడను ఆరనిచ్చి నీటితో చాది కంటికి అంజనము వేసినచో సర్వనేత్రరోగములూ హరించును. 200

## ఉదయభాస్కర రసము-సర్వనేత్రరోగహారము

శ్లో. త్రిఫలావ్యోష సింధూత్థయష్టీతుత్థరసాంజనం
ప్రపౌండరీకం జంతుఘ్నం లోధ్రంతామ్రంచతుర్దశం 201
ద్రవ్యాణ్యేతాని సంచూర్ణ్యవర్తిః కార్యానభోంబునా
నాగార్జునేన లిఖితా స్తంభే పాటలిపుత్రకే 202
నాశయేత్తిమిరంకాచం పటలంచార్బుదంతథా
అధికాని తుమాంసానియచ్ఛమారం నఃశ్యతి 203

టీ॥ కరకకాయ-తానికాయ-ఉశిరికకాయ-శొంఠి-పిప్పలి-మిరియాలు-సైంధవలవణము-యష్టిమధుకము-పాలతుత్థము-రసాంజనము-ప్రపౌండరీకము-వాయువిడంగములు-లొద్దుగ-తామ్రరజస్సు అనెడి యీ 14 వస్తువులను దివ్యోదకముతో, ఆకాశోదకముతో) బాగుగా మర్దించి కణికలుజేసి నీడనారించవలెను. ఈయోగమును నాగార్జునుడు పాటలీపుత్రము (పాట్నా)లో ఉన్న నాగార్జున స్తంభమందు వ్రాసిపెట్టెను. ఈకణికను దివ్యోదకముతో (దివ్యోదకము దొరకనపుడు డిస్టిల్ డ్ వాటర్ తో) చాది కంటికి కలికము వేసినచో (అంజనము చేసినచో) తిమిరము-కాచము-పటలము-అర్బుదము-అధిమాంసము (రొయ్యకండలు, హ్రస్వదృష్టి (షార్ట్ సైట్) అనెడిరోగములు హరించును. 203

## ద్వాదశామృతాంజనము, సర్వనేత్ర రోగహారము

శ్లో. వ్యోషంత్రిణ్యం జనాన్యేవశుల్బంకునటిసైంధవం
విమలాశీతలం సూతమజాక్షీరేణపేషయేత్
సర్వనేత్రామయహారం ద్వాదశాఖ్యామృతాంజనం 204

టీ॥ శొంఠి-పిప్పలి-మిరియాలు - నీలాంజనం - స్రోతోంజనం - సౌవీరాంజనం తామ్రరజస్సు-మనశ్శిల-సైంధవలవణము-తారమాక్షికము-భీమసేన కర్పూర-పారదము అనెడి 12 వస్తువులను మేకపాలతో మర్దించి గుటిక జేసినచో ద్వాదశామృ



తాంజన మనబడును. దీనిని నీటితో చాది నేత్రములకు కలికము వేసినచో సర్వనేత్ర రోగములు హరించును. 204

## మహారసము కర్ణరోగ హారము

శ్లో. గగనాయస గంధకశుల్బరజః అజమూత్ర
సుభావితసూతసమం। త్రిఫలారసమార్ద్రక ఘృష్టవరం
శ్రవణామయ సర్వవినాశకరం 205

టీ॥ అభ్రకము-ఇనుము-గంధకము - తామ్రరజస్సు - అనువానిభస్మలన్నియు సమభాగములు వీటికి సమం పాదరసము కలిపి మేకమూత్రముతో బాగుగా భావన జేసి పిదప త్రిఫల కషాయము అల్లపురసములతో నూరి సిద్ధముచేసిన మహారస మన బడును. ఇది సర్వకర్ణ రోగములను హరించును. 205

## గంధమర్దన రసము ప్రతిశ్యాయహారము

శ్లో. సులభారజ గంధకసూతసమంగిరికర్ణిరసే కృతగోలవరం
మగధారస శుంఠిరసెత్రిదినం ఘనమర్దిత .
యోగరుజాత్రిహారం 206

టీ॥ నీడనెండించిన తులసిఆకులపొడి-గంధకము - పాదరసము-వీటిని తెల్లదింటెన పిప్పలి-శొంఠి-వీటిరసములతో ప్రత్యేకముగా మూడేసి రోజులు మర్దించినచో సిద్ధమైన యౌషధము యోగో క్తమగు ప్రతిశ్యాయము (పడిశము) మొదలగు రోగములను హరించును. 206

## తరణిప్రతాప రసము వదనామయ హరణము

శ్లో. నృపమాక్షికతుత్థశిలాలనభః శిలజం మహిషాఖ్య
రసేంద్రసమః (సమః) మధుయష్టిరసే పచసమ ప్తదినం
వదనస్యరుజె తిమిరేచహితం 207

టీ॥ ఓరాజా! మాక్షికము-పాలతుత్థము-మనశ్శిల-తాలకము-అభ్రకము - శిలాజతు-వీటిని సమభాగములుగా గ్రహించి వాటి యన్నిటికి సమములై క్రాంతభస్మను జేర్చియుష్టిమధుకరసములో 7 రోజులవండి సిద్ధము చేసిన యౌషధము ముఖ (నోటి) రోగము-తిమిరము వీటిని హరించును. 207

ఇచట మహిషాఖ్యరసేంద్రమనగా మహిషాసురుని రక్తమువలనబుట్టిన రసశ్రేష్ఠము. అనగా వైక్రాంతము. మహిషాసురుని దుర్గాదేవి జంపినపుడు వానిరక్తమునుండి వైక్రాంతము జనించెనని కథగలదు.

### గంధగజరసము, కంఠరోగహరము

శ్లో. విమలేననిబద్ధరసేంద్రవరం ద్యుమణిద్యుతి
గర్భనియుక్తపరం। సింధూత్థకటుత్రియ ఘృష్టవరం
గళశుండి గళామయనాశకరం 208

టీ. తారమాక్షికముతో జారితమైన పాదరసముకు రాగిని గూడా జారణజేయవలెను. అట్టి పాదరసమునకు సైంధవలవణము- త్రికటుకములు జేర్చినూరిగుటికలు జేసినచో నయ్యనిగళశుండిక మొదలగు కంఠరోగములను హరించును. ఇచ్చట;ద్యుమణిః, తామ్రం తస్యద్యుతిః కాంతిః గర్భనియుక్తా జారణక్రియ యా ప్రయుక్తా యోజితా యస్యసఃపరః అతఏవ శ్రేష్ఠః తాదృశం ద్యుమణిద్యుతి గర్భనియుక్తపరం" అని సమాసము జెప్పవలెను. అప్పుడు తామ్రజారిత పాదరసము అని అర్థమువచ్చును. 208

### గగనముఖరసము శిరోరోగ హరణము

శ్లో. గగనం స్యాత్ రసేజీర్ణం తీక్ష్ణం శుల్బంసురాయసం
వజ్రమయరసేఘృష్టం సూర్యావర్తవినాశనం 209

టీ. పాదరసమందు అభ్రకము- ఉక్కు- రాగి- కాంతము వీటిని జారణజేసి (తినిపించి) కురువేరు- కృష్ణాగరువీటి కషాయముతో మర్దించినచో సిద్ధమగు యౌషధము సూర్యావర్తమనెడి తలనొప్పిని హరించును. 209



### ద్విజేంద్రరసము విషవికార హరము

శ్లో. అభ్రకం తాళకంతాప్యం శిలాజిత్వ్కనటీరజః
భూలతాసత్వ సంయుక్తం సమాంశైః సమపారదం॥ 210
త్రిసంఖ్య క్షారసంయుక్తం చణకామ్లసుభావితం
త్రికటు త్రిఫలాపాఠాసురదాళీసుమర్దితం। ద్విజేంద్రనామ
సూతోయం విషదోషం ద్రుతంజయేత్ 211

టీ॥ అభ్రకము- తాళకము- మాక్షికము- శిలాజతు- మణిశిల- వానపాముల సత్వము- వీటిని సమాంశములుగా గ్రహించి వీటి అన్నిటికి సమం పాదరసమును జేర్చి వెలిగారము- సర్జక్షారము- యవక్షారములనుగూడ జేర్చి- శనగపులుసుతోను త్రికటుకములు-త్రిఫలములు-విషబొద్ది-దావరసింగి వీటి కషాయములతోను బాగుగా మర్దించినచో ద్విజేంద్రసూతమను ఔషధము సిద్ధమగును. ఇయ్యది విషదోషములను త్వరితముగా హరించును. 211

### యోనిదోషహర రసము

శ్లో. గంధేవా తారతామ్రేవా పిష్ట్వాదౌ భస్మసూతకం
యుక్త్యాక్రమేణ యోక్తవ్యం యోనిదోషహరం పరం 212

టీ॥ సూతభస్మను గంధకముతోగాని; వెండి- రాగి అను వానితోగాని కలిపి పిష్టిజేసి క్రమముగా యుక్తిగా యోనియందమర్చినచో యోనిదోషము హరించును.

### రసేంద్ర రసము, బాలగ్రహ హరము

శ్లో. తామ్రం సమేసమం సూతేచీర్ణం యుక్త్యా
ప్రయోజయేత్। బాలానాంగ్రహ దోషఘ్నః
స్యాద్రసేంద్రోనసంశయః 213

ఇతి శ్రీ నాగార్జున విరచితే రసేంద్రమంగళే భస్మసూతక
ప్రబంధాఖ్యరసవర్ణనంనామ తృతీయోధ్యాయః॥

టీ॥ రాగిని భూనాగసత్వమందుజేర్చి దానిని పాదరసమందు చారణచేసి దానిని యుక్తిగా బాలునియందు ప్రయోగించినచో (అనగా తావేజులలో బెట్టి బాలుని మెలకు కట్టినచో) బాలగ్రహములు శమించును. ఇచట సమశబ్దమునకు "సస్యభూనాగస్యమఃవిషం సారమిత్యర్థః" అని సమాసమును జెప్పవలెను. అనగా భూనాగసత్వమనియర్థము వచ్చును. భూనాగసత్వమునకు యిట్టి మహిమ రసగ్రంథములలో బహువిధముగా వర్ణింపబడినది. గాన సమ మనగా భూనాగసత్వము. 213

ఇట్లు "వైద్యవల్లభ" రాజ్ఞి వెంకటాచలపతి ప్రసాదమహాగ్ని చిద్యజ్వ కృతమగు "శశిప్రభ" యనెడి రసేంద్ర మంగళ టీక యందు

తృతీయాధ్యాయము ముగిసెను.

---

శ్రీ ధన్వంతరయే నమః

# రసేంద్రమంగళము

## చతుర్థాధికారము

## అథాతో రసగుటికాధికారం వ్యాఖ్యాస్యామః.

### సూతబంధనవిధి

శ్లో. పూర్వం యన్మారితం వజ్రం ద్రావితంతుఅనేకధా
యుక్త్యాక్రమేణ తేనైవ బంధమాయాతి సూతకం 1

టీ॥ ప్రథమమున జెప్పినతీరున మారణము జేయబడి ద్రావణము జేయబడిన వజ్రముతోనే పాదరసము బద్ధమగును. 1

### సర్వధాతువులకు ద్వంద్వ మేళక క్రామక నిరూపణము

శ్లో. కదళీటంక సౌవీరం కంటకారీ రసప్లుతం
క్రామణం సర్వధాతూనాం సర్వద్వంద్వేషు మేళకం 2

టీ॥ వెలిగారము- సౌవీరాంజనము వీటిని అరటిదుంప రసముతోను పిదప వాకుడురసముతోను భావనజేసి చేసిన కల్కము సర్వలోహములకు ద్వంద్వమేళకముగా నుండును. అనగా కలియని ధాతువులను కలుపును మరియు క్రామకముగా కూడ యుండును అనగా యొక ధాతువులో రెండవధాతువును సర్వత్ర వ్యాపింప జేయును. 2

### శతవేధి రసవిధి

శ్లో. వజ్రభస్మతుభాగైకం త్రిభాగం శుద్ధసూతకం
ద్విపదీరససంమర్ద్యంయావత్తత్కల్కతాంగతం 3
శ్లో. పాదాంశేనతుహేమస్యపత్రే లేపంతుకారయేత్
వ్యోమవల్లిరసంక్రాంతం టంకణాలంసుచూర్ణితం 4

శ్లో. కాప్యాభ్రిమష్టమాం శేనమర్దయేచ్చ ప్రియత్నతః
నష్టపిష్టంచశుష్కంచ అంధ్రియిత్వాపుటే త్తతః 5

అంధమూషి(ప్యాం) పునర్ధ్మా తంక్రామణేనసమన్వితం
ఖోటంతు భవతి శ్రేష్ఠం శత వేధీమహారసః 6

టీ॥ వజ్రభస్మ 1 భా. శుద్ధపాదరసము 3 భా. కలిపి ధూమండలి రసముతో కల్కమగువరకు మర్దించి దానికి పాల్గురెట్లు బంగారు రేకులకు దానిని లేపనముచేసి వెలియారము-పత్రితాళకము వైక్రాంతము వీటిని ఆకాశవల్లి రసముతో బాగుగా మర్దించి యెండించి చూర్ణించి అందు ఎనిమిదవవంతు కాప్యాభ్రమును అనగా వెండి-అభ్రకమును కలిపి పుటములుపెట్టి చేయబడిన భస్మమునుజేర్చి యీ మొత్తమును పైన జెప్పిన బంగారు రేకులకు గలిపి హంసపాదిరసముతో నష్టపిష్టి యగు వరకు అందలి పారదము బంగారుతో బాగుగా కలియువరకు మర్దించి యెండించి దానికి క్రామణ ద్రివ్యముజేర్చి అంధమూషలో బెట్టి చీలజేసి పుటమిడినచో శ్రేష్ఠమైన ఖోటముతయారగును. ఇది నూరురెట్లు రాగిని వేధించును. అనగా బంగారుగా జేయును. 6

## వేధవృద్ధి విధి గుటికా నిరూపణము

శ్లో. ఏకోత్తరక్రమవృద్ధ్యాసంకలీక్రమ యోగతః
సంకలైస్సంకలైర్ధ్యం ద్వాదశగుణంవెధోవర్ధతె 7
దశసంకలికాబద్ధః శబ్దవేధీమహారసః
ఏకగుణేనసూతేన ఏకసంకలికోచ్యతే 8
శ్లో. త్రిగుణేనతు సూతేన సంకలీద్వితయామతా
షడ్గుణేనతుసూతేన సంకలీ తృతీయామతా 9
శ్లో దశగుణేనసూతేన తుర్యాసంకలికామతా.
పంచదశగుణైస్సూతైః పంచమీ సాప్రికీర్తితా 10
శ్లో. ఏకవింశగుణైసూతైషష్ఠీ సంకలికామతా
అష్టావింశగుణైశ్చైవ సంకలీ సప్తమీమతా 11



శ్లో. షట్త్రింశద్గుణబద్ధోసా అష్టమీసాభిధీయతే
పంచచత్వారింశగుణాత్ సంకలీ నవమీమతా 12

పంచపంచాశదధికైః సంకలీ దశమీస్మృతా
ఏవం క్రమవివృద్ధ్యాతు సంకలీ దశబంధనం 13

ప్రథమే దశవేధీచశతవేధీద్వితీయకే
సహస్రవేధీ తృతీయే చతుర్థేఽయుతమేవచ 14

పంచమే లక్షవేధీస్యాత్ షష్ఠేప్రియుత వేధ్యపి
సప్తమే కోటివేధీచార్బుద వేధీతథాష్టమే 15

ధూమాంతకేధీ నవమే దశమే శబ్దవేధికః
సంకలైస్సంకలైర్బద్ధోదశగుణం వేధోవర్ధతే 16

దశసంకలికాబద్ధః శబ్దవేధీమహారసః
యథాలోహే తథాదేహే క్రమతేనాత్రి సంశయః 17

వేధతేతత్ప్రమాణేన ధాతౌచైవ శరీరకే
కారయేద్గుటికాందివ్యాం వజ్రిసిద్ధేనకాంచనైః 18

బదరాస్థిప్రమాణేన కారయేత్సతతంబుధః
పూజయిత్వా యథాశాస్త్రం కాళీందేవీంచ భైరవం 19

టీ. సంకలీక్రమ యోగమనునది ఏకోత్తరవృద్ధిగా నుండును. ప్రతిసంకలమందు ద్వంద్వసంపత్తి అనగా "మిధునాన్మిధునాత్ప్రజాయతే," అనెడి శ్రుతికి లక్ష్యమగు మిథునసంపతి గల్గును; అందువల్ల ప్రతిసంకలమందునూ దశగుణోత్తరముగా వేధశక్తి వృద్ధినందుచుండును.

టీ. పది సంకల బంధనములుగల పారదము శబ్దవేధియగును; అనగా అట్టి రసగుటికయొక్క ధ్వని ప్రసరించినంతదూరములో యుండెడి రాగి మొదలగు క్షుద్ర ధాతువులు సువర్ణముగామారును అని భావము. ఏక గుణపారదముచే చేయబడిన రసగుటిక ఏకసంకలికాబద్ధ రసగుటిక యనబడును. 8

టీ. త్రిగుణపారదముతో చేయబడినది రెండవ సంకలికయనబడును. ఆరురెట్లు పారదముతో చేయబడినది మూడవ సంకలిక యనబడును. 9

టీ. పదిరెట్లు పారదముతో చేయబడినది నాల్గవ సంకలికయనియు, 15 రెట్లు రసముతో చేయబడినది ఆయిదవ సంకలికయనియు 10

టీ. 21 రెట్లు రసముతో జేయబడినది ఆరవ సంకలికయనియు, 28 రెట్లు రసముతో చేయబడినది ఏడవ సంకలికయనియు. 11

టీ. 36 రెట్లురసముతో జేయబడినది యెనిమిదవ సంకలికయనియు- 45 రెట్లు రసముతో జేయబడినది తొమ్మిదవ సంకలికయనియు. 12

టీ. 55 రెట్లు రసముతో జేయబడినది పదవ సంకలికయనియు అనబడును. ఈ తీరున క్రమవృద్ధితో పది సంకలీబంధనములు జెప్పబడినవి 13

టీ. ప్రథమసంకలికా బద్ధరసము దశవేదియగును. రెండవ సంకలిక శతవేధియు, మూడవది సహస్రవేధియు, నాల్గవది దశసహస్రవేధియు 14

టీ. అయిదవది లక్షవేధియు, ఆరవది దశలక్షవేధియు, ఏడవది కోటివేధియు యెనిమిదవది దశకోటివేధియు. 15

టీ. తొమ్మిదవది ధూమవేధియు, పదవది శబ్దవేధియు యగును. ప్రతి సంకలమందున్న పదేసిరెట్లు ఉత్తరోత్తరముగా వేధశక్తి పెరుగుచుండును. 16

టీ. పది సంకలికలతో బద్ధమగు రసముశబ్దవేధియై మహారసమనబడును. ఇది లోహమును యెట్లు వేధజేయునో శరీరమునుగూడ యట్లే అనగా అట్టి శక్తితోనే వేధచేయును. సందియము లేదు 17



టీ. తామ్రాది ధాతువులను యే ప్రమాణములో వేధించునో శరీరమునుగూడ అదే ప్రమాణములో వేధించును. ఇట్టి సారవంతమైన రసముతో అనగా వజ్రసిద్ధ రసముతో బంగారుపాళ్ళను గలిపి దివ్యగుటికలను తయారుచేయవలెను 18

రేగుగింజంత యాకృతిలో రసగుటికలను జేయవలెను. యథాశాస్త్రముగా కాళీదేవిని భైరవుని బూజించవలెను. 19

## గుటికాబద్ధ రసధారణఫలము.

శ్లో॥ పూజయిత్వాచ విధినా సిద్ధచక్రం విశేషతః
బదరాస్థి ప్రమాణేచ గుటికాయా కృతాపురా 20

వక్త్రమధ్యేతు తాంక్షిప్త్వా గుటికాందివ్యరూపిణీం
యః త్ప్రమాణేన బద్ధాసా శతాద్యాశబ్ద వేధికా 21

తత్ఫలం తత్ప్రమాణేన శ్రుణుష్వ కథయామితే
శతవేధేన యాబద్ధారసేన గుటికాకృతా 22

మాసమేకంతు వక్త్రస్థా జీవేచ్చైవ యుగావధి
అథ సహస్రవేధేన బద్ధాయా గుటికశుభా 23

ద్వామాసౌసాతు వక్త్రస్థా జీవేచ్చంద్రార్క తారకం
దశసాహస్ర వేధేన బద్ధాతు గుటికా యది 24

శక్రతుల్యంతు చాయుష్యం త్రిభిర్మాసైస్తు జాయతే
లక్షవేధేన యాబద్ధా గుటికాతు మహారసాత్ 25

షణ్మాసం సాతువక్త్రస్థా సాక్షా ప్రదత్వమాప్నుయాత్
రుద్రతుల్యోభవేత్సోపి వజ్రస్యైవ ప్రభావతః 26

శ్లో. దశకోటిప్రవేధేన గుటికా దివ్యరూపిణీ
సప్తమాసంతు వక్త్రస్థా ఐశ్వర్యం పదమాప్నుయాత్ 27

ధూమావలోక బద్ధాయాం గుటికా వజ్రసూతకే
అష్టమాసంతు వక్త్రస్థాస ఈశానపదం లభేత్ 28

శబ్దవేధేనయాబద్ధా గుటికా శివరూపిణీ
నవమాసంతు వక్త్రస్థా సభవేద్వ్యాప కో నరః
కర్తాహర్తాస్వయంభోక్తా శాపానుగ్రహకారకః 29

టీ. సిద్ధచక్రమును అనగా రససిద్ధుల సమూహమును యథావిధిగా పూజించి పూర్వమందు చేసిన రేగు గింజ ప్రమాణముగల గుటికను 20

టీ. ముఖమునందు (నోటియందు) బెట్టుకొనవలెను. మరియు శతవేధి లగాయితు శబ్దవేధివరకుయుండెడి ప్రమాణములయందు (పొటెన్సీలలో)

ప్రత్యేకించిఫలములను చెప్పెదవినుము. శత వేధచేయునట్లు చేయబడిన రసగుటిక 22

టీ. మాసకాలము ముఖమున ధరింపబడినచో యుగప్రమాణ ఆయుష్యము నిచ్చును. సహస్రవేధ చేయగల రసగుటికను 23

టీ. రెండు మాసములు ముఖమున ధరించినచో అట్టివాడు ఆ చంద్రార్కము జీవించును. దశ సహస్రవేధి రసగుటికను 4

టీ. మూడు మాసములు ముఖమున ధరించినచో ఇంద్రాయుష్యమునిచ్చును. లక్ష వేధి రసగుటికను 25

టీ. ఆరుమాసములు నోట ధరించినచో సాక్షాత్తు రుద్రుడగును. అనగా రుద్రునకున్న మహిమలు గలవాడగును. ఇదంతయు ఆ గుటికయందు జీర్ణమైన వజ్రము యొక్క ప్రభావమేయని యెరుంగుము 26



టీ. దశకోటి వేధి రసగుటికను యేడు మాసములు నోటనుంచుకొనిన ఈశ్వర పదమునుబొందును అనగా ఈశ్వరుడగునని భావము. 27

టీ. వజ్రజారితరసముతో ధూమవేధి గుటికనుజేసి యెనిమిది మాసములు నోట ధరించినచో షడియునుగూడ ఈశ్వరత్వము నిచ్చును. 28

టి. శబ్దవేధి గుటిక సాక్షాత్తు శివస్వరూపముగలది. అద్దానిని తొమ్మిది మాసములు నోట ధరించిన మనుజుడు బ్రహ్మాండమంతయు వ్యాపించెడి శక్తిగలవాడగును. మరియుసృష్టికర్తయు సంహర్తయు సర్వము ననుభవించువాడును యొకనిని శపించుటకుగాని అనుగ్రహించుటకుగాని సమర్థుడును అగును. 29

## వజ్రాంగ సుందరీ గుటిక

శ్లో సమాంశభక్షణం హేమ శుద్ధసూతేన కారయేత్ 30

మృతవజ్రంషోడశాంశంద్విపదీరసేన మర్దయేత్
వ్యోమవల్లీ రసంకాంత టంకణాలం సుచూర్ణితం 31

దద్యాత్తదష్టమాంశేన మర్దయేచ్చ పునః పునః
నష్టపిష్టంచ శుష్కంచ అంధ్రయిత్వాతు ధామయేత్ 32

టీ. బంగారమును శుద్ధపారదమందు సమభాగముగా చారణచేసి॥30॥ దానికి పదియారవవంతు వజ్రభస్మనుగలిపి భూమండలి రసముతో మర్దించి పిదప ఆకాశవల్లి రసముతో మర్దింపబడి చూర్ణము చేయబడిన వైక్రాంతము- వెలిగారము- తాళకము అనువాటి చూర్ణమును ॥31॥ పై ముద్దకు యెనిమిదవవంతు చేర్చి బాగుగా మర్దించి నష్టపిష్టియైనపిదప అనగా అంటుకలిపిన పాదరసము మొదలగునవి కనబడకుండా పిష్టి (ముద్ద) యైనపిదప యెండించి మూసలోబెట్టి చీలచేసి కొలిమిలోబెట్టి యూదినచో 32

శ్లో. ఖోటంతు భవతి శ్లేష్మం శతవేధీ మహారసః
దశసంకలికాబద్ధో దశగుణం వేధోవర్ధతే 33

టీ. శ్లేష్మమైనఖోటమగును. అయ్యది శతవేధిరసమగును. దానిని క్రమముగా సంకలికాబంధ విధానముగా పదిసార్లు సంస్కరించినచో ప్రతి సంకలియందున్నూ దశగుణోత్తరముగా దానియందలి వేధశక్తి పెరుగుచుండును. 33

శ్లో. పూర్వోక్త ఫలదః ప్రోక్తః సూతకో నాత్రసంశయః
వంగసీ సక శుల్బాభ్రి హేమతార సమన్వితః 34

టీ. పూర్వమందు చెప్పినతీరున ఫలములనిచ్చును; సందియములేదు. తగరము, సీసము, రాగి, బంగారము, వెండి 34

శ్లో. వజ్రాయసాదభి ర్యుక్తః క్రియతే పారదోరసః
సర్వాం స్తానేకతఃకృత్వా మూషాధ్యస్థితాన్ధమేత్ 35

టీ. వజ్రాయసము అనగా ఉక్కు యీ మొదలగువాటిని రసముతో కలిపి ఏకము చేసి మూసలో పెట్టి కొలిమిలో యూదవలెను. 35

శ్లో. గుటికా జాయతే దివ్యానామ్నా వజ్రాంగసుందరీ
ముఖస్థా సిద్ధి దాప్రోక్తా జరామృత్యు వినాశనీ 36

టీ. దివ్యమైన గుటికయగును. దీనిని వజ్రాంగసుందర గుటికయందురు. దీనిని ముఖమందు ధారణచేసినచో సిద్ధులనిచ్చును. జరామృత్యువులను బోగొట్టును. 36

శ్లో. సంగ్రామే విజయీ వీరో వజ్రదేహో మహానలః
సర్వలోక ప్రియో నిత్యం నారీణాంసు భగస్తథా 37
గుటికేయం మయాఖ్యాతా యథోక్తా పూర్వసూరిభిః

టీ. యీ గుటికనుధరించినవాడు యుద్ధములో దిగ్విజయమునొందును. మహావీరుడగును. వజ్రకాయుడగును, గొప్ప జఠరాగ్నిగలవాడగను, సర్వలోకమునకు ప్రియుడగును, స్త్రీలకు నిత్యమూ ప్రియుడుగానుండును. ॥37॥
ఈ గుటికను పూర్వులు చెప్పినరీతిగా చెప్పితిని.



అమరసుందరీగుటిక (జరామృత్యుహరము]

శ్లో. అకసతరు విమానా సూతకం తత్రనిఘ్నం మృతపరమథహే
హేమ షోడశాంశం ప్రయుక్తం। యుగపదిరవికల్యాతో
ఘృష్టం విపక్వం గుటికమమరనామ్నా సుందరీ 38
స్యాన్నచిత్రం॥

మాసమేకంతు వక్త్రస్థా గుటికా దివ్యరూపిణీ।
సర్వసిద్ధి ప్రదాప్రోక్తా జరామృత్య వినాశనీ॥ 39

సంగ్రామే విజయీ వీరోజాయతే నాత్రసంశయః।
గుటికేయం మయాఖ్యాతా నామ్నాహ్యమరసుందరీ॥ 40

టీ. అ- క- స- అనేడి ద్రవ్యములను ద్విగుణోత్తరముగా గ్రహించి అందు బద్ధపారదమును గలిపి బాగుగా మృతమైన హేమభస్మను పదియారవంతుజేర్చి, భూమండలి- ప్రొద్దుతిరుగుడు అనేడి ఓషధుల రసముతో మర్దించి మూసలో పక్వముచేసినచో అమరసుందరియనెడి గుటిక తయారగును. 38

టీ. దీనిని మాసకాలము ముఖమందుంచుకొనినచో సర్వసిద్ధులనిచ్చును, జరామృత్యువులను హరించును. 39

టీ. మహావీరుడై యుద్ధములో జయమునందును, సందియములేదు. అమరసుందరియనే పేరుతో ఈ గుటికను చెప్పితిని. 40

ప్రకారాంతరముగా అమరసుందరీ గుటిక

అకసతరువిమానాసురవింశద్విఘ్న వింశఃస్యాత్।
గుంజాభిః కృతబంధాగుటికాహ్యమరసుందరీ నామ్నా॥ 41

వక్త్రస్థాబహుకాలం విజయతివిశ్వే (విశ్వం) నసంశేహః।
ఆస్యస్థైకంమాసం వలీపలితనాశనంకురుతే 42

టీ. అ- క- స- అనెడి ద్రవ్యములను గుణోత్తరముగా అనగా 20- 33- 40 వంతులచొప్పున గ్రహించి (ఇయ్యది ప్రకారాంతరముగాన పైనజెప్పిన అమరసుందరీ గుటికయందువలెనే రసమును- బంగారు భస్మను జేర్చవలయును. మరియు, భాగములు చెప్పుటలో తరువిమానా అనగా గుణవృద్ధియని చెప్పుటచే మూలములో 33- 20- 40 అవి చెప్పినను 20- 33- 40 అనియే గ్రహించవలెను) గురివెందరసము (లతో (ఇచట బహువచన ముండుటచే బహువారము భావనజేసి పుటంబిడవలెనని భావము) పుటంబిడిన అమరసుందరీ యనెడి గుటిక తయారగును. 41

టీ. దీనిని చిరకాలము ముఖమునం దుంచుకొనినచో అట్టివాడు జగత్తును జయించును సందియము లేదు. దీనిని ముఖమునందు మాసకాల ముంచుకొనిన వళీ పలితములు నశించును. 42

అభ్రకబద్ధగుటిక (అదృశ్యకరం)

చాషభార్గభకోఘూకా ఖంజరీటవటాదినాం।
హృదయం నేత్రయుగ్మంచ ఏకీకృత్యరసంనభః॥ 43

ఖల్వేసంమర్ద్దయిత్వాతుత్రిలోహేన చవేష్టయేత్
కంఠేబద్ధ్వాతథాఽదృశ్యో యోజనానాం శతంవ్రజేత్॥ 44

టీ. పాలపిట్ట - భా అనగా భాకుటమను మత్స్యవిశేషము - యెద్దు - గుడ్లగూబ - కొటుకపిట్ట - వటహన్ అనెడి పక్షివిశేషము - వీటియొక్క గుండెకాయలు నేత్రములు - బద్ధరసము - అభ్రకము. 48

టీ. వీటిని బాగుగామర్ధించి గుటికజేసి, బంగారము- వెండి- రాగి అనెడి మూడు ధాతువులను కలిపి కరిగించిచేసిన రేకునజుట్టి కంఠమందు కట్టుకొనినచో అట్టివాడు అదృశ్యుడై నూరుయోజనములు ప్రయాణము చేయగలడు. 44



అభ్రకాదిగుటిక (దీర్ఘాయుష్కరము)

శ్లో. శుల్బం వ్యోమ రజశ్చజంబు కనకం చంద్రం రవిం తాండవం
కాంతం తీక్ష్ణసురాయసంమృతదృఢంసూతం కృతంతత్సమం
వక్త్రస్థం రసగోళకం రతికరం సర్వార్తి సంఘాపహం
వర్షైకేన నిహంతిదోష నిచయం కల్పాయుషో జాయతే 45

టీ. రాగి 2భా, - అభ్రకము - శ్రేష్టమైన బంగారము - వెండి - తాండవము (సత్తు) - కాంతం 2భా. - ఉక్కు - బద్ధమై భస్మమైన పాదరసముపై వానికి సమం అనగా 9 భాగములు వీనితో జేయబడిన గుటిక ముఖమందుధరించినచో రతిప్రీతిని గల్గించును - సర్వరోగములను హరించును - వక వత్సరకాలము ధరించినచో సమస్త దోషములను హరించి కల్పాయుష్మంతునిగా జేయును. 45

హేమబద్ధగుటిక (సర్వసిద్ధిప్రదము)

శ్లో. పూర్వం శుద్ధరసం గ్రాహ్యా పాదాంశం హేమయోజితం
మృతవజ్రం షోడశాంశం నభస్సత్వం ప్రయోజయేత్ 46

క్షీర కంచుకి తోయేన సురదాలీ రసేనచ
విధినామర్ద్దయిత్వాతు నష్టపిష్టంచకారయేత్ 47

కాంత చూర్ణం త్రుటిందత్వా అంధమూషాగతంధమేత్
గుటికా జాయతే దివ్యా వక్త్రస్థా సర్వసిద్ధిదా 48

టీ. శుద్ధరసమును గ్రహించి నాల్గవవంతు బంగారం కలిపి 16వ వంతు వజ్రభస్మ 16వ వంతు అభ్రకసత్వము జేర్చి 46

కంచుకికందము - దేవదాళి - విటిరసములతో వేరువేరుగా నష్టపిష్టియగునరకు బాగుగా మర్ధించి 47

టీ. దానియందు కొద్దిగా ద్రావకకాంతమును జేర్చి అంధమూషలో బెట్టి కొలిమిలో యూదినచో గుటికయగును. దానిని నోటధరించినచో సర్వసిద్ధుల నిచ్చును. 48

## వ్యోమగుటిక (శస్త్రస్తంభకరం)

శ్లో. శూలినం శక్తిసంయుక్తం రత్నాదిగుణభూషితమ్
వస్త్రస్థంచ శరస్థంచ సర్వాయుధనివారణం 49

టీ. పాదరసమునకు అభ్రకము మొ॥ శక్తిగణమును వజ్రాది రత్నములనుగూడ శిక్షింపజేసి గుటికగాజేసి నోటియందుగాని చేతియందుగాని ధరించినచో సర్వశస్త్రములను వారించును. అనగా శస్త్రములవల్ల శరీరము ఛేదింపబడదు అని భావము. 49

## మాక్షికబద్ధగుటిక (పలితహారము)

శ్లో. వ్యోమ మాక్షిక సత్వంచ తారం తామ్రం సుర్ణాయసం
సూతకేన సమాయుక్తం రత్నాది గుణభూషితం 50
గుటీబద్ధావరారోహే మధురత్రియ సంయుతా
వక్త్రస్థా నాశయేత్సాక్షాత్ ఫలితం నాత్రసంశయః 51

టీ. అభ్రకసత్వము - మాక్షికసత్వము - వెండి - రాగి - కాంతము - వజ్రాదిరత్నములు - వీటిని పారదమందు జారణచేసి 50

గుటికగాజేసి మధురత్రయము (తేనె-పంచదార-నెయ్యి) వీటితో కలిపి ముఖమందు ధరించినచో పలితమును హరించును. 51

## వ్యాఘ్రీగుటిక (సర్వసిద్ధికరం)

శ్లో. శివం శక్తి సమాయుక్తం రత్నానిసిత గోనసః
హేమతారౌ స్తథాభానుః సమభాగానికారయేత్ 52

శ్లో. స్త్రీరజో వ్యాఘ్రీకందస్థం పట్టసూత్రేణవేష్టయేత్
సిద్ధకేన పునర్వేష్ట్య గుహ్యస్థానే నిధాపయేత్ 53
రణేరాజ కులేద్యూతే దివ్యకామేజయోభవేత్



టీ. రసమునకు అభ్రకసత్వమును జీర్ణముచేసి అందు వజ్రాదిరత్నములు-శిలలవైక్రాంతము-బంగారం-వెండి-రాగి-వీటిని జీర్ణింపజేసి. 52

దానికి స్త్రీ రజస్సునుజేర్చి వ్యాఘ్రీకంద గర్భమున ఉంచి దానికి పట్టు దారమునుజుట్టి దానిని కరగించిన మైనంలోముంచి పైకిదీసి చల్లారినపిదప దానిని గుహ్యస్థానములో ధరించినచో, యుద్ధము - రాజకొలువు - జూదము - కామసంభోగకాలము వీటియందు జయమునందును. 53

## వజ్రబద్ధగుటిక (సర్వసిద్ధికరం)

శ్లో. సుబద్ధం సూతకం చైవ వజ్రమభ్రకమేవచ 54
హేమ తారం తథాశుల్బం సమభాగాని కారయేత్
విధివత్ గుటికా హ్యేషా వక్త్రస్థా సర్వసిద్ధిదా 55

టీ. బద్ధపాదరసము-వజ్రము-అభ్రకము 54

బంగారము-వెండి-రాగి-వీటిని సమభాగములుగా గ్రహించి విధిప్రకారముగా గుటికనుజేసి నోటధరించినచో సర్వసిద్ధులనిచ్చును. 55

## వైక్రాంతగుటిక (జరామరణహారం)

శ్లో. వైక్రాంతం తాభ్రిక కాంతంతు సస్యకంతు సురోయసం
విభీతకాది సంభూతం కాంతం హేమ సమంభవేత్ 56
సమావర్త్య తతసూతే యోజయేత్ పాదయోగతః
కుమారీరసే సంఘృష్టాకృతైషా గుటికాశుభా 57
జరామృత్యుహారీచైషా వక్త్రస్థా నాత్ర సంశయః

టీ. వైక్రాంతము - అభ్రకము - కాంతము - మైలతుత్థము-ద్రావకకాంతము-తానికాయ మొదలగువానితో శుద్ధిచేయబడిన కాంతము-వీటి సత్వములు-బంగారము వీటిని సమభాగములుగా గ్రహించి 56

మూసలో కరిగించి దానికి నాలుగురెట్లు బద్ధరసమును గలిపి కలబంద రసముతో నూరి, గుటికజేసి నోటధరించినచో జరామృత్యువులను హరించును. 57

## వైక్రాంతగుటిక (జరామృత్యుహరం-వేధకరం)

శ్లో: రక్తవైక్రాంత సత్వంతు సహ హేమ్నాచగాలయేత్ 58
సమంతు జారయేత్సూతే సారయిత్వా సమేనచ
సహస్రాంశేన లోహాని విధ్యతేనాత్ర సంశయః 59
వైక్రాంతగుటికా హ్యేషా వక్త్రస్థా సర్వసిద్ధిదా

టీ. రక్తవైక్రాంత సత్వమును బంగారముతో సమంగా కలిపి కరిగి 58
దానిని పాదరసములో సమజారణజేసి పిదప సమముగా సారణజేసినచో అయ్యది సహస్రవేధియగును. సందియము లేదు. 59
ఈ వైక్రాంత గుటికను నోటనుంచుకొనిన సర్వసిద్ధులనిచ్చును.

## వైక్రాంతగుటిక (వేధకరం-దివ్యదేహకరం)

శ్లో. పునరన్యత్ప్రవక్ష్యామి ప్రయోగం భువిదుర్లభం 60
చూర్ణయిత్వాతు వైక్రాంతం దుగ్ధమధ్వాజ్యసంయుతం
ఈషట్టంకణ సంయుక్తం అంధమూషాగతం ధమేత్ 61
తత్సర్వం సహ సూతే మర్ధయిత్వా విచక్షణః
గుటికాం తు తతో బద్ధ్వా ముఖ మధ్యే చధారయేత్ 62
శ్లో. జాయతే దివ్యదేహస్తు మాసమాత్రంచధారణాత్
రసబంధంచ కురుతే ఇంద్రగోపక సన్నిభం 63
సహస్రవేధీచ భవేత్ సర్వలోహానివిధ్యతి

టీ. ఇంకొక దుర్లభమగు ప్రయోగమును జెప్పుచున్నాను. 60
వైక్రాంతమును పొడిజేసి పాలు - తేనె - నెయ్యి - వీనితో గలిపి కొద్దిగా వెలిగారమును జేర్చి అంధమూషలో బెట్టి యూదవలెను. 61



పిదప దానికి సమం బద్ధరసమునుగలిపి మర్దించి యథావిధిగా గుటికను జేసి ముఖమున మాసకాలము ధరించినచో 62
దివ్యదేహముగలవాడగును. ఈ గుటిక ఇంద్రగోప పురుగువలె ఎఱ్ఱగా నుండును. పాదరసమును బంధించును. 63
సహస్రవేధియగును. సర్వలోహములను వేధించును.

## వైక్రాంత గుటిక

శ్లో. సత్వం వైక్రాంతకస్యైవ రసేనచ సమాయుతం 64
జారితం సమహేమ్నాచ శిలాభాండే నిధాపయేత్
మాసమాత్రోషితో భూత్వా, తతో వక్త్రేచధారయేత్ 65
తమాదాయరసం దివ్యం దివ్యదేహధరో భవేత్

టీ. వైక్రాంత సత్వమును పాదరసముతో గలిపి జారణజేసి పిదప బంగారమునుగూడ సమంగా జారణజేసి రాతికుండలో బెట్టి (పాతిబెట్టి) మాసాంతమందు దీసి నోటధరించవలెను. దివ్యదేహముగలవాడగును. 64,65

## చపలబద్ధరసం (దేహ-లోహ-వేధకరం)

శ్లో. శ్వేతాః కృష్ణాః రక్తపీతాః చపలాః స్యుశ్చతుర్విధాః 66
క్రమయోగేన చైతేషాం రసబంధస్తుజాయతే
లాంగలీ కరవీరంచ చిత్రకం గిరికర్ణికా 67
స్త్రీస్తన్యం టంక సౌవీరం మూషాలేపంతుకారయేత్
చపలాత్ ద్విగుణం సూతం సూతాత్ ద్విగుణ కాంచనం 68
నష్టపిష్టంతు తంకృత్వా అంధమూషాగతం ధమేత్
తత్రస్థంచ రసేంద్రంతు ఖోటం భవతి శోభనం 69

నాగం శతాంశతో విద్ధం గుంజావర్ణంతు జాయతే
తేన నాగశతాంశేన విద్ధంశుల్బారుణం భవేత్ 70

తేన శుల్బ శతాంశేన తారం విద్ధంచ కాంచనం
యథాలోహే తథాదేహే నాన్యథాజాయతే క్వచిత్ 71

టీ. చపలములు తెలుపు - నలుపు - యెరుపు-పసుపు-ఆకుపచ్చ రంగులచే నాల్గు జాతులుగానుండును. 66

వీటి క్రమయోగముచే అనగా చారణ జారణాది క్రియలచే రసము బద్ధమగును. పొత్తిదుంప-గన్నేరు-చిత్రమూలము-దింటెన 67

చనుబాలు- వెలియారము -పులికడుగు- వీటికల్కమును మూసకు లేపంజేసి అట్టిమూసలో చపలము 1భా, పాదరసము 2భా, బంగారం 4భా. 68

వీటిని సప్తపిష్టియగువరకు మర్దించి గుటికజేసి బెట్టి ఆమూసను చీలజేసి కొలిమిలో యూదినచో అందు రసము చక్కని ఖోటమగును. 69

దానితో నూరురెట్లు సీసమును వేధించినచో ఆసీసము గురివెందపూస రంగుగలదగును. అట్టిసీసముతో నూరురెట్లు రాగినివేధించినచో ఆరాగి అరుణవర్ణంగలదగును. 70

అట్టిరాగితో నూరురెట్లు వెండిని వేధించినచో ఆవెండి బంగారమగును, వెండిని యీరాగి యెట్లువేధించెనో యట్లే దేహమునుగూడ వేధించును అనగా దివ్య శరీరమును జేయునని భావము. వేరువిధము కాజాలదు. 71

ఖోటబద్ధరసము (వేధకరం)

శ్లో. చపలస్యచ షడ్భాగాః తారస్య సప్తకీర్తితాః
అష్టాభాగాని హేమస్య సూతస్య నవదాపయేత్ 72

త్రింశద్భాగాః స్యురేవైతే కర్తవ్యాశ్చ విచక్షణైః
చిత్రకం కరవీరంచ లాంగలీ గృహవిష్టకం 73

బీజపూర రసైర్మర్ద్య మూషాలేపం తుకారయేత్
అంధమూషాం ధమేత్తంతు ఖోటం భవతి శోభనం 74



తేనఖోట శతాంశేన నాగం విద్ధారుణం భవేత్
తేన నాగేనశుల్బంతు విద్ధం గుంజారుణం భవేత్ 75

తేన శుల్బేన తారంతు హేమం భవతి శోభనం
ఏతత్ఫల విధానేన బంధమాయాతి సూతకం 76

టీ. చపలము 6భా, వెండి 7భా. బంగారము 8భా, పాదరసం 9భా. 72

ఇవన్నియు మొత్తము 30 భాగములగును. చిత్రమూలము - గన్నేరు - పొత్తిదుంప - కరిధూపము 73

వీటిని మాదీఫలరసంతో నూరి కల్కంజేసి దానితో మూషకు లోన లేపముజేసి అట్టిమూషలో పైనజెప్పిన 30 భాగములనుబెట్టి మూతమూసి చీలజేసి కొలిమిలోబెట్టి యూదినచో మనోహరమైన ఖోటమగును. 74

దీనిని కరిగించిన సీసములో నూరవవంతు వేసినచో ఆసీసమంతయు యెర్రగానగును. అట్టిసీసముతో రాగిని వేధించినయడల రాగి గురివెందపూసవలె యెర్రనగును. 75

అట్టిరాగితో వెండిని వేధించినచో అది బంగారమగును. ఇట్లుచేయుటకు ఫలవిధానమందురు. ఇట్టి ఫలవిధానముచేత పాదరసము బద్ధమగును. 76

ఖోట బద్ధరసము

శ్లో. ద్రవ్యైర్మహారసైర్యుక్తో బధ్యతే సూతకోవరః
ఖోటంతు చూర్ణ వేధంతు జాయతే నాత్ర సంశయః 77

యథాలా భౌషధీఘృష్టం సబీజం సూతబంధనా
మహా రస సమాయుక్తం ఔషధీ ద్రవ్యసంయుతం 78

హేమాభ్రతార తామ్రంచ కాంతం తీక్ష్ణంత్రపుః అహిః
వైక్రాంత విమలౌ శైలమాక్షీకం చపలస్తథా 79

రసశ్చ రసకశ్చైవ స్రోతోంజనం తథాష్టమం
దివ్యౌషధీ సమాయుక్తం ద్రవ్యైః స్థావర జంగమైః 80

సమ్యగ్గురుప్రసాదేన సిద్ధ చక్రప్రసాదతః
క్రమం జ్ఞాత్వా ప్రయత్నేన బధ్యతే నాత్ర సంశయః 81

టీ. చెప్పబోవు ద్రవ్యములతోను మహారసములతోను పాదరసము బద్ధమగును. ఇట్లు బద్ధమైన రసమును ఖోటబద్ధరసమందురు. దీనిని చూర్ణించి ఆ చూర్ణముతో వేధచేయుదురు. 77

చేయువిధానమెట్లన:- యథాలాభముగా దొరికిన ఓషధులతో నూరబడిన సబీజపారదము అనగా బీజ జీర్ణమైన పాదరసమును మహారసములతో గలిపి ఔషధీ ద్రవ్యములతో జేర్చి 78

బంగారు - అభ్రకము - వెండి - రాగి - కాంతము - ఉక్కు - తగరము-సీసము-వైక్రాంతము - విమలము - శిలాజతు - మాక్షికము - చపలము 79

రసము - రసకము అనగా కఫరి - స్రోతోంజనము-వీటిని దివ్యౌషధులతోజేర్చి ద్రావకకాంతం మొదలగు స్థావర ద్రవ్యములతోను - బలివస మొదలగు జంగమ ద్రవ్యములతోనుగూడా జేర్చి 80

గురుకటాక్షముతోను రససిద్ధుల అనుగ్రహముతోను క్రియను నెరిగి యత్నపూర్వకముగా (క్రియను జరిపినచో అనుమాట అధ్యాహారము) పారదము బద్ధమగును. 81

## రస బంధనము

శ్లో. చాండాలీరాక్షసీ చాథకుండ గోళోద్భ వైరజైః
బీజం సూతంచ వైక్రాంతం మర్దయేత్ ప్రహర ద్వయం 82
శుష్కంతు గోలకం కృత్వా అంధమూషాయాం నిధాపయేత్
ఛాయా శుష్కంతతః కృత్వా పుటేత్ కర్ష తుషాగ్నినా 83
అంధమూషా గతం ధ్మాతం ఖోటం భవతి శోభనం
రుదంతీ ఉచ్చటా పీరాశం (శృం) గీఛాయాచ కర్తరీ 84
రక్తస్నుహీ క్షీరమోటీ పుష్పకాశీ తథాష్టమీ
నాగపర్ణీ చ బోకానా తథా వైశ కస్తుకం విషం 45



వనరాజా వనా చైవ తథా వాయస కండకం
పీతం చిత్రం తథా రక్తం నాయికం దశమస్తథా 86
ఏభిస్తు స్పర్శమాత్రేణ క్షణాత్ స్యాత్ బద్ధ సూతకః.

టీ. మూడో అధ్యాయం 82 శ్లోకమే ఇచట కొద్దిమార్పుతో వ్రాయబడెను.

చాండాలీ అనెడి దివ్యౌషధి తులసీ - యెర్రదేవకాంచనము - దొండతీగ - వీటి రజస్సులతో అనగా రసములతో (ఇచట రజశ్శబ్దము అకారాంతముగా ప్రయోగింపబడెను. ఇది రసవాచకము) స్వర్ణబీజము-పారదము-వైక్రాంతము-వీటిని రెండు యామములు మర్దించి 82

గోళీగాజేసి నీడను యెండించి అంధమూసలోబెట్టి యేరుపిడకలపొడి - ఉమక-వీటితో మోతాదుగా పుటంబిడవలెను. 83

పిదప దానిని వేరొక అంధమూషలోబెట్టి క్రిందజెప్పెడి ఔషధులను యథాలాభంగా గలిపి కొలిమిలో యూదినచో చక్కని ఖోటమగును. రుదంతి (అడవి శనగ)-ఉచ్చటా దివ్యౌషధి) - కూతురుబుడమ - శృంగివిషముతో తుల్యమగు విష విశేషము-కర్తరీయనెడి స్థావరవిషము (ఇదిత్వక్సారము) 84

యెర్రజెముడు అనెడి జెముడుభేదము - చిన్నముత్తవ పులగమువంటి దివ్యౌషధి - రెల్లుభేదము - నాగలత - బోకానా - సక్తుకవిషము 85

ఆరెచెట్టు - అడవివాయసకండకము అనగా వాయసతుండకము అనగా కాకతుండీలత - పచ్చపువ్వుల చిత్రమూలము-యెర్రపువ్వుల చిత్రమూలము-నాయిక అనే ఔషధి-వీటి సంబంధవశముచే పారదము క్షణమాత్రమున బద్ధమగును. 86

## ఖోటబద్ధరసము

టీ. దేవదాళీ తథా తుంబీ కర్కోటీ కారవేల్లికా 87
జపీచీదంతినీ బీజం మహాకాళీ స్వయంవరా
శణోత్థ పీలుకా బీజా, గోజిహ్వా చపటోలికా 88
కాక జంఘాచ బిల్వంచ ఔషధ్యః పంచ వింశతిః
ఏకైక మాషధీ బీజం మారయేద్ర సభైరవం 89

చాండాలీ రాక్షసీ పుష్పై రథ మధ్వాజ్యటంకణైః
మహా రసానా మేకంవా అథవా అభ్రకం దదేత్ 90

నాగవంగ సమం సూతే హేమతారం తథా పినా
సత్వ ద్రుత్యోథ వా దత్వా మర్దయేత్త్రి ప్రహరత్రయం 91

ఛాయా శుష్కం తతః కృత్వా తుచకస్త్వాగ్ని నాపుటేత్
తతో అంధగతం ధ్మాతం ఖోటం భవతి శోభనం 92

టీ. డావరడంగి - చేలిఆనప - గొడ్డుఆగాకర - అడవికాకర 87

జపీచి అనెడి ఓషధివిశేషము - నేపాళములు - అవగూడతీగ - స్వయంవగా యనెడి ఓషధి-జీకణివిత్తులు-కొండగోగువిత్తులు-యెద్దునాలుక చెట్టు-చేనుపొట్ల 88

కాకజంఘ-మాలడు-25 దివ్యౌషధులు-అనెడి యీ ఓషధులలో యేదొయొక్కటైననూ పాదరసమును మారణజేయగలదు. 89

మరియు; చాండాలి అనెడి దివ్యౌషధి-తులసిపువ్వులు - తేనె - నెయ్యి - వెలియారం-మహారసములలో యేదైనా యొకదానినిగాని లేక అభ్రకమునుగాని జేర్చి 90

పిదప సీసము - తగరము - వీటికి తుల్యముగా బంగారము - వెండినిగాని లేక మాక్షికసత్వాదులనుగాని లేక స్వర్ణద్రుతి మొదలగువాటినిగాని పాదరసమునకు జేర్చి మొత్తమునంతను మూడుయామములు మర్దించవలెను. 91

గానిని నీడ నెండించి యేరుపిడకలపొడి - ఊమక - వీటి నిప్పులో పుటమిడి పిదప దానిని అంధమూషలో దివ్యౌషధులతోగూడ కలిపిపెట్టి కొలిమిలో యూదినచో చక్కని ఖోటమగును. 92

## ఖోట బద్ధరసము

శ్లో. రంభా వీరాస్నుహీ క్షీరం కంచుకీచ విదారికా
దీనారీ చైవ గోరంభా మీనాక్షీ కాకమాచికా 93
ఏభిస్తు మర్దిత-సూతః పునర్జన్మన విద్యతే



## చతుర్ధాధికారము

టీ. అరటి - కూతురుబుడమ - జెముడుపాలు-కంచుకికందము - నేలగుమ్మడు-పిల్లడుగుచెట్టు-అరటిభేదము - సోమలత - కాచిచెట్టు - ఈ ఓషధులతో మర్దింపబడిన పాదరసమునకు పునర్జన్మ లేదు. అనగా నిరుద్ధమగు భస్మయగునని భావము. 93

## ఖోటబద్ధరసము

శ్లో. చక్రాంకా విష్ణుక్రాంతాచ బలాచ తులసీ తథా 94
మహా సోమాహివల్లీచ తథా సూర్య ప్రవర్తకః
ఏభిస్తు మర్దిత సూతః పునర్జన్మనవిద్యతే 95

టీ. సుదర్శనాలత - విష్ణుక్రాంతము - ముత్తవపులగము - తులసి 94

మహాసోమ మనెడి సోమలతాభేదము - నాగవల్లి - పొద్దుతిరుగుడు - అనెడి ఈ ఓషధులతో మర్దింపబడిన పాదరసము తిరుగా జన్మలేకుండా మారణమై భస్మయగును 95

## ఖోటబద్ధరసము

శ్లో. స్నుహీ క్షీరంచ కాంజీరం కంచుకీచ రసస్తథా
కనక బీజేచ లాంగల్యా వారుణీ విషముష్టికా 96
పలాశ మూల నిర్యాసే పేషయే త్సూతకం బుధః
హేమ్ని సమే సమం సూతం పిష్టికాంకార యేద్బుధః 97
మహారసాత్ పిష్టికార్ధే మర్దయే దౌషధీరసైః
ప్రహరత్రయం మర్దయిత్వా గోలకంకారయేద్బుధః 98
పీఠికాం(పిష్టికాం) బంధ యిత్వాతు గంధతైలే విపాచయేత్
అంధమూషం పుటం దత్వాతతో అంధగతం ధమేత్ 99
తత్ ఖోటం జాయతే సాక్షాత్ ధర్మ కామార్థ మోక్షదం
సౌవీరం టంకణం కాచం దత్వాదత్వాతు ధామయేత్ 100

అక్షీణం మిళితే హేమ్ని సమావర్తంతు జాయతే
భక్షణా దేవసూతస్య దివ్యదేహీ భవెన్నరః
విందతే సర్వలోహాని రంజితః క్రామితోరసః 101

టీ. జెముడుపాలు-పెద్దతుమ్మి-కంచుకికందము-శిలారసము-ఉమ్మెత్తవిత్తులు-స్వర్ణబీజము - పాత్రిదుంప - పెద్దదంతి - విషముష్టి

వీటిని పాదరసం బంగారం వీనితోకలిపి మోదుగవేళ్ళ రసంతో మర్దించి 96
పిష్టికను జేయవలయును

ఆ పిష్టికలో సగము వైక్రాంతము మొదలగు మహారసమునుజేర్చి పైజెప్పిన 97
ఓషధుల రసములతో మూడుయామములు మర్దించి గోళకమునుజేసి

ఇట్టి పిష్టిబంధమును గంధతైలమందు (గంధకమును కలిపిన నూనెలో) పాక 98
మునుజేసి అంధమూసలోబెట్టి పైప్రకారం యేరుపిడకలపొడి - ఊమక - వీటిలో
పుటమిడి పిదప దానిని అంధమూసలోబెట్టి కొలిమిలో యూదవలెను

అది ధర్మార్థ కామమోక్షములనెడి చతుర్విధ పురుషార్థములను సాధించెడి 99
దివ్యమైన ఖోటమగును. కొలిమిలో యూదునపుడు ఖోటశుద్ధికొరకు సావీరము -
వెలియారము-గాజు-వీటిపొడిని పలుమార్లు వాపముచేయుచుండవలెను

అందు కలిపిన బంగారము కరగి రసము అగ్నిసహమై రెండును కలసిపోవును. 100
అద్దానిని సేవించుటచే మానవుడు దివ్యదేహముగలవాడగును

ఈ ఖోటమునకు రంజన - క్రామణ సంస్కారములుచేసినచో సర్వలోహము 101
లను వేధించి బంగారునుజేయును.

## రసభస్మవిధి

శ్లో. చంద్రవల్లీ మృగదూర్వా పక్వ బింబా తథైవచ
కాంక్షీలాక్షాచ కరవీరం బీజం చోన్మత్త కస్యచ 102
కాకాండీ ఫల సంయుక్తం మర్దయేత్తు విచక్షణః
హేమ్నస్సమే సమం సూతం పీఠకాంకారయేద్బుధః 108
అథవా తా రతః పిష్టిం కారయిత్వా సమేసమం 104



మహారసం పీఠకార్ధేన మర్దయే దౌషధీరసైః
పరిహారత్రియం మర్దయిత్వా గోళ కంకార యేద్బుధః 105
అంధమూషా్య కృతం గోలం ఛాయా శుష్కంతు కారయేత్
లఘుంపుటం తతో దత్వా తతస్సిద్ధ్యతి సూతకః 106
మృగదూర్వోక్త మరసైః సూతకస్య చమారణం
త్రియాణాం మూల గాంగల్యాః రామశేన విహన్యతే 107
హేమాద్యా పిష్టికా పూర్వవత్

టీ. సోమలత - గండదూర్వ - చేతిదొండ 102

పటిక - లక్క - గన్నేరు - ఉమ్మెత్తవిత్తులు- కాకాండోలాఫలము (ఇది పెద్ద
దూలగొండకాయవలె ఉండును) వీటితో రసమును మర్దించి 103

రసమునకు సమం బంగారునుగలిపి పిష్టినిజేయవలెను. లేక వెండిని సమ
భాగంగా గలిపియైనా రసపిష్టిని జేయవచ్చును. ఇచట వికల్పమునకు తాత్పర్యము;
స్వర్ణక్రియలో బంగారముతోను రజతక్రియలో వెండితోను పిష్టిని చేయవలెనని
గ్రహింపవలెను 104

ఇట్లుచేసిన పిష్టికలో సగభాగము వైక్రాంతము మొ॥ మహారసములలో
యొకదానినిజేర్చి పై ఓషధీరసములతో బాగుగా 3 యామములు మర్దించి
గోళమునుజేసి 105

నీడనెండించి అంధమూషలోబెట్టి కర్షాగ్నితో లఘు పుటంబిడినచో రసము
సిద్ధించును 106

పిదప గండదూర్వా రసములతో పలుమార్లు పుటమిడినచో పారదము
మారణమగును. లేక పై యోగములో జెప్పిన పాత్రిదుంప మొదలు మూడుఓషధుల
తోను (అనగా పాత్రిదుంప-పెద్దదంతి-విషముష్టి-వీటితోను) ఇంగువతోను మర్దించి
పుటమిడినచో రసము మారణమగును 107

పై యోగములోవలెనే హేమపిష్టికొరకు క్రియలనుచేయుట మరువరాదు.

## పిష్టికా బద్ధరసము (అగ్ని సహము)

శ్లో. కాంజీర బీజం సురసారసంచ సఆర్ద్రపిండం రజనీయుతంచ
హాలోత్త మాఖ్యం కుహుడంబి వజ్రి వ్రతైస్తు సూతె
దృఢపక్ష చ్ఛేదః 108

శూలినీ రస సూతంతు స్రోతోంజన సమన్వితం
హేమ్నస్సమే సమం సూతం పీఠికాంకారయేద్బుధః 109

(శేషం పూర్వవత్) ప్రిహాక్రమేణ సంమర్ద్య గోల కం
కార యేద్బుధః

స్రోతోంజనం సతగరం సృష్టిత్రియ యుతం రసం 110
ధ్మాతోగ్నిం సహతేక్షి ప్రింసూతక స్సర్వ కర్మకృత్

టీ. పెద్దతుమ్మి విత్తులు - తులసిఆకు రసము - అల్లము-పసపు-ఘాటుసారా - కుహుమనగా రాజబదరము దాని ఫలములతో తుల్యమగు ఫలములుగల ఓషధి విశేషము- త్రిధారిజెముడు - వీనితో పాదరసమునకు దృఢముగా పక్షచ్ఛేదమగును. అనగా పాదరసము అగ్నిసహముగునని భావము
108

పాదరసమును స్రోతోంజనముతో గలిపి పాదరసమునకు సమభాగం బంగారమునుజేర్చి శూలిని అనెడి తృణ విశేషముతో మర్దించి పిష్టికను జేయవలెను 109

మిగిలిన ప్రక్రియ మునుపటివలెనే జేయవలెను. మూడుయామములు మర్దించి గోళకమునుజేసి దానితో స్రోతోంజనము - గ్రంధితగరము - సృష్టిత్రయము (ఆర్తవ - రజస్సు- పురుషశుక్రము) వీటినిగలిపి
110

కొలిమిలోయూదినచో పారద మగ్నిసహమై సర్వకార్యములను సాధించును.

## దేహ లోహ వేధ కరదివ్య రసము

శ్లో. రత్నాద్యాః ద్రావితాః పూర్వేగగనాద్యాః సర్వధాతవః 111
తీక్ష్ణాద్యా ఆయ సానాంతే మాక్షికాది మహారసాః
గంధకాద్యా ఉపరసాః తాలాద్యా స్సర్వధా తవః 112



ద్రుతిభిర్బ ధ్యతే సూతః క్షణబంధ ఉదాహృతః
పీఠికా-ద్రుతి-సంకోచే త్రివిధం బంధముత్తమం 113

ఉత్తమా జారణా ఖ్యాతా రసవాదే రసాయనే
తస్మాత్త జ్జారయిత్వాదౌ గగనం తదనంతరం 114

తతో మాక్షిక సత్వంచ సువర్ణం తదనంతరం
గర్భే సంద్రావ యిత్వాతు తతో బాహ్యద్రుతిం దదేత్ 115

తేన క్రమ క్రమేణైవ యావత్ఖోటా కృతిర్భవేత్
గుటికా సర్వబంధేషు తత్ ఖోటం యోజ యేద్బుధః 116

దివ్యౌషధీన్ తతో దత్వా పుటేత్కర్ష తుషాగ్నినా
తతో ధృత్య ప్రయత్నేన హఠాగ్నా ధామయేద్రసం 117

ఖోటంతు భవత్తేఽ(జాయతే)దివ్యంత రుణాదిత్య సన్నిభం
తతో పి టం కణం కాచం దత్వాదత్వాచ శోధయేత్ 118

శ్వేతేతు శ్వేత ద్రివ్యేణ రక్తే రక్తైస్సురం జనం
క్రామణం నాగవంగాభ్యాం రసేంద్రస్యమతంబుధైః 119

అభ్రిక జారణ మాదౌ గర్భద్రుతి జారణంచ హేమ్నాంతే
యోజానాతినహాదీ రససిద్ధి స్తస్యదూ రతరా 120

గగనం సర్వలోహాని హార బీజో పమానిచ
మేళకే సుఖ సాధ్యాని వహ్నిస్థాన్య క్షయాణిచ 121

తైస్తు స్పర్శనమాత్రేణ క్షణాద్ద్రివతి సూతకః
అభ్రకం హారబీజంచషోడశాంశేన కాంచనం 122

ధ్మాతం ప్రకాశ మూషాయాం రత్న చూర్ణేన
వేధయేత్ (బంధనాత్)

దక్షిణా వర్తితం ధ్మాతం హారబీజేన మేళకం 123
మూషాం త్యక్త్వా వరాహో హే తిష్ఠతే ఖగవద్రసః
రాజ కార్ధార్ధ మాత్రేణ పర్వతానపి వింధతి 124

భక్షణా త్తస్య సూతస్య భవేద్రుద్ర సమో నరః
క్రీడతే సప్తలోకేషు శివరూప పరాక్రమః 125

టీ. పూర్వమందు ద్రుతులుగా జేయబడిన రత్నాదులు - అభ్రకం మొదలగు సర్వధాతువులు 111

ఇనుములలో ఉక్కు మొదలగు ఇనుములు మాక్షికము మొదలగు మహారసములు-గంధకము మొదలగు ఉపరసములు-తాళకము మొదలగు సర్వధాతువులు 112

(వీనియొక్క అనెడిమాట అధ్యాహారము) ద్రుతులతో పాదరసము బద్ధమగును. అట్టి బంధమునకు క్షణబంధమని పేరు. మరియు, పిష్టికాబంధము అనగా పిష్టికాబంధము - ద్రుతిబంధము - సంకోచబంధము అని రసబంధములు మూడువిధములుగా నున్నవి 113

రసవాదమందు - రసాయనపు క్రియలోనూగూడ జారణ సంస్కారము మిగుల శ్రేష్ఠమైనది. గాన ముందుగా రసమందు అభ్రకమును జీర్ణింపజేసి 114

పిదప మాక్షికసత్వమును తరువాత బంగారమును జీర్ణింపజేసి పిదప గర్భద్రుతినిజేసి ఆవెనుక బాహ్యద్రుతి సంస్కారమునుజేసి 115

ఇట్టి క్రమముగా రసము ఖోటాకృతిని బొందువరకుసంస్కరించుచుండవలెను సర్వబంధములయందునూ ఆ ఖోటమునే ఉపయోగింపవలెను 116

అనగా ఖోటమును అంధమూసలోబెట్టి దివ్యౌషధులనుజేర్చి యేరుపిడకల పొడి-ఉమక వీటితో లఘుపుటంబిడవలయును. పిదప గాఢాగ్నిలోబెట్టి యూదవలెను. 117

ఉదయించుచున్న సూర్యునిబోలిన దివ్యమగు ఖోటమగును. అపుడు వెలియారము - గాజుపొడి వీటిని పలుమార్లు అఖోటమందు వాపమునుజేసి శుద్ధిచేయవలెను. 118

తారక్రియలలో శ్వేత ద్రవ్యగణముతోను పీతక్రియలలో రక్తవర్ణముతోను రంజన సంస్కారమును జేయవలెను. పిదప సీసము - తగరము అని వానితో క్రమముగా పీత-తారక్రియలలో రసమునకు క్రామణ సంస్కారమును జేయవలెను 119



ప్రథమమున రసమందు అభ్రకజారణయున్ను చివరకు స్వర్ణముయొక్క గర్భద్రుతి జారణలున్ను యేసాధకుడు చేయుటయెరుగడో అట్టివానికి రససిద్ధి దూరమున యుండును. అనగా రససిద్ధి గలుగనేరదని భావము 120

అభ్రకము - స్వర్ణాది సర్వలోహములు - వీటిని పాదరసమువలె ద్రుతులను జేసినచో మేళనక్రియలో సుఖముగా మేళనము నందగలవు; అగ్నియందు క్షీణింపజాలవు. 121

అట్టివాటి సంపర్క మాత్రముచేతనే పారదము గర్భద్రుతినందును. మరియు అభ్రకము - పాదరసము - పదియారవవంతు బంగారము 122

వీటిని ప్రకటమూసలోబెట్టి రత్నచూర్ణమునుగూడ గలిపియూదినచో బంధన ధర్మమునందుటవలన బాగుగా ఆవర్తితమై అనగా కరిగి రసముతో రత్నాదులు కలసిపోవును 123

హేవరారోహే! అట్లు కలసిన యాఖోటము పాదరసమువలె నిర్లిప్తమై మూస కంటుకొనక సూర్యబింబమువలె ప్రకాశవంతమై యుండును. అర్ధాని రాజికార్ధార్ధభాగముతో అనగా ఆవగింజలో నాల్గవవంతుతో పర్వతమంత ప్రమాణముగల తామ్రాది ధాతువులు వేధింపబడును 124

అట్టి పాదరసమును సేవించిన మానవుడు రుద్రతుల్యుడై శివుని స్వరూపము - పరాక్రమముగలవాడై యేడులోకములలోగూడ స్వేచ్ఛగా విహరింపగలడు 125

రసమందు సర్వలోహ క్రామణము

శ్లో. వజ్రకందం గుడూచీచ ఉచ్చటాది సమన్వితం
అభ్రకం క్రమతే శీఘ్రం అన్యథా నాస్తి సంగమం 126
మాక్షికంచ విషం గుంజా టంకణం స్త్రీ రజస్తథా

స్త్రీ స్తన్యేన సులిప్తంతు సర్వ ద్వంద్వాని మేళయేత్ 127
జీవం హివోయ్యమ వాషాణైః క్రోష్ట జిహ్వా సుభావితం
క్రామణం సర్వలోహానాం దుర్తీనాం సర్వమేళనం 128
అశ్వస్య లాలాలశునార్ద్రకంచ వంశస్య పత్రాణి పటంకణాని
ఏషపరివేశో గగనస్యసూతే సర్వాయసం వజ్రవిశేషతశ్చ 129
రంజతే బధ్యతే చైవ క్రమతే నాత్ర సంశయః

కాంచనం రజతం తారం మణిమంత్ర ముఖే గజం 130
కాంచీపటోల వైక్రాంతం వజ్రలోహం సదేవకం

ఏతేషాం ద్రావణం సర్వం జాయతే చరసేనతు 131

టీ. అడవికంద-తిప్పతీగ-ఉచ్చట మొదలగు దివ్యౌషధులు వీటితోకలసిన అభ్రకము రసమున తొందరగా క్రమించి మేళనమునందును వేరొకవిధముగా- క్రమింపజాలదు 126

మాక్షీకము - విషము - గురివెందగింజలు- వెలియారము- స్త్రీరజస్సు-చనుబాలు వీటికల్కమును లేపముజేసిన మూసలో సర్వద్వంద్వములున్నూ కలియును. అనగా యెట్టి దుర్మేళన లోహములైననూ మిళితములగునని భావము 127

నలుగాళ్లపామును అభ్రకము - పాషాణము మొదలగు చార్యద్రవ్యములతో గలిపి క్రోష్టజిహ్వాయ వెడి ఓషధి రసములతో భావనజేసిన కల్కము సర్వలోహములనూ రసమునందు క్రమింపజేయును-సర్వద్రుతులను మేళనముజేయును 128

నలుగాళ్ళపాము - వెల్లుల్లి - అల్లము- వెదురాకులు- వెలియారము - వీటికల్కము పాదరసమునందు అభ్రకమును ప్రవేశింపజేయును. మరియు ఉక్కు మొదలగు సమస్త ఇనుపజాతులను - వజ్రమునుగూడ విశేషముగా ప్రవేశింపజేయును 129

మరియు రంజన-బంధన - క్రామణ సంస్కారములలో రసము రంజనాదులను బాగుగా బొందును. మరియు, బంగారము - వెండి - ముత్యము - మణిముఖము అనగా వజ్రము - మంత్రముఖము అనగా బ్రహ్మ అనగా రాగి - సీసము 130

గురివెంద-చేదుపొట్ల వీటితో శుద్ధిజేయబడిన వైక్రాంతము - ఉక్కు-అనునవి పాదరసముతోగలసి ద్రవించును. పైజెప్పిన బంగారు మొదలగు ద్రవ్యముల ద్రావణము పాదరసముతోనే జరుగును 131

### రసమందు ద్రుతి జారణలు-ద్రుతి బంధములు

శ్లో. అభ్ర హేమ ద్రుతి స్సూతం త్రయ మేకత్ర మేళయేత్
క్రామణేనచ మూషాయాం లేపం దత్వా విచక్షణః 132

కర్షంతుషాగ్నినా భూమా స్వేదేన మిళతే క్షణాత్
శతవేధీ భవేత్సోపి తారారేష్మేచ్ఛ సంయుతే 133



తస్య మధ్యే యదాదేయం అభ్ర హేమద్రుతి స్సమా
కర్షం తుషాగ్నినా స్వేద్యం యావత్సూతావశేషితం 134

సహస్రవేధీ సభవేత్ నాత్ర కార్యా విచారణా
సంకలైస్సంకలైర్బద్ధో దశగుణో వేధో వర్ధతే 135

సప్త సంకలికాబద్ధః కోటివేధీ మహారసః
శరీరార్థం సదా భక్షేత్ గుంజా మేకాం విచక్షణః 136

త్రికటు త్రిఫలా యుక్తం ఘృతేన మధునాసహ
జీర్ణే జీర్ణేతు సంగ్రాహ్యం యావత్స్యాచ్చాష్ట రక్తికా 137

శతాది కోటి పర్యంతం సంకలైర్యద్గతం రసం
జీవేత్తేన ప్రమాణేన చక్రతూలీ యథా రసః 138

హేమకాంత ద్రుతిశ్చైవ శుద్ధ సూతే సమన్వితా
వేధయే త్పూర్వ ప్రమాణేన శతాద్యా కోటి మత్వగాః 139

సంకలైస్సంకలైర్బద్ధో దశగుణం వేధో వర్ధతే
సప్త సంకలికా బద్ధః కోటివేధీ మహారసః 140

భక్షయే త్పూర్వ మానేన పూర్వకాయ ఫలం లభేత్
హేమాభ్ర కాంత ద్రుతయః శుద్ధ సూతై స్సమన్వితాః 141

వేధయే త్పూర్వ వేధేన భక్ష యేత్పూర్వ యోగతః
హేమాభ్రి శుల్బ ద్రుతయః పారదేన సమన్వితాః 142

వేధయే త్పూర్వ యోగేన భక్షయే త్పూర్వ యోగతః
హేమ శుల్బం తథా కాంతం శుద్ధ సూత సమన్వితం 143

వేధయే త్పూర్వ యోగేన భక్షయే త్పూర్వ యోగతః
హేమస్థానేదదేత్తారం తార కర్మణి శస్యతే 144

వేధయే త్పూర్వ విధినాభక్షయే త్పూర్వ యోగతః
లభతే వైష్ణవం స్థానం విష్ణుతుల్య పరాక్రమః 145

విష్ణుతుల్య బలోపేతో జాయతే నాత్ర సంశయః
తారంతు భవతి తస్మాత్ తస్య శీత తనుర్భవేత్ 146

ఆరాభ్ర హేమ ద్రుతయః పారదేన సమన్వితాః
నాగంతు ప్రతివాపేన శతాంశైః స్తంభయేధ్ధ్రువం 147

ఘోషాభ్రి తార ద్రుతయః పారదేన సమన్వితాః
వంగస్య ప్రతివాపేన స్తంభ మాయాతితత్ క్షణాత్ 148

ఆరకాంత ద్రుతిర్హేమ్నః పారదేన సమన్వితా
నాగస్య ప్రతివాపేన స్తంభోభూయాచ్ఛతాం శతః 149

ఘోషం కాంతం తథా తారం పారదేన సమన్వితాః
వంగస్య ప్రతివాపేన స్తంభోభూయాచ్ఛతాం శతః 150

ఏవం ద్రుతీనాం యోగాశ్చ మయా ఖ్యాతా విధానతః
అనేన ద్రుతి బంధేన దేహ లోహ కరో రసః 151

టీ. అభ్రకద్రుతి - స్వర్ణద్రుతి - పాదరసము - యీ మూటిని వకచోట కలిపి దానినుండి కర్ష ప్రమాణమును క్రౌమణకల్కంతో వేపము జేయబడిన మూసలోబెట్టి 132

భూమిలో పాతిపెట్టి పైన ఉమక నిప్పుతో స్వేదన చేయవలెను. అపుడవి అన్యోన్యము కలుసుకొనును. అయ్యది వెండి - ఇత్తడి - రాగి అనెడి ధాతువులను శతవేధిగా వేధించును 133

దానిమధ్యలో అభ్రద్రుతిని హేమద్రుతిని తిరుగా జేర్చవలసినచో వక కర్ష ప్రమాణమును దీసి దానిలోజేర్చి ఉమక నిప్పుతో భూమియందు పైవలెనే పాదరసము మిగులువరకు స్వేదనచేయవలెను 134

అపుడది సహస్రవేధియగును. సందియము లేదు. ఇట్లే సంకలికా బంధనములు చేయుచూరాగా ప్రతి సంకలమందున్నూ దశగుణముగా వేధశక్తి వృద్ధినందును 135



ఇట్లు యేడు సంకలికలతో బద్ధమైనయెడల కోటి వేధియగును. శరీరమును జరామృత్యువులు లేకుండా చేయుటకు గుంజా ప్రమాణములో ఆ బద్ధరసమును సేవింపవలెను 136

త్రికటుకములు - త్రిఫలములు - నెయ్యి - తేనె - అనునానిని అనుపానముగా గ్రహించవలెను. తినిన ఔషధము చక్కగా జీర్ణమైనట్లు తెలుసుకొని క్రమవృద్ధిగా 8 గుంజలయెత్తు ఔషధమువరకు సేవించవలెను 137

యే పాదరసమునకు సంకలికలచే శతవేధి లగాయితు కోటివేధివరకు శక్తి పెరుగునో, ఆ పెరిగిన శక్తి ప్రమాణమునుబట్టి జీవించును. పాదరసమువలెనే మానవుడు గూడ చక్రతూలియగును. అనగా చక్రిమందలి తూలమువలె లఘిమాది సిద్ధులు గలవాడగునుఅని భావము 138

హేమద్రుతి - కాంతద్రుతి అనునవిగూడ పాదరసంతో గలిసి మునుపటివలెనే శతవేధిలగాయితు కోటివేధివరకు రసమునందు తాము నిలచినవై (శక్తిని పెంచునవి గలవని అధ్యాహారము) 139

సంకలికా బంధనములలో ప్రతి సంకలికకు పదిరెట్లుచొప్పున వేధశక్తి వృద్ధినందును. యేడు సంకలికలతో బద్ధమైన రసము కోటివేధిజేయును 140

మునుపటి ప్రమాణములోనే దానిని సేవించినచో మునుపటివలెనే శరీరమందు ఫలములనుబొందును. మరియు, బంగారము - అభ్రకము - కాంతము - వీటిద్రుతులు శుద్ధరసముతో గలసి 141

మునుపటివలెనే వేధించును. అద్దానిని మునుపటివలెనే సేవించవలెను. మరియు, బంగారము-అభ్రకము-రాగి వీనిద్రుతులు రసముతోగలసి 142

మునుపటివలెనే వేధించును. అద్దానిని మునుపటివలెనే భక్షించవలెను. మరియు బంగారము-రాగి-కాంతము-శుద్ధరసముతో కలసి 143

మునుపటివలెనే వేధించును. అద్దానిని మునుపటివలెనే భక్షింపవలెను. ఇచట తారకర్మయందు బంగారమునకు బదులు వెండిని బెట్టవలెను. 144

యీయోగముగూడ మునుపటివలెనే వేధించును. దీనినిగూడ మునుపటివలెనే భక్షించవలెను. అట్టివాడు వైకుంఠమునకుగూడ బోయిరాగలడు. విష్ణువుతో సమమగు పరాక్రమముగలవాడగును. 145

విష్ణువుతో తుల్యముగా బలముగలవాడగును. సందియములేదు. ఇచట వెండి మునుపడి భవతి అనగా ప్రభవతి అనగా ముఖ్యముగా కార్యకారియగును. అందు వలన దానిని సేవించు మానవునకు చంద్రికాంతిగల శరీరముగలుగును. 146

ఇత్తడి - అభ్రకము - బంగారము-వీటి ద్రుతులు పాదరసంతో కలసి (తయారైన ఖోటము అనుమాట అధ్యాహారము) సీసమందు శతాంశముగా ప్రతివాపము జేయబడి సీసమును స్తంభించును అనగా సీసమును బంగారుగా మార్చును 147

మరియు కంచు-అభ్రకం-వెండి - వీటి ద్రుతులు పాదరసముతో గలసి (తయారైన ఖోటము అనెడిమాట అధ్యాహారము) తగరమందు శతాంశముగా ప్రతివాపము జేయబడి తగరమును స్తభించును. అనగా తగరమును వెండిగా జేయును 148

మరియు, ఇత్తడి - కాంతము - బంగారము-వీటి ద్రుతులు పాదరసముతోగలసి (తయారైన ఖోటము) సీసమందు శతాంశముగా ప్రతివాపము జేయబడి సీసమును స్తంభించును అనగా బంగారుగా మార్చును 149

కంచు - కాంతము - వెండి - వీటి ద్రుతులు పాదరసముతో గలసి (తయారైన ఖోటము) తగరమందు శతాంశముగా ప్రతివాపం జేయబడి తగరమును వెండిగా మార్చును 150

ఇట్లు ద్రుతుల యోగములు నాచే జెప్పబడినవి. ఇట్లు ద్రుతిబంధముతో బద్ధమైన రసము దేహమును జరామృత్యువులు లేనిదానిగా జేయును. రాగి మొదలగు అల్పధాతువులను బంగారు- వెండి మొదలగు ఉత్తమధాతువులుగా జేయును 151

జలూకా బంధము

శ్లో. సూతే గర్భ నియోజతేధ కనకే పాదార్ధ నాగేధవా
పంచాంగేషు చశాల్మలీ కృతమదః శ్లేష్మాత బీజై స్తథా
తస్వేద్యోజిత కోకిలాక్ష ఫలజం చూర్ణం తిలం పత్రికా
తప్తే ఖల్వతలే నిధాయ మృదితం జాతా జలూకావరా 152

శేషాంశాః కపికచ్ఛు రోమ పటునా చంద్రావతీ తైలకం
చంద్రేటంకణకామ పిప్పలి జతేస్వేన్నాభవే త్తేజినీ



తప్తే ఖల్వతలేసు మర్దన విధిం త్రిస్సప్తకం యత్నతో
నారీణాం మదదర్ప నాశనకరీ జాతా జలూకావరా 153

బాల్యే బాష్టాంగుళా యోజ్యా యౌవనేచ దశాంగుళా
సూర్యాంగుళా ప్రగల్భేచ జలూకాత్రివిధా మతా 154

టీ. రసమందు బంగారమును సమముగాగాని సీసమును నాల్గవవంతుగాని జారణచేసి బూరుగ పంచాంగములతో దానిని సారవంతమగునట్లు మర్దించి పిదప బంకనక్కెరపండ్లతోగూడ మర్దించి పిదప నీటిగొబ్బివిత్తుల చూర్ణమును - నువ్వులను-జాపత్రినిజేర్చి తప్తఖల్వములో బాగుగామర్దించినచో శ్రేష్టమగు జలూకయగును 152

పెద్ద దూలగొండికాయల నూగు-సైంధవలవణం - చంద్రావతీతైలము - పచ్చకర్పూరం - హారతికర్పూరం - వెలియారం - పిప్పలికామ-కురువేరు ఈ 8 వస్తువులను కషాయంకాచి దానియందు పై జెప్పిన జలూకను స్వేదనము జేసినయెడల ఆ జలూక మంచి తేజస్సుగలదగును. తప్తఖల్వములో 21 సారి బాగుగా మర్దనము చేయవలెను. ఇట్లు తయారైన జలూక స్త్రీల మదమును హరించును 153

ఈ జలూక బాల్యదశలో 8 అంగుళములు - యౌవనములో 10 అంగుళములు-ప్రగల్భావస్థలో 12 అంగుళములు పొడవు గలదిగా నుండవలెను 154

జలూకాబంధము - 2

శ్లో. మునిపత్ర రసం చైవ శాల్మలీచ్ఛల్లి వారిణా
జాతీ మూలస్య తోయంచ హస్తిపాత్రోయ సంయుతం 55

శ్లేష్మాతక ఫలంచైవ పక్వం వైశ్రీ ఫలస్యచ
కోకిలాక్షస్య చూర్ణేన మర్దయేత్పారదంబుధః 156

జలూకా జాయతే దివ్యా రామాజన మనోహరా
సాయోజ్యా కామ కాలేతు కామయే త్కామినీ స్వయం 157

టీ. అవిశాకురసము - బూరుగపట్టరసము - జాజివెల్లరసము - పిండాలు అనే దుంపరసము 155

బంకనక్కెరపండ్లు-మారేడుపండు గుజ్జు-నీటిగొబ్బివిత్తుల చూర్ణము - వీటితో పాదరసం కలిపి మర్దించినయెడల 156

దివ్యమైన జలూకయగును. స్త్రీ జన మనోరంజకముగా నుండును. దానిని రతి కాలమున వాడుకొనవలెను. అట్లుచేసినవానిని కామిని స్వయంగా వరించును 157

జలూకాబంధ - 3

శ్లో. త్రిఫలా భృంగ మహౌషధ మధుసర్పిశ్ఛాగపయసి
గోమూత్రె
నాగం సప్త నిషిక్తం రస సమరంజితం జలూకాస్యాత్ 158

టీ. త్రిఫలములు - గుంటగలగర - శొంఠి - తేనె- నెయ్యి-వీటిని మేకపాలలో గలిపి అందు గోమూత్రమునుజేర్చి ఆ ద్రవములో సీసమును 7 సార్లు కరిగి పోయవలెను. పిదప పాదరసముతో గలిపి జేసిన జలూకయగును 158

జలూకాబంధము - 2

శ్లో. భానుస్వర జనసంఖ్యా ప్రమాణ సూతకం గృహీత దీనారం
అంకోల్ల రాజవృక్షే కుమారీ రసశోధనం కుర్యాత్ 159
శశిరేఖా ఖరకర్ణి కోకిలాఖ్యా పామార్గ కనకానాం
చూర్ణైస్స ఏకవింశతి దినాని పరిమర్ద యేత్సమ్యక్ 160

నిశాయాం కాంజికం ధూపం దత్వా యోనౌ ప్రవేశయేత్
బాలాం మధ్యాం గతప్రాయాం యోషాం విజ్ఞాయ
తత్క్రమాత్ 161
నీరసే భావి తంత్రీణాం ఏతాసాం రతిసంగమే
ఉన్మత్తాచోత్సుకా కాంతా స్యాజ్జలూకా ప్రయోగతః 162

టీ. 12, 7, 5 సంఖ్యలు ప్రమాణముగల దీనారముల యెత్తున పాదరసమును గ్రహించి, ఊడుగు - రేలచెట్టు - కలబంద - వీటి రసములతో శుద్ధిచేసి 159



భావంచి - మద్ది - నీరుగొబ్బివిత్తులు - ఉత్తరేణీవిత్తులు - ఉమ్మెత్తవిత్తులు-వీటి చూర్ణములనుగలిపి 21 రోజు మర్దించి (జలూకనుజేసి అన్నమాట అధ్యాహారము)160

రాత్రియందు గంటుభారంగి ధూపమునువేసి దానిని యోనియందు ప్రవేశపెట్టవలెను. బాల - మధ్య-ప్రౌఢ-యనెడి స్త్రీ వయోవస్థలను తెలుసుకొని పై జెప్పిన 12 - 7 - 5 ప్రమాణములలో జేసిన మూడుజలూకలను వ్యుత్క్రమముగా ప్రయోగించవలెను 161

రతితంత్రములలో నీరసము గలుగుచుండగా అనగా రతిక్రీడలలో బలహీనులగు పురుషులకున్ను ఈ చెప్పిన బాల - మధ్యమ - ప్రౌఢ-అనెడి స్త్రీలకున్ను రతి ప్రసక్తి కలిగినపుడు యీ జలూకా ప్రయోగములవలన యువతి పిచ్చిదానివలె మైమరచి మిక్కిలి ఔత్సుక్యముగలదగును. అందువలన భర్తయం దనురాగముగలదగునని భావము. ఇవి దంపతుల పరస్పరానురాగ వృద్ధికొరకు చెప్పబడిన ప్రయోగములు 162

మదనగోళము

శ్లో. రసభాగ చతుష్కంతు వంగ భాగంతు పంచమం
సుర సారససంయుక్తం టంకణేన సమన్వితం 163

త్రిదినం మర్ద యిత్వాచ గోలకంచ రసోద్భవం
లింగాగ్రే యోని నిక్షిప్తం యావదాయుష్య కింకరీ 164

టీ. 4 భాగములు రసము - 1 భాగము తగరము - కొద్ది వెలిగారం వీటిని తులసిరసముతో 163

మూడురోజులు మర్దించి లింగాగ్రమున పట్టించి రతిక్రీడను సలిపినయెడల వాని జీవితావధీ యా స్త్రీ వానికి వశవర్తినియై యుండును 164

మదనవలయము

శ్లో. కండూల సూరణ సుభృంగ సుమేఘనాదైః
నాగం నిషేకి తమితో వలకం (యం) రసేన
లింగ స్థితే నవలకేన (యేన) నితంబి నీనాం స్వామీ
భవేదను దినం ధన జీవ హేతుః 165

టీ. దురదగొండి - కందగడ్డ - గుంటగలగర - చిర్రి - వీటి రసములతో శుద్ధిచేయబడిన సీసముతో తొడుగనుజేసి దానిని లింగమునకు తగిలించి రతిని సలిపినచో అట్టివాడు స్త్రీలకు ప్రభువై ధనమువలె జీవనహేతువగును. అనగా ప్రాణనాథుడగును 165

## మదన వలయముతో గర్భనాశనము

శ్లో. అగ్న్యావర్తిత నాగం హర బీజే నిక్షిపే త్తతో ద్విగుణం
ముని కనక నాగసర్పా జాత్యతసీ వ్యోషకం మర్ద్యం 166
డీకేన మర్దయిత్వా గర్భిణ్యా మదన వలయకం కృత్వా
రతి సమయే వనితానాం గర్భస్య వినాశనం కురుతే 167

టీ. పాదరసమందు రెట్టింపుసీసమును నిప్పులలో కరిగించి కలిపినచో కడంగుయగును. దానితో అవిశె-ఉమ్మెత్త-నాగవల్లి-సర్పాక్షి-జాతీఫలము-నల్లఅవిశవిత్తులు-శొంఠి-పిప్పలి-మిరియాలు-వీటిని కలిపి మర్దించి 166

తుమ్మజిగురు కొద్దిగా కలిపి మర్దించి మదనవలయమునుజేసి దానితో గర్భిణీ రతిని సలిపినచో దానిగర్భము నశించును 167

## మదనవలయము

శ్లో. వ్యాఘ్రీ బృహతీ ఫలరస సూరణ తీక్ష్ణంచ కనకపత్రాణి
కపికచ్ఛు వజ్రివల్లీ పిప్పలి కామం విచకిలా చూర్ణం 168
అగ్న్యావర్తిత నాగం హర బీజం భావయేత్మైః
(ఏభిః) ద్రవ్యైః
స్మరవలయం కృత్త్వైవం వనితానాం ద్రావణం పరమం 169

టీ. వాకుడు-ములకవీటి పండ్లరసము - కంద - మిరియాలు - ఉమ్మెత్తఆకులు - దూలగొండి - నల్లేరు - పిప్పలి, కామ - దమనము వీటి చూర్ణమును 168

నిప్పులలో కరగించిన సీసమునకు సగభాగము పాదరసమునుజేర్చి చేసిన కడంగుతోజేర్చి బాగుగా మర్దించి స్మరవలయమును తయారుజేసినచో నయ్యది స్త్రీలకు ముఖ్యమైన ద్రావణముగా నుండును 169



## స్త్రీ ద్రావణము

శ్లో. టంకణ పిప్పలి కామం సూరణ కర్పూరమాతులుంగ రసైః
కృత్వాత్మాంగుళి లేపం స్త్రీణాం భగద్రావణం పరమం 170

టీ. వెలియారము-పిప్పలికామ-కందగడ్డ-పచ్చకర్పూరము - వీటిని మాదీఫల రసముతో మర్దించి తనవ్రేలికి లేపముజేసి (దానితో రమించినచో) స్త్రీలకు యోని ద్రవించును, యిది మిక్కిలి శ్రేష్టమైనది 170

## వీర్యస్తంభనము - 1

శ్లో. సితపద్మస కేసర మక్ష సమం మధు కుష్ట సమన్విత
మాషయుతం
రసమర్దిత లాక్ష రసో పచితం పరినాభి కృతం స్థిరవీర్యకరం 171

టీ. వంగభస్మ - తామరపువ్వు - నాగకేసరములు-తానికాయ - తేనె-చంగల్వకోష్టు-మినుములు-పాదరసము-వీటిని లత్తుకతో మర్దించి రతికాలమున నాభికి చుట్టు లేపముచేసికొనినచో వీర్యము స్తంభించును 171

## వీర్యస్తంభవము - 2

శ్లో సూతక గంధక తాల శిలాద్యైః గైరిక తాల సమాంశ
సమాంశైః
విష్ణుత రే తరుధీకర శుష్కైః సోపికరంజ ఫలే పరిముక్తం 172
సాధునరశ్చ పునః ఖరకేశైః వేష్ట్యకరంజ ఫలంసు సమస్తం
పాణిగతం రతిసేవనకాలే స్తంభతివీర్యం పరస్యనచిత్రం 173

టీ. పాదరసము - గంధకము - తాలకము-శిలాద్యము (గోమూత్ర శిలాజతు)-వీటిని గైరికము - తాళకము - వీటిరెంటితో తుల్యముగా యుండునట్లుగాను పరస్పర సమాంశములుగా యుండునట్లుగాను గ్రహించి అనగా రస-గంధక-తాల-శిలాజతులు పరస్పర సమభాగములు - గైరిక - తాళకములు రెండున్ను యీ రసాది చతుష్టయమునకు అనగా నాల్గింటి మొత్తమునకు సమము గ్రహించవలెను. అనగా రస -

గంధక - తాల - శిలాజతు - గైరికములు క్రమముగా 1, 1; 3, 1, 2 భాగములుగా గ్రహించి విష్ణుతలమందు అనగా ఆకాశమందు తరుధి యనగా బదనిక అనగా సీతమ్మ నాలుపోగు రసముతో కరశుష్కము చేయబడి అనగా భావనచేయబడి ఆ సమూహమును కానుగకాయ లోపలనుంచి

దానికి మనుజుని తల వెంద్రుకలను బాగుగాజుట్టి దానిని రతికాలమందు చేతియందు ధరించియున్నయడల పురుషునకు శుక్రము స్తంభించును 172

173

## స్త్రీ ద్రావణకరమగు లింగ లేపము

శ్లో. శశిసూత కటంకణ భాగాధికం ఘృతసూరణ మాక్షిక
మునిపత్ర రసప్లుత లేపవరం యువతీ మదపాత నవశ్యకరం హేమరసం 174

టీ. పచ్చకర్పూరం - పాదరసము - వెలియారము వీటిని ఏకోత్తర వృద్ధిగా గ్రహించి దానిలో నెయ్యి - కందగడ్డ - తేనె - ఉమ్మెత్తాకురసము - అవిశాకురసము వీటిని బాగుగాకలిపి కల్కముజేసినచో శ్రేష్ఠమైన లేపమగును. (దీనితో రతికాలమున లింగలేపము చేసినయడల) స్త్రీయొక్క మదము పతనమై స్త్రీ వశవర్తిని యగును 174

## వాజీకరము

శ్లో. మృతమభ్రక చందన చంద్రవరం, కుకకర్ష యుగం త్రితయం మిళితం
ఘృత మధుమాషై ర్గుటికాకరణం సతువాజికరం వనితావరణం 175

టీ. అభ్రకభస్మ-చందనము - పచ్చకర్పూరము - చక్రవాక పక్షిమాంసము - స్వర్ణభస్మ-వీటిని కలిపి. నెయ్యి-తేనె-మినుములు వీటితో ఉండలుచేసి సేవించినచో వీర్యవృద్ధియగును - స్త్రీలు అట్టివానిని స్వయంగా వరింతురు 175

## వీర్య స్తంభకర లేపము

శ్లో. శివశుక్ర శశాంక సమం కనకం మునిపత్రరసం ఘృతటంకణకం
మదకామిని గర్వత దర్పహరం శుభ లేప సువర్ణితగౌరిహరం 176



టీ. పాదరసము - పచ్చకర్పూరము - వీటి రెంటికి సమం ఉమ్మెత్త విత్తులు - నెయ్యి - వెలియారము వీటిని అవిశఆకు రసముతో మర్దించి ఆ కల్కముతో రతికాలమున లింగలేపము చేసినచో మదవతియగు యువతియొక్క దర్పమును హరించును. మరియు పార్వతికి శివునిబోలె ప్రియముగా నుండును 176

## శుక్ర స్తంభకర లింగలేపము

శ్లో. హరశుక్ర సువర్ణమలం వరఖంమధు పిప్పలిటంకణ రాత్రికరం
శుభలింగసు లేపిత యోనిగతం ఉదధేరివ వేల సమాకులితం 177

టీ. పాదరసము - స్వర్ణభస్మ - బంగారువరఖు - తేనె-పిప్పళ్ళు-వెలియారము-పచ్చకర్పూరము వీటికల్కమును రతికాలమున లింగలేపనము చేసినచో సముద్రమునకు వేల (చెల్లెలగట్టు) వలె యువతియొక్క కామోద్రేకమును హరించును అనగా తృప్తిపరచునని భావము 177

## లింగలేపము

శ్లో. సురదాళి సుసూరణ టంకణకం మధుచంద్ర నిమిశ్రితఖేచరకం
శుభయోజిత శిశ్న విలేపనకం ప్రమదాజన మోహన కామకరం 178
ఘోషా గర్భ రజం సూతం మధునా సహ లేపయేత్
అవశ్యం ద్రావయే న్నారీం శుష్క కాష్టస మామసి 179

టీ. డావరడంగి - కందగడ్డ - వెలియారం-తేనె-పచ్చకర్పూరం - పాదరసం-వీటి కల్కమును లింగ లేపనముచేసినచో స్త్రీలకు మోహమును బుట్టించునదిగా నుండును 178

లేత సదాప మొక్కను నీడనెండించి చేసిన చూర్ణము - పాదరసము-వీటిని తేనెతోకలిపి లింగలేపనముచేసినచో యెండుకర్రవలె శుష్కించిన వనితకుకూడ యోని ద్రవించును 179

## లింగలేపము

శ్లో. సిందూర మధునా లేపో లింగస్య కురుతే యది
అత్యంతం రమతే నారీ ద్రావయేత్ వశమానయేత్ 180

టీ. గంధ సిందూరమును తేనెతో కలిపి లింగలేపము చేసినచో అట్టివానిని వనిత మిక్కిలి ప్రేమించును (ఆ వనితను ఆ లేపము) ద్రవింపజేసి పురుషునకు వశముజేయును 180

### కరగ్రహణముచేత స్త్రీ ద్రావణము

శ్లో. దరదన సుత రవిపారద పిష్టో గోక్షీర మధు ద్రుపిశాచరసైః
సరసేనాభ్యక్త కరః శ్లథయేత్ వనితాం వనితాకర
సంగ్రహణాత్ 181

టీ. రాగి-పాదరసము వీటి పిష్టిని తమాలపత్రి రసము ఆవుపాలు - ఇప్పపూల కషాయము - బలి వెంక వేళ్ళ రసము - వీటితో మర్దించి ఆ కల్కముతో తనచేతికి లేపముజేసి ఆచేతితో వనితయొక్క చేతిని గ్రహించినతోడనే ఆ వనిత యోని ద్రవించును 181

### కామాంకుశ యోగము - శుక్ర స్తంభకరము

శ్లో. కాళింనీసు ఫలోదరే వినిహితం స్వర్ణం ఘనం రోచనాం
కృష్ణోన్మత్తక మూలతార కులిశంశుల్బాయ సం పుం ఖకం
ఏతత్సూత సమన్వితం బుధజనో వక్త్రేణ సంధార్య తే వీర్య
స్తంభకరం విదగ్ధ వనితా వ్యామోహ కామాంకుశం 182

టీ. బంగారము - అభ్రకము-వీటి భస్మలు - గోరోచనము-నల్లఉమ్మెత్త వేరు-వెండిభస్మ -వజ్రభస్మ - రాగితోచేర్చి చేసిన ఉక్కుభస్మ- వెంపలి వేరు - రసభస్మ వీటిని తరుబూజా పండు గర్భమునబెట్టి (భూధర పుటముతో పాకముజేసి) పిదప గుటికజేసి దానిని నోట ఉంచినచో వీర్యస్తంభనజేయును; విదగ్ధస్త్రీలకు మోహకరముగానుండును. దీనిపేరు కామాంకుశము 182

### వీర్య స్తంభన లేపము

శ్లో కర్పూరం సుఘటంకణం ముని సం కార్పాసకం సూతకంత్రై
కల్కం విసిచార్య తేతి నిబిడం లింగం స్వకం లేపయేత్



స్థిత్వాయామమథాధునా ధ్వజవరం ప్రక్షాళయేత్తం తతో
వీర్యస్తంభన మేతదేవ కథితం ప్రౌఢాంగనా దర్పహృత్ 183

టీ. పచ్చకర్పూరము - తేనె - వెలిగారము-అవిశఆకు రసము - యెర్రప్రత్తి పూలు - పాదరసము-వీటి కల్కమును తనలింగమునకు దట్టముగా పట్టించి ఒకయామ కాలము నిలచినపిదప లింగమునుకడిగి రతియందు ప్రవృత్తుడైన యెడల వీర్యము స్తంభించును. అందువలన ప్రౌఢస్త్రీలకుండెడి దర్పము హరించును 183

### శిశ్నవర్ధక లేపము

శ్లో. జలశూక కపిగంధా బృహత్యుగ్రాస సర్షపా
యష్టీకుష్ఠం చమాంసీచ పద్మపత్రంచ సైంధవం 184
మధునా లేపయేల్లింగం మర్దనాన్నిత్యమేవచ
స్థూలం భవతి దీర్ఘంచ వనితానాంచ శంకరం 185

టీ. జలశూకము (నీటియందు సంచరించెడి కీటవిశేషము) గజపిప్పలి - వాకుడు - వస - ఆవాలు - యష్టిమధుకము-చంగల్వకోష్టు-జటామాంసి-తామరాకు - సైంధవలవణము-వీటిని తేనెతోనూరి లింగలేపముజేసి మర్దించవలెను. ఇట్లు నిత్యమూ చేయుచున్నయెడల లింగము స్థూలముగను - పొడవుగను వృద్ధినందును; స్త్రీలకు సుఖమునిచ్చునదిగానుండును 185

### భగ - లింగ - స్తనాది వర్ధన లేపము

శ్లో. గజపిప్పలి బిససూతం రజనీ నవనీత తురగ గంధాచ
లేపః కరోతి వృద్ధిం భగలింగ పయోధర శ్రవణానాం 186

టీ. గజపిప్పలి-తామరతూండ్లు - పాదరసము - పసుపు - వెన్న - పెన్నేరుగడ్డ- వీటికల్కమును లేపముజేసినచో భగము - లింగము - స్తనములు - చెవులు అనువవి వృద్ధిబొందును 186

### లింగ వృద్ధికర ప్రయోగములయందలి సంకేతము

శ్లో. ఏతేషాం సర్వయోగానాం రసస్థానే ప్రయోజయేత్
జలూకాభస్మ సూతం వాకింవా మదన గోళకం 187

టీ. ఈ పై జెప్పిన సమస్తయోగములలోనూ చెప్పెడి రసము అనేచోట రసజలూకనుగాని రతిస్మనుగాని మదనగోళమునుగాని ఉపయోగింపవలెను. రసజలూకా - మదనగోళములు ఇదివరలో జెప్పబడినవి 187

## స్త్రీ ద్రావణము

శ్లో. సితకమల కందపుష్పం సిత శత: పాదరజః సూతః
మధుకమల గర్భలిప్తం మోదం యాతి స్పర్శనా ద్వనితా 188

టీ. తెల్లతామరదుంప-తెల్లతామరపువ్వు - శ్వేతఖర్జూరియనెడి కీటవిశేషము యొక్క రజస్సు (అనగా దానిచూర్ణము) - పాదరసము - తేనె - తామరదుద్దు - వీటి కల్కముతో లింగలేపనము చేసినచో దాని స్పర్శమాత్రముననే వనిత సంతోషమును బొందును 188

## అభ్రక జారణ బిడము

శ్లో. దరదాచ్ఛ్వ ధరసేంద్రం పాతన యంత్రేణ సలిలయోగేన
ఆదాయ నిపుణ బుద్ధిః పాదాంశే జారయేత్సత్వం 189
గంధక సింధూద్భవ తామ్రవల్లి రసమర్దితో రసశ్చ
చరతి లోహాని జారయతి విధినావి మర్దిత స్సూతః 190

టీ. ఇంగిలీకమునుండి పాతనయంత్రమువల్ల రసమునుదీసి దానికి నాల్గవవంతు అభ్రికసత్వమును జేర్చి 189

గంధకము-సైంధవలవణము-తామ్రవల్లి అనెడి పేరుగల లతావిశేషముయొక్క రసముతో మర్దించినచో అభ్రసత్వమును రసము తినును. ఇట్లే ఇతరలోహములను గూడ తినును. పిదప జారణ విధిగా జీర్ణముగూడనగును. తామ్రవల్లి లత చిత్రకూటమందు దొరకును 190

## హేమాది సర్వలోహ జారణ బిడము

శ్లో. మాక్షీక సత్వ మాదాయ పాదాంశేనచ జారయేత్
తతోపి సర్వసత్వాని ద్రావయోత్సూత గర్భతః 191



కనకం జారయేత్పశ్చాత్ సమజీర్ణంతు కారయేత్
చతుష్షష్టి తమాంశేన సూతే గ్రాసం ప్రదాపయేత్ 192
తతో ద్వాత్రింశ మానేన షోడశాంశేతతః పునః
పునరష్టష్ట మాంశేన పాదాంశేన తతః పునః 193
పునరప్యర్థ భాగేన సమజీర్ణంచ కారయేత్
ద్విగుణం త్రిగుణం చైవ యావజ్జ రతి షడ్గుణం 194
షడ్గుణం జారయిత్వాతు బాలసూతేన సారయేత్
సమేన సారయిత్వాతు షడ్గుణాత్ ప్రతిసారణం
గంధకేన తతః కుర్యాత్ తతో గంధక సాహికం
లోహ మూషాద్వయం కృత్వా ద్వాదశాంగుళ మానతః 1
వక్త్రద్వయ ముఖం నాళం తన్ముఖోపరివిన్యసేత్
ఏకస్యాం సూతకం శుద్ధ మన్యస్యాం శుద్ధ గంధకం 19
సూతకస్యా ధస్తోయం స్యాత్ గంధాధో వహ్ని దీపనం
అనేన చక్రమేణైవ షడ్గుణం గంధకం దహేత్ 19
తతోద్ధృత్య ప్రయత్నేన పక్వం బీజంతు జారయేత్ 198½
జంబీర నీర భావిత చుల్లీ లవణంచ గంధకం బహుశః
లోహాని సమస్తానిజరయతి విధినావి మర్దిత స్సూతః 199½

టీ. మాక్షికసత్వమును తీసి దానిని పాదరసములో నాల్గవవంతు జారణచేయవలెను. పిదప యేధాతువునుగాని సత్వమునుగాని జారణచేసిననూ అది రసగర్భమున ద్రవించును 191

పిదప బంగారమును జారణచేయవలెను. అది సమభాగము జీర్ణమగునట్లుగా జేయవలెను. అ జారణచేయుటలో రసమునకు 64 వ వంతు ప్రథమమున గ్రాసము నివ్వవలెను 192

పిదప 32 వ వంతునను పిదప 16 వ వంతునను ఆవెనుక 8 వంతునను, దాని తరువాత 4 వ వంతునను 193

పిదప అర్ధభాగమునను అతరువాత సమభాగమునను జారణచేయవలెను. ఇట్లు గ్రాసప్రమాణమును గుర్తించి జారణచేయవలెను పిదప రెట్టింపు మూడురెట్లు ఈప్రకారముగా 6 రెట్లు జీర్ణమగువరకు జారణచేయవలెను 194

షడ్గుణబీజ జారణఅయినపిదప దానియందు బాలసూతమును అనగా సమబీజ జారణ జేయబడిన పాదరసమును సారణచేయవలెను; అనగా సమభాగముగా సారణ చేయవలెను. ఇట్లు 6 రెట్లు సారణఅయిన పిదప ప్రతిసారణ చేయవలెను 195

ఆ చేయుట గంధకముతో చేయవలెను. పిదప గంధక సాహికమును జేయ లెను. గంధక సాహికము యెట్లన:— పదిరెండేసి అంగుళములు పొడవుగల రెండు [illegible]పమూసలనుజేసి 196

రెండువైపుల ముఖముగల వకగొట్టమును ఆ రెండు ఇనుపమూసల మూతుల [illegible]ందు సంధించి పాకమునుజేయవలెను. అనగా వకమూసలో పాదరసమును ఉంచి [illegible]ండవమూసలో గంధకమును బెట్టి 197

పాదరసమూసను నీటియందుంచి గంధకమున్న మూసక్రింద అగ్నినుంచి [illegible]కముచేయవలెను. ఇట్లుచేయుటలో గంధక మావిరియై పైనమర్చిన గొట్టము ద్వారా పాదరసమున్న మూసలోనికి దిగి అందలి రసమున జీర్ణించును. ఇట్లు 6 రెట్లు [illegible]ధకమును జీర్ణింపచేయవలెను 198

పిదప మూసనుండి రసమునుదీసి పక్వమైన ధూపయంత్రాదులలో పాకను జేయబడిన) స్వర్ణాది బీజమును జారణజేయవలెను 198½

నిమ్మరసంతో అనేకసార్లు భావనజేయబడిన నవాసారము-గంధకము అనునవి [illegible]మస్తలోహములను రసమందు జారణాప్రక్రియానుసారముగా జీర్ణింపజేయును 1993

## గంధక జారణము

శ్లో. బహుశో గృహ కుమారి హంసూరి హేమ రసభావితో

రసశ్చరతి

గంధక చూర్ణే సారితస్సన్ శుక్తి సంపుటే జరయతి జ్వలనస్థః 200

టీ. కలబంద - గన్నేరు - నల్లఉమ్మెత్తాకురసము-వీటితో పలుమార్లు భావన జేయబడిన పాదరసము గంధకచూర్ణమందు సారణజేయబడి శుక్తి సంపుట మధ్య పాకము జేయబడినచో గంధకమును తనయందు జీర్ణించుకొనును 200